





# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 4 వెల : 4 సోమవారం 16 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


### భూమి లేని నిరుపేదలకు ఏటా రూ.12 వేలు,

# డిసెంబర్ 28న ఖాతాల్లోకి డబ్బులు

## - భట్టి విక్రమార్క

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం భూమి లేని నిరుపేదలకు గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఏడాదికి రూ.12,000... రెండు విడతల్లో ఖాతాల్లో జమ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. డిసెంబర్ 28న తొలివిడత డబ్బులు జమచేస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క...''తెల్లవాళ్ల నుంచి దేశానికి విముక్తిని కలిగించడానికి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన తేదీ డిసెంబర్ 28. 1885. పేద ప్రజల కోసం, దేశం కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ కాబట్టి...భూమి లేని ప్రజలకు ఏటా రూ.12 వేలు ఇస్తామని చెప్పాం. రెండు విడతల్లో ఈ డబ్బులు జమ చేస్తాం'' అని అన్నారు.పదేళ్లలో రూ.7 లక్షల కోట్ల అప్పులు10 సంవత్సరాల కాలంలో ప్రత్యక్షంగా పరోక్షంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం 7,11,911 కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజలపై భారం వేసిందని భట్టి విక్రమార్క మండిపడ్డారు. సంక్రాంతి నుంచి రైతు భరోసా డబ్బులు అందజేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయం, రైతుల కోసం నేరుగా రూ.50,953 కోట్లు ఖర్చు చేశామ న్నారు. గత పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ రైతులకు ఒరగబెట్టిందేం లేదన్నారు. లేనిది ఉన్నట్టు భ్రమలు కలిగించి ప్రజలను మోసం చేయడమే బీఆర్ఎస్ పార్టీకి తెలుసన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల విస్తరణకు ఆదిలాబాద్, వరంగల్,



కొత్తగూడెం, రామగుండం ప్రాంతాల్లో ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

**రూ.21 వేల కోట్ల రుణమాఫీ**

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుందని భట్టి విక్రమార్క తెలిపారు. కాళేశ్వరం లేకుండానే గత ప్రాజెక్టులతో రికార్డు స్థాయిలో ధాన్యం పండుతుందన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం...ఏడాది కాలంలోనే రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేసిందన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే రుణ మాఫీ చేశామన్నారు. ఇప్పటికే రైతు భరోసా కింద రూ.7600 కోట్లు వేశామన్నారు. పదేళ్లు బీఆర్ఎస్ కట్టని రూ.1514 కోట్ల బీమా కూడా కట్టామన్నారు. పదేళ్లలో పంట నష్టాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ పట్టించుకోలేదన్నారు.రైతులకు రూ.50,953 కోట్లు హైదరాబాద్‌లోని మూసీ నది పునరుజ్జీవ కార్యక్రమం చేపట్టామని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు 2014 నాటికి ఏడాదికి రూ.6,400 కోట్లు అప్పు ఉంటే...గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల ఏడాదికి రూ.66,782 కోట్లు చెల్లించే పరిస్థితి వచ్చిందన్నారు. సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నామని, తద్వారా ప్రతి ఏకరాకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు రైతులకు అదనంగా లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఏడాది కాలంలోనే రైతులకు నేరుగా రూ.50,953 కోట్లు ఖర్చుచేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అనుసంధానిస్తూ రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తామని భట్టి విక్రమార్క అన్నారు. ఔటర్ రింగ్‌రోడ్, రీజినల్ రింగ్‌రోడ్ మధ్య ఇండస్ట్రియల్, హౌసింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నీటి పారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆసుపత్రులు, ఉద్యోగుల జీపీఎఫ్, మధ్యాహ్న భోజనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.40,154 కోట్లు పెట్టిందన్నారు.

### కొనసాగుతున్న

# గ్రూప్ 2 పరీక్షలు

**హైదరాబాద్ :** తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలు సోమవారం కూడా కొనసాగుతున్నాయి. దీంతో గ్రూప్-2 పరీక్ష కేంద్రాలుగా ఉన్న 1368 స్కూళ్లు, కాలేజీలకు రేపు సెలవు ప్రకటించారు. మిగతా స్కూళ్లు, కాలేజీలు యథావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం ప్రకటించింది.గ్రూప్-2 పరీక్షలురాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ 2 పరీక్షలు జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం 10 గంటలకు తొలి రోజు పేపర్-1 ప్రారంభమైంది. పరీక్షకు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి సెంటర్‌కు రావాలని టీజీపీఎస్సీ సూచించింది. చాలామంది అభ్యర్థులు సమయానికి సెంటర్‌కు చేరుకోగా... కొన్ని చోట్ల అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో నిమిషం నిబంధన మేరకు వారిని సిబ్బంది పరీక్షకు అనుమతించలేదు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఆదివారం ఉదయం పేపర్- జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్, మధ్యాహ్నం పేపర్-2 చరిత్ర, పాలిటీ అండ్ సొసైటీ పరీక్షలను టీజీపీఎస్సీ విజయవంతంగా నిర్వహించింది. తొలి రోజు పరీక్షలకు సంబంధించి తాత్కాలిక హాజరు వివరాలను టీజీపీఎస్సీ ప్రకటించింది.

**తొలి రోజులు హాజరు:** గ్రూప్-2 పరీక్షలకు మొత్తం 5,51,855 మంది దరఖాస్తు చేసుకోగా...74.96% మంది హాల్ టికెట్లు డౌన్ చేసుకున్నారు. వీరిలో తొలి రోజు పేపర్-1 పరీక్షకు 2,57,981 అంటే 46.75%, పేపర్-2కు 2,55,490 మంది అంటే 46.30% హాజరయ్యారు. నాలుగు పేపర్లకు రాష్ట్రవ్యాప్తంగా 1,368 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశారు. మొత్తం 783 పోస్టుల భర్తీకి గ్రూప్-2 నోటిఫికేషన్‌ను



జారీ చేశారు.గ్రూప్-2 పరీక్షకు హాజరైన ఓ అభ్యర్థి సెల్ ఫోన్‌తో పట్టుబడ్డడం కలకలం రేపుతోంది. ఈ ఘటన వికారాబాద్‌లోని శ్రీ సాయి డెంటల్ కాలేజీ పరీక్షా కేంద్రంలో జరిగింది. పరీక్ష ప్రారంభానికి ముందే అభ్యర్థి సెల్ ఫోన్ ను దుస్తుల్లో పెట్టుకుని ఎగ్జామ్ సెంటర్ లోపలికి వచ్చాడు. అనుమానంతో ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్ అతడిని చెక్ చేశారు. దీంతో ఆ అభ్యర్థి వద్ద ఫోన్ దొరికింది. అభ్యర్థిని పరీక్ష రాయనివ్వకుండా పోలీసులకు అప్పగించారు. మాల్ ప్రాక్టీస్ యాక్ట్ కింద అతనిపై చర్యలు తీసుకుంటామని టీజీపీఎస్సీ అధికారులు తెలిపారు.

## అసమర్థ రేవంత్ పాలనలో తెలంగాణ తిరోగమనం : కేటీఆర్

**హైదరాబాద్ :** పదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో తెలంగాణ అద్భుతంగా పురోగమించిందని.. అనుభవరాహిత్యం, అసమర్థత, అవినీతి కలగలసిన రేవంత్ రెడ్డి పాలనలో నేడు అన్ని రంగాల్లో తిరోగమిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి రవాణా శాఖ ఆదాయం ఒక ముఖ్యమైన సూచీ అని.. ప్రజల ఆర్థిక పరిస్థితులు బాగుంటే బైకులు, కార్లే కాక ఇతర భారీ వాహనాల అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు వృద్ధిని చూపిస్తాయన్నారు. కానీ, తెలంగాణలో రిజిస్ట్రేషన్లు తగ్గి, ఆదాయం తిరోగమనంలో ఉందన్నారు.మన పొరుగున ఉన్న అయిదు రాష్ట్రాలు ఈ ఏడాది రవాణా శాఖ ఆదాయంలో 8 నుంచి 32శాతం వృద్ధిని నమోదు చేస్తే.. తెలంగాణ ఒక్కటే గత ఏడాది కంటే తక్కువ వృద్ధిని నమోదు చేయడం రాష్ట్రంలోని విఫల ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోందన్నారు. పాలన గాలికొదిలేసి కక్షసాధింపు చర్యలకే పూర్తి సమయం కేటాయిస్తే ఫలితాలు ఇలా కాక మరెలా ఉంటాయి? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



### కూలగొట్టుడే తప్పా..

# ఒక్క ఇల్లయినా కట్టావా..?

### రేవంత్‌రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు



**హైదరాబాద్ :** ఇళ్లను కూలగొడుతున్నాడే తప్పా.. ఏడాదిగా కూలగొట్టుడే తప్ప ఒక్కటైనా కట్టావా..? రేవంత్ రెడ్డి అంటూ హరీశ్‌రావు ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం కేసీఆర్ క్రికెట్ ఫైనల్ విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుబంధును రేవంత్ రెడ్డి బంద్ పెట్టిండని.. యాదవులకు గొర్రెలను బంద్ పెట్టిండని విమర్శించారు. హైడ్రాను తెచ్చి ఇళ్లను కూలగొడుతున్నడని.. ఏడాదిగా కూలగొట్టుడే తప్ప ఒక్కటైనా కట్టావా రేవంత్ రెడ్డి? అంటూ నిలదీశారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసి హిట్ వికెట్ అయిండు మండిపడ్డారు. దేవుండ్ల మీద ఒట్టు పెట్టి హిట్ వికెట్ అయిండని.. లగచర్లలో రైతులని జైలో పెట్టి హిట్ వికెట్ అయిపోయిండని.. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇష్టం లేదన్నారు. ముఖ్యమంత్రిగా నీ పని అయిపోయిందని.. కేసిఆర్ డ్యూటీని మాణిక్ యాదవ్ నిర్వహించి నన్ను పిలవడం చాలా సంతోషంగా ఉన్నారు. అమీన్‌పూర్‌తో నాకు మంచి అనుబంధం ఉందన్నారు. నీళ్ల బాధలు చూశానని.. ఇంటింటికి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. మిషన్ భగీరథతో బిందెలు పట్టుకునే అవసరం లేకుండా చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు.రోడ్లు వేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని.. మున్సిపాలిటీలు చేసిన ఘనత బీఆర్ఎస్‌ది.. ప్రజల కోసం ప్రశ్నిస్తే మమ్మల్ని తిడుతాడన్నారు. ప్రతిపక్షం ప్రశ్నిస్తే తిట్లని.. 2లక్షల ఉద్యోగాలు ఎటుపాయే? అంటూ మండిపడ్డారు. 15 ఆగస్ట్ వరకు రుణమాఫీ చేస్తనని దేవుళ్ల మీద ఓట్లు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డియేనని.. గద్దె ఎక్కి 12 నెలలు అయినా.. ఆరు గ్యారంటీలు అమలు అయ్యాయా? అంటూ నిలదీశారు. కాంగ్రెస్ వాళ్లు వస్తే చొక్కా పట్టుకొని మా పైసలు ఎటుపోయేనని అడగాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ఇస్తున్నాడు కదా..? ఇక్కడ రేవంత్ ఎందుకు ఇవ్వడు? తెలంగాణను తాగుబోతు తెలంగాణ చెయ్యాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని మండిపడ్డారు. కేసీఆర్ మాత్రమే తెలంగాణకు రక్ష అని.. రైతుబంధును బంధు పెట్టిండని.. రేవంత్ రెడ్డి యాదవ్‌లకి గోర్లని బంధు పెట్టిండన్నారు. రేవంత్ రెడ్డి హైడ్రాని తెచ్చిండు కులకొట్టుడు గానీ కట్టుడు ఒక్కటైనా కట్టావా రేవంత్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. సంవత్సరంలో అల్లు అర్జునని అరెస్ట్ చేసి, దేవుండ్ల మీద ఒట్టు పెట్టి, లగచర్ల రైతులను జైలులో పెట్టి రైతులను జైలులో పెట్టి హిట్ వికెట్ అయ్యాడని.. రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని.. ముఖ్యమంత్రిగా నీ పని అయిపోయిందన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేను

## : కేంద్ర మంత్రి బండి



**కరీంనగర్:** బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులోనే తాను లేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం రాత్రి సమగ్ర శిక్ష అభియాన్ నాయకులు సమస్యలు పరిష్కరించాలని కేంద్రమంత్రికి వినతి పత్రం అందించారు.అనంతరం మీడియాతో మాట్లాడారు.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పార్టీ నాయకత్వం తనకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా పెద్ద బాధ్యతలను అప్పగించిందన్నారు. ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు తాను చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నానన్నారు.తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగిస్తారని వస్తున్న వార్తలు, జరుగుతున్న ప్రచారమంతా ఊహాగానాలేనని కొట్టిపారేశారు. పార్టీ నాయకత్వం అసలు రాష్ట్ర అధ్యక్ష పదవిపై దృష్టి సారించనేలేదన్నారు. రాష్ట్ర అధ్యక్ష నియామకం విషయంలో బీజేపీ అధిష్టానం తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని, అందరూ దానికి కట్టుబడి ఉండాలన్నారు.భారతీయ జనతా పార్టీలో పోలింగ్ అధ్యక్షుడి నుండి జాతీయ అధ్యక్ష నియామకం వరకు సమిష్టి నిర్ణయాల మేరకే జరుగుతాయని, ప్రస్తుతం సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇంకా జిల్లా, రాష్ట్ర అధ్యక్ష నియామకాల అంశమే చర్చకు రాలేదని, నాపై అభిమానంతో కొందరు ప్రచారం చేస్తున్నారన్నారు.పార్టీ నాయకత్వం నాకు హెూంశాఖ సహాయ మంత్రిగా పెద్ద బాధ్యతలు అప్పగించిందని, సమర్థవంతంగా నిర్వర్తించి న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు. అంతే తప్ప నేను రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులోనే లేనని, జరుగుతున్న ప్రచారమంతా ఊహాగానాలే అన్నారు.మీడియా ఇలాంటి వార్తలు రాయడంవల్ల కొందరు కావాలనే నాకు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్నారన్నారు. దయచేసి మీడియా, సోషల్ మీడియా మిత్రులకు చేతులు జోడించి విజప్తి చేస్తున్నాని, ఇలాంటి కథనాలతో పార్టీకి నష్టం జరిగే ప్రమాదముందన్నారు. అట్లాగే వ్యక్తిగతంగా నాకు కూడా నష్టం జరిగే అవకాశముందను, దయచేసి ఇకపై అలాంటి కథనాలు రాయొద్దన్నారు.

## బిగ్ బాస్ విన్నర్‌గా నిఖిల్ మలియక్కల్

### - 55 లక్షల ప్రైజ్ మనీ, ఖరీదైన కారు - మొదటి విజేతగా రికార్డ్




బిగ్ బాస్ తెలుగు 8 సీజన్ ముగిసిపోయింది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ముఖ్య అతిథిగా హాజరైన బిగ్ బాస్ 8 తెలుగు విన్నర్‌ను ప్రకటించాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ఇదివరకే పూర్తి అయిపోయింది.ప్రైజ్ మనీ ఆఫర్‌బిగ్ బాస్ తెలుగు 8 టైటిల్ విన్నర్ రేస్‌లో గౌతమ్, నిఖిల్ ఇద్దరు చాలా గట్టి పోటీ ఇచ్చారు. నువ్వా నేనా అన్నంతగా వీరి ఓటింగ్ కొనసాగింది. అయితే, నబీల్ టాప్ 3 కంటెస్టెంట్‌గా ఎలిమినేట్ అయిన తర్వాత టాప్ 2లో గౌతమ్, నిఖిల్ ఇద్దరు నిలిచారు.



## 'వాహ్ తాజ్ ' జాకీర్ హుస్సేన్ ఇక లేరు

**ముంబయి:** ప్రముఖ తబలా వాద్యకారుడు ఉస్తాక్ జాకీర్ హుస్సేన్ ఇకలేరు. అనారోగ్యంతో అమెరికా శాన్ ఫ్రాన్సిస్కోలోని ఓ ఆసుపత్రిలో చేరిన ఆయన తాజాగా మరణించారు. గత వారం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆయన నేటి రాత్రి కన్నుమూసారు ఆయన వయస్సు 73 సంవత్సరాలు.జాకీర్ హుస్సేన్ ప్రసిద్ధ తబలా వాద్యకారుడు, ఆయన మార్చి 9, 1951న బొంబాయిలో (ప్రస్తుతం ముంబై) జన్మించారు. ఆయన తండ్రి ఉస్తాద్ అల్లా రఖా ఖాన్. ఆయన ప్రసిద్ధ తబలా వాద్యకారుడు. తండ్రి దగ్గర తబలా వాయించే కళ నేర్చుకున్నాడు. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ఏడేళ్ల వయసులో కచేరీలలో తబలా వాయించడం ప్రారంభించాడు. ముంబైలోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. జకీర్ యూనివర్శిటీ ఆఫ్ వాషింగ్టన్ నుంచి సంగీతంలో డాక్టరల్ డిగ్రీని పూర్తి చేశారు.ఆ తర్వాత జాకీర్ 1991లో ప్లానెట్ డ్రమ్ కోసం డ్రమ్మర్ మిక్కీ హార్ట్‌తో కలిసి పనిచేశాడు. ఇది గ్రామీ అవార్డును గెలుచుకుంది. తరువాత సంవత్సరాల్లో హుస్సేన్ అనేక చిత్రాల సౌండ్‌ట్రాక్‌లకు సహకరించారు. జాకీర్ హుస్సేన్‌కు 1991లో సంగీత నాటక అకాడమీ అవార్డు లభించింది. అట్లాంటాలో జరిగిన సమ్మర్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలకు సంగీతం అందించిన బృందంలో ఆయన కూడా సభ్యుడు.ఆల్-స్టార్ గ్లోబల్ కాన్సర్ట్‌లో పాల్గొనేందుకు 2016లో అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వైట్‌హౌస్‌కి ఆహ్వానించిన తొలి భారతీయ సంగీతకారుడు కూడా. జాకీర్ హుస్సేన్‌కు 1988లో పద్మశ్రీ, 2002లో పద్మభూషణ్, 2023లో పద్మవిభూషణ్‌ను కూడా భారత ప్రభుత్వం ప్రదానం చేసింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## దగ్గరుండి గ్రామంలో డ్రైనేజీలల్లో పూడికలు పారిశుద్ధ పనులు చేయించిన గ్రామ సర్పంచ్ గెడ్డం సుధ





**ఆత్రేయపురం.** దగ్గరుండి పారిశుద్ధ పనులు చేయించిన గ్రామ సర్పంచ్ సుధ గ్రామంలో ఎక్కడిక్కడ డ్రైనేజీలు



పూడుకు పోయిన సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఆత్రేయపురం గ్రామ సర్పంచ్ గెడ్డం సుధ. దగ్గరుండి మరి పారిశుద్ధ కార్మికుల చేత డ్రైనేజీలలో పూడికలు తీయించి పరిశుభ్రంగా చేయించారు రానున్న నూతన సంవత్సరం సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని ఆమె ఆధ్వర్యంలో శుక్రవారం నాడు గ్రామంలోని పలు విధుల్లోని చెత్తాచెదారాలను తొలగించి దగ్గరుండి డ్రైనేజీలల్లో పేరుకుపోయిన పారిశుద్ధం పనులను చేపట్టి పరిశీర ప్రాంతాలను పరిశుభ్రంగా చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ సుధ మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో శుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండే విధంగా అందరూ సహకరించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తు పాటుపడాలన్నారు

## ఏజెన్సీ ప్రాంతంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి!!



రైతులకు మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ ధ్వజమెత్తిన గుగులోత్ బద్రు నాయక్
గిరిజన / గిరిజన రైతుల రుణాలు పూర్తిస్థాయిలో మాఫీ చేసి ఆదుకోవాలి.బి
ఏజెన్సీ ప్రాంత గిరిజన / గిరిజనేతర రైతులకు రైతు భరోసా కల్పించాలి. 1 / 70 చట్టాన్నిపకడ్బందీగా అమలు చేసి గిరిజన హక్కులను కాపాడాలి. ఏజెన్సీ ప్రాంతంలో 1970 సంవత్సరం కంటే ముందు నుంచి కాస్తు లో ఉన్న గిరిజనేతర రైతులకు పట్టాలు ఇవ్వాలి.
గిరిజనేతర రైతులకు పట్టాలు ఇచ్చే విషయమై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి.
సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్ రాములు నాయక్ సంపత్ మహేందర్ ఫుల్ సింగ్ ,వీరేందర్ నాయక్ పాల్గొన్నారు

## తెల్లదేవరపల్లి లో నకిలీ ఎరువులు తయారీ

### రైతుల సహకారంతోనే నకిలీ పై వేటు






**విస్సన్నపేట:)** విస్సన్నపేట మండలంలో శనివారం రాత్రి 11:30 గంటలకు తెల్లదేవరపల్లి గ్రామ రైతుల ఫిర్యాదు మేరకు విస్సన్నపేట మండల వ్యవసాయ ఆధికారి జి.రాజ్యలక్ష్మీ ఘటన స్థలాన్ని పరిశీలించారు,అనంతరం ఆమె మాట్లాడుతూ తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన రాయల చిట్టిబాబు మామిడి తోటలలో జరుగుతున్న అనధికారిక ఎరువుల ప్యాకింగ్ చేస్తున్నట్లు విషయాన్ని కొంతమంది రైతులు గుర్తించి అగ్రికల్చర్ అధికారికి ఫోన్ ద్వారా సమాచారం జరిగింది, విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి



గ్రామానికి చెందిన కోరుకొండ వెంకట రామ్మోహన రావు(అలియాస్) కోరుకొండ రాంబాబు అనే వ్యక్తి గతంలో కూడా ఎరువుల కేసులో ఉన్నట్లు రైతులు తెలిపారు,ఈ నేపథ్యంలోనే రాత్రి సమయంలోకొందరు వ్యక్తులు బొలెరో వాహనం (AP26TE 9732) నందు ఖాళీ బస్తాల్లోని గుళికలను డి.ఎ.పి బస్తాలోనికి మార్చి ప్యాకింగ్ చేస్తూండగా ఆ విషయాన్ని స్థానిక గ్రామంలోని రైతులు చూడటంతో మార్పిడి చేస్తున్న వ్యక్తులు బస్తాలు విడిచి పెట్టి పారిపోయారని రైతులు ఫిర్యాదు చేయటంతో వ్యవసాయ అధికారి వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి 70 సంచుల గుళికలను,ప్యాకింగ్ చేసే యంత్రాన్ని,అలాగే మిని జనరేటర,ఉపయోగించుటకు తెచ్చిన సంచులను,దారపు ఉండలు ఉన్న పరికరాలను స్వాధీనపరచుకొనినట్లు అగ్రికల్చర్ అధికారి జి.రాజ్యలక్ష్మీ తెలియజేసారు,ఆరుకాలం కష్టం పడి పండించిన పంటను రైతులు ఈలాంటి నకిలీ ఎరువులకు బలైపోయి పురుగు మందులు తాగుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి భవిష్యత్తులో ఈలాంటి నకిలీ ఎరువులు ఎవరు తయారు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు గుళికల నమూనాలను ఎరువుల పరీక్ష కేంద్రానికి పంపిస్తున్నట్లు తెలిపారు,సంబంధిత వ్యక్తులపై ఎరువుల చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామని ఆమె తెలియజేసారు.

## ఆశా వర్కర్ల బస్సు జాత పోస్టర్ను ఆవిష్కరించిన నాయకులు




**మంథని, డిసెంబర్ -15 :** మంథని మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున, డిసెంబర్ 17న పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వస్తున్న ఆశ వర్కర్ల బస్సు జాతాను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.ఆశా వర్కర్ల సమస్యల సాధనకై జరిగే బస్సు జాత కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి పాల్గొని మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు హామీ ఇచ్చిన విధంగా 18 వేల రూపాయలు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని , పిఎఫ్ ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, అధిక పని భారాన్ని తగ్గించాలని పెండింగ్ సర్వే బిల్లులను చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు )రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర బస్సు జాత కార్యక్రమంలో మంథని మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బూడిద గణేష్, ప్రజా సంఘాల నాయకులు ఆర్ల సందీప్, అశోక్,మహేందర్ పాల్గొన్నారు

## ప్రశాంతంగా జరుగుతున్న గ్రూప్-2 పరీక్షలు..... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ



**మంథని/పెద్ద పల్లి, డిసెంబర్ -15** పెద్దపల్లి జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు పకడ్బందీగా, ప్రశాంతంగా జరుగుతున్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం పెద్దపల్లి జిల్లాలోని 18 పరీక్ష కేంద్రాల్లో జరిగిన గ్రూప్ 2 పరీక్షల్లో 9018 మంది అభ్యర్థులకు గాను ఉదయం సెషన్ కి 4410 మంది హాజరు కాగా, 4608 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం పరీక్షకు 4450 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4568 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని అదనపు కలెక్టర్ జె అరుణశ్రీ తెలిపారు.

## రేపు “అఖిలభారత పెన్షనర్ల దినోత్సవం”..

### -ఏపీ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ వెల్లడి




**తిరుపతి,డిసెంబర్ 15**

రేపటి రోజు మంగళవారం (16వ తేదీ) ఉదయం 10 గంటలకు స్థానిక బాలాజీ కాలనీలోని ఆఫీసర్స్ క్లబ్ కాన్ఫరెన్స్ హాల్ నందు అఖిలభారత పెన్షనర్ల దినోత్సవం అలాగే సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఏపీ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే. మార్కొండ రెడ్డి తెలిపారు.ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం,నగర మేయర్ డాక్టర్ శిరీష, తదితరులు హాజరవుతారని అన్నారు.కార్యక్రమంలో భాగంగా సీనియర్ పెన్షనర్లైన రిటైర్డ్ డిఎస్పి కె.లక్ష్మీరెడ్డి,రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి.రవీంద్రనాథ్,రిటైర్డ్ అగ్రికల్చర్ డిడి జి. శివశంకర్,రిటైర్డ్ లెక్చరర్ పి.రెడ్డప్ప రెడ్డి,రిటైర్డ్ ఎండోమెంట్ డిప్యూటీ డైరెక్టర్ వి.సుబ్బారెడ్డి, రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు జి పోతప్ప మోహన్ శెట్టి, తదితరులను అసోసియేషన్ కార్యవర్గ సభ్యులచే ఘనంగా సన్మానించడం జరుగుతుందని ఆయన వివరించారు.కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని, కావున విశ్రాంత ఉద్యోగులందరూ కార్య కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.సమావేశంలో అసోసియేషన్ సహ అధ్యక్షుడు జే. రామలింగారెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆర్. సుబ్రహ్మణ్యం, కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు రెడ్డి, అడ్వైజర్లు ఎల్. వెంకటరమణ రెడ్డి,కనికె రెడ్డి,సహాయ కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ పట్ల కేంద్రం వివక్ష విడనాలి

### -సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింగరావు




**తిరుపతి,డిసెంబర్ 15**

కేరళలో వామపక్ష ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించకుండా వివక్ష పాటిస్తున్నప్పటికీ.. దేశంలోనే రోల్ మోడల్ గా కేరళ నిలిచిందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింగరావు తెలిపారు. ఆదివారం వేమన విజ్ఞాన కేంద్రంలో సిఐటియు ఏపీ రైతు సంఘం,ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేరళ సంఘీభావ సదస్సు జరిగింది.సదస్సుకు ముఖ్య అతిథిగా సిహెచ్ నర్సింగ్ రావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం వామపక్ష ప్రభుత్వానికి అడుగడుగునా అడ్డంకులు సృష్టించడమే కాకుండా నిధులు ఇవ్వకుండా వామపక్ష ప్రభుత్వాన్ని పడగొట్టే చర్యలు పూనుకుందని దీన్ని మేధావులు ప్రజాస్వామ్యవాదులు అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కేరళలో వామపక్ష ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి భూ సంస్కరణలు అమలు చేసి ప్రతి పేదవాడికి భూమి పంపడం జరిగిందన్నారు. కార్మికులకు కనీస వేతనము కార్మికులకు 26 వేలు ఇస్తున్న రాష్ట్రం కేరళనేనని పేర్కొన్నారు. చౌక దుకాణాల ద్వారా పేద ప్రజలకు 16 రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నామని వీటి ద్వారా పేదలకు మూడు పూటల తిండి లభిస్తా ఉందన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవాడికి వామపక్ష ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇస్తా ఉందని అన్నారు.విద్య,వైద్య రంగానికి వామపక్ష ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తాఉందని చెప్పారు.100 శాతం అక్షరాసతం సాధించిన రాష్ట్రం కేరళ ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం వల్ల లక్షలాదిమంది పేద పిల్లలు చదువుకొని ఉద్యోగాలు పొందుతున్నారని చెప్పారు.వైద్య రంగంలో కూడా ప్రతి పేదలకు ఉచిత వైద్యం అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.కోవిడ్ సమయంలో కేరళ రాష్ట్రం వైద్యపరంగా ఆదర్శంగా నిలిచి ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ప్రశంసలు కురిపించిందన్నారు. రైతులు పండించిన పంటలు కూడా గిట్టుబాటు ధర ఎక్కువ లభించే రాష్ట్రం కూడా కేరళనేనా అని గుర్తు చేశారు.ఆహార ధాన్యాల ఉత్పత్తిలో కేరళ రాష్ట్రం దేశంలో ఆదర్శంగా ఉందని అన్నారు. వామపక్ష ప్రభుత్వం కేరళ అభ్యున్నతికి కృషి చేస్తుంటే కేంద్రంలో బిజెపి ఆర్ఎస్ఎస్ కేరళ ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతుందన్నారు. ఇటీవల కాలంలో కేరళ రాష్ట్రంలోని వయనాడు జిల్లాలో వరదలు వస్తే కేంద్ర ప్రభుత్వం పైసా కూడా నిధులు ఇవ్వకుండా అడ్డుకోవడం జరిగిందన్నారు.
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ. కేరళలో వామపక్ష ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ అడుగడుగున మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు.దాన్ని వామపక్ష ప్రభుత్వం అడ్డుకోవడమే కాకుండా ప్రజల మధ్య మత విద్వేషాలు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటూ ఉందని గుర్తు చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు,ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. హేమలత మాట్లాడుతూ..1957లో వామపక్ష ప్రభుత్వం కేరళలో భూ సంస్కరణలు తీసుకొచ్చారవడంతో అప్పటి ప్రధాని నెహ్రూ కూడా దేశంలో భూ సంస్కరణలు తీసుకొచ్చారే కానీ వాటిని సరిగా అమలు లేదని గుర్తు చేశారు.కేరళలో ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉపాధి విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో ఉచితంగా అందిస్తా ఉందని తెలిపారు. అందుకే వామపక్ష ప్రభుత్వాన్ని అక్కడ ప్రజలు ఆదరిస్తున్నారని గుర్తు చేశారు.కేరళలో పలు ఆలయాల్లో అర్చకులను దళితులను నియమించిన ఘనత వామపక్ష ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దేవదాయ శాఖ మంత్రి కూడా దళిత వర్గానికి చెందిన అతన్ని నియమించి ఆదర్శంగా నిలిచారన్నారు.

## మార్చి 31న సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహణ

**అమరావతి,డిసెంబర్ 15:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ బడుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సంబంధించి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి ప్రారంభమై 31వ తేదీతో ముగియనున్నాయి. అయితే ఈ షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నట్లు తాజాగా విద్యాశాఖ వెల్లడించింది. మార్చి 31న సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం తాజాగా ప్రకటించిగా.. సరిగ్గా అదే రోజున రంజాన్ పండగ వచ్చింది. రంజాన్ సెలవు దినంగా ప్రభుత్వ కేలండర్‌లోనూ ఉంది.నెలవంక మార్చి 31వ తేదీన కనిపిస్తే అదే రోజు రంజాన్ ఉంటుంది. ఒకవేళ ఆ రోజున పండగ వస్తే ఏప్రిల్ 1న సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహిస్తామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. దీంతో నెల వంక ఎప్పుడు కనిపిస్తుందో దానిని బట్టి సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. కాగా మొత్తం 7 పేపర్లకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. సామాన్యశాస్త్రంలో భౌతిక, రసాయన శాస్త్రాలు కలిపి ఒక పేపర్‌గా, జీవశాస్త్రం మరో పేపర్‌గా ఇవ్వనున్నారు. ఒక్కో పేపర్ 50 మార్కుల చొప్పున ఉంటాయి. ఈ మేరకు పరీక్షల షెడ్యూల్‌ను మంత్రి నారా లోకేశ్ డిసెంబరు 11న విడుదల చేశారు. ఇక విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. ఈ అదనపు సమయం సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంది. ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పదో తరగతి పరీక్షలు జరుగుతాయి. సైన్స్ పేపర్లకైతే ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి.

## బౌరంపేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన రహదారి ఆక్రమణపై మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మండిపడ్డారు

**కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బౌరంపేట గ్రామంలోని రైతులతో కలిసి ఆక్రమణకు గురైన రోడ్డు పనులను గ్రామస్తులు, రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారు అడ్డుకున్నారు. మియాపూర్ గండిమైసమ్మ నుండి %=ఆ% ఇంజనీరింగ్ కళాశాల బోరంపేట గ్రామం వరకు 2007లో 70లక్షలతో మండల్ డెవలప్మెంట్ నిధుల ద్వారా రహదారి వేయడం జరిగింది. 2009లో అప్పటి ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ గారి హయాంలో ఇదే రహదారి డెబ్బతినడంతో 40లక్షలతో బీటీ రోడ్డు వేయడం జరిగింది. ఇప్పుడు %దీ=ా% నాయకులు చౌదరిగారి మహిపాల్ రెడ్డి, రాంరెడ్డిలు కలిసి 100 ఫీట్ల రహదారి తవ్వించి ఆక్రమించారని గ్రామస్తులు శ్రీశైలం గౌడ్ గారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి బౌరంపేట గ్రామంలో పర్యటించి రహదారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు శ్రీశైలం గౌడ్ గారు ఆదేశించారు. వెంటనే అక్కడ జరుగుతున్న పనులను నిలిపివేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ గారి మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి రోడ్డు రవాణా జరుగుతున్నందున ఈ రహదారిని చాలా మంది ప్రజలు ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఈ రహదారిపై స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలు, పాఠశాల విద్యార్థులు, రైతులు కూడా రవాణా కోసం ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. రహదారి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని రహదారిని కాపాడాలని అధికారులకు సూచించారు.



ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి సర్వారెడ్డి భూపతి రెడ్డి గారు, బొంగునూరు కిషోర్ రెడ్డి గారు, మరియు గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ.. శ్రీవారి దర్శనానికి 18 గంటల సమయం



**హైదరాబాద్ :**తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీవారి దర్శనానికి 18 గంటలకు పైగా సమయం పడుతోంది. ఉచిత సర్వదర్శనం కోసం 22 కపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టైమ్‌స్లాటెడ్ దర్శనాల కోసం 9 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉండగా.. దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది.నిన్న తిరుమల శ్రీవారిని 72,962 మంది భక్తులు దర్శించుకున్నారు. 30,645 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. ఒక్కరోజులో 3.37 కోట్ల హుండీ ఆదాయం వచ్చింది.

## శ్రీశైలంలో మరోసారి కలకలం రేపిన చిరుత సంచారం



**హైదరాబాద్ :**శ్రీశైలంలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. శ్రీశైలం జలాశయం సమీపంలో రోడ్డు పక్కన గోడపై కూర్చొని చిరుత కనిపించింది. అటువైపుగా వెళ్తున్న వాహనదారులు ఒక్కసారిగా చిరుతను చూసి ఉలిక్కిపడ్డారు. మరికొందరు ప్రయాణికులు రోడ్డుపై కూర్చున్న చిరుతపులిని వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. చిరుత సంచారం నేపథ్యంలో స్థానికులు, శ్రీశైలం క్షేత్రానికి వచ్చే భక్తులు భయాందోళనలకు గురవుతున్నారు.శ్రీశైలంలో ఇటీవల చిరుత సంచారం ఎక్కువైంది. ఇటీవల ఆర్టీసీ బస్టాండ్, ఏఈవో నివాసానికి సమీపంలో కూడా చిరుత కనిపించిందనే వార్తలు వైరల్‌గా మారాయి. ఈ క్రమంలో భక్తులతో పాటు స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ, దేవస్థానం ఉన్నతాధికారులు సూచించారు. స్థానికులు రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లొద్దని సలహానిచ్చారు.మరోవైపు నంద్యాల జిల్లా మహానంది క్షేత్రంలోనూ చిరుత సంచరం కలకలం రేపుతోంది. గాజులపల్లి సమీపంలో స్థానికులకు చిరుత కనిపించింది. దీంతో వారు వెంటనే పోలీసు సమాచారం అందించారు. దీనిపై అటవీశాఖ అధికారులకు సమాచారం అందించామని.. అధికారులు బోను ఏర్పాటు చేసే వరకు స్థానికులు, యాత్రికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒంటరిగా తిరగవద్దని హెచ్చరించారు.

## అయ్యప్ప భక్తుల బస్సును ఢీకొట్టిన కారు.. నవ దంపతులు సహా నలుగురు మృతి



**హైదరాబాద్ :**కేరళలో తీవ్ర విషాదం నెలకొంది. పెళ్లయిన 15 రోజులకే రోడ్డు ప్రమాదంలో నవ వధూవరులు దుర్మరణం చెందారు. శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప భక్తుల బస్సును కారు ఢీకొట్టడంతో నవ దంపతులు సహా నలుగురు ప్రాణాలు కోల్పోయారు.
కేరళలోని పథానంతిట్టకు చెందిన అను, నిఖిల్‌కు 15 రోజుల కిందట వివాహమైంది. పెళ్లి తర్వాత హనీమూన్‌కు మలేసియాకు వెళ్లి ఇవాళ తిరిగి కేరళకు వచ్చారు. ఈ క్రమంలో తిరువనంతపురంలో కొత్త దంపతులను రిసీవ్ చేసుకోవడానికి నిఖిల్ తండ్రి మథాయ్ ఈపన్, అను తండ్రి జార్జ్ బిజులు వెళ్లారు. వారంతా కారులో బయల్దేరి సొంతూరికి వెళ్తుండగా ఆదివారం ఉదయం 4.05 గంటల ప్రాంతంలో పనలూరు–మువట్టుపుజ రహదారిపై పథానంతిట్ట జిల్లా మురింజకల్ వద్ద ప్రమాదం జరిగింది. తెలంగాణకు చెందిన అయ్యప్ప భక్తులు వెళ్తున్న బస్సును కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో నిఖిల్, జార్జ్ బిజు, ఈపన్ అక్కడికక్కడే దుర్మరణం చెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అను మృతి చెందింది.ఈ ఘటనలో బస్సు డ్రైవర్ సహా పలువురు అయ్యప్ప భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జవ్వడంతో హైడ్రాలిక్ సాయంతో మృతదేహాలను బయటకు తీశారు. కారు డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

## రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

**హైదరాబాద్ :**రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ 2 పరీక్షలు మొదలయ్యాయి. ఉదయం 10 గంటలకు తొలి రోజు తొలి పరీక్ష ప్రారంభమైంది. పరీక్షకు గంట ముందుగానే ఎగ్జామ్ సెంటర్‌కు రావాలని టీజీపీఎస్పీ సూచించింది. అలాగే 9:30 గంటల తర్వాత గేట్లు క్లోజ్ చేస్తామని తెలిపారు. దీంతో చాలామంది అభ్యర్థులు సమయానికి సెంటర్‌కు చేరుకున్నారు. అయినా కొన్ని చోట్ల అభ్యర్థులు ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి వచ్చారు. నిమిషం నిబంధన మేరకు వారిని సిబ్బంది ఎగ్జామ్ హాలులోకి అనుమతించలేదు. దీంతో కన్నీళ్లతోనే వారు వెనుదిరిగారు.



బేగంపేటలోని మహిళా డిగ్రీ కాలేజీలో గ్రూప్ 2 పరీక్ష నిర్వహణను టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం పరిశీలించారు. గ్రూప్–2 పరీక్షకు ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా బుర్రా వెంకటేశం తెలిపారు. చాలా ఏళ్ల తర్వాత గ్రూప్ 2 పరీక్ష జరుగుతుందని.. అభ్యర్థులు ఆందోళన లేకుండా పరీక్ష రాయాలని సూచించారు. గ్రూప్ 3 కంటే ఎక్కువ శాతం మంది ఈ పరీక్షకు హాజరవుతున్నారని పేర్కొన్నారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తొలి సెషన్‌లో పరీక్ష జరగనుంది. రెండో సెషన్‌లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30వరకు పరీక్ష నిర్వహించనున్నారు. నాలుగు పేపర్లకు రాష్ట్రవ్యాప్తంగా 1,368 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది మార్చిలో ఫలితాలను వెల్లడించే అవకాశం ఉంది. కాగా,783 పోస్టుల భర్తీకి కేసీఆర్ ప్రభుత్వం గ్రూప్–2 నోటిఫికేషన్‌ను జారీచేయగా, పలు కారణాలతో పరీక్ష నాలుగుసార్లు వాయిదాపడింది.

# గ్రూప్ 1, 2, 3 ఫలితాలపై టీజీపీఎస్సీ కసరత్తు మార్చి ఆఖరులోగా తుది ఫలితాలు..!

**హైదరాబాద్ :**గ్రూప్స్ పరీక్షల ఫలితాలపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ దృష్టి పెట్టింది. త్వరలోనే గ్రూప్ 1, 3 పరీక్షల ఫలితాలను ప్రకటించాలని యోచిస్తోంది. ఇప్పటికే గ్రూప్ 4 ప్రక్రియను పూర్తి చేసింది. మరోవైపు కీలకమైన గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం నడుస్తోంది. ఇదిలా ఉంటే రేపటితో గ్రూప్ 2 పరీక్షలు కూడా పూర్తి కానున్నాయి.గ్రూప్ పరీక్షల ఫలితాలపై తాజాగా టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోపు గ్రూప్ 1 తుది ఫలితాలను ప్రకటిస్తామని చెప్పారు. ఆ తర్వాత గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలను వెల్లడిస్తామన్నారు. అయితే ఇప్పటికే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం చివరి దశకు చేరింది. ఇక త్వరలోనే గ్రూప్ 3 పరీక్షల కీలను ప్రకటించే అవకాశం ఉంది. అభ్యంతరాలను స్వీకరించి తుది ఫలితాలను వెల్లడించాలని టీజీపీఎస్సీ భావిస్తోంది.గ్రూప్– 1 మెయిన్స్ పరీక్షలు పూర్తి కాగా ఫలితాలపై టీజీపీఎస్సీ ఫోకస్ పెట్టింది. నవంబర్ మాసంలోనే




జవాబు పత్రాల మూల్యాంకనాన్ని కూడా ప్రారంభించింది. మూల్యాంకనం పూర్తి కాగానే మెరిట్ జాబితాను సిద్ధం చేయనుంది. ఒక్క పోస్టుకు ఇద్దరిని ఎంపిక చేసి వారి ధ్రువపత్రాలను పరిశీలించనుంది. అయితే గ్రూప్ 1 ఫలితాలు వచ్చిన తర్వాత మిగతా పరీక్షల తుది ఫలితాలను ఇవ్వాలని టీజీపీఎస్సీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.గ్రూప్ 1 తుది ఫలితాలు విడుదల చేసిన తర్వాతనే గ్రూప్ 3, గ్రూప్ 2 ఫలితాలను టీజీపీఎస్సీ భావిస్తోంది. గ్రూప్ 1 ఫలితాలు కాకుండా గ్రూప్ 3, 2 ఫలితాలను ప్రకటిస్తే కొన్ని పోస్టులు మిగిలిపోయే అవకాశం ఉంటుందని అంచనా వేసింది. ఒకే అభ్యర్థి రెండు, మూడు పోస్టులకు ఎంపికయ్యే అవకాశం కూడా ఉంటుంది. ఉన్నత స్థాయిలోని పోస్టులను ఎంచుకోవడంతో కిందిస్థాయి పోస్టులు బ్యాక్‌లాగ్‌గా మిగిలిపోయే ఛాన్స్ ఉంటుందని అధికారులు లెక్కలు వేస్తున్నారు. ఇటీవలే గురుకుల నియామకాల్లో కూడా ఇదే జరిగింది. ఈ పరిణామాలను అంచనా వేస్తున్న టీజీపీఎస్సీ. ముందుగా గ్రూప్ 1 ఫలితాలను ప్రకటించనున్నారు. ఆ తర్వాత గ్రూప్ 2, 3 ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది.గ్రూప్ 1 తుది ఫలితా లను ఫిబ్రవరి 20వ తేదీలోపే ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక రేపటితో గ్రూప్ 2 ఎగ్జామ్స్ కూడా పూర్తి కానున్నాయి. సాధ్యమైనంత త్వరగా కీలను అందు బాటులోకి తీసుకొచ్చిఅభ్యంతరాలను స్వీకరించాలని టీజీపీఎస్సీ చూ స్తోం ది. ఆ వెంటనే వరుసగా గ్రూప్ 1, 2, 3 చాలని భావిస్తోంది.

# తెలంగాణలో మళ్లీ వీఆర్వో వ్యవస్థ పునరుద్ధరణే మార్గమా..?

**హైదరాబాద్ :**రెవెన్యూ శాఖ ప్రక్షాళనలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో పనిచేసే గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థను 2020 సెప్టెంబర్ లో రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫలితంగా 7,039 వీఆర్వో పోస్టులు రద్దయ్యాయి. అప్పట్నుంచి గ్రామస్థాయిలో భూ వ్యవహారాలకు సంబంధించి ప్రత్యేకంగా అంటూ సిబ్బంది ఎవరూ లేరు. ప్రతిది తహశీల్దార్ కార్యాలయమే పర్యవేక్షిస్తూ వస్తోంది.వీఆర్వోలు పెద్దఎత్తున లంచాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఎప్పట్నుంచో ఉన్నాయి. రెవెన్యూ రికార్డుల తారుమారుకు కూడా వీఆర్వోలే ప్రధాన బాధ్యులని గత బీఆర్ఎస్ ప్రభుత్వం భావించింది. రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన జరగాలంటే వీఆర్వో వ్యవస్థ ఉండరాదన్న ఉద్దేశంతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ దిశగా నిర్ణయం తీసుకున్నారు. అయితే సర్కార్ నిర్ణయంపై వీఆర్వోలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేసినప్పటికీ... చివరికి వెనక్కి తగ్గారు. వీరందర్నీ పలు శాఖల్లోకి కూడా సర్దుబాటు చేసింది. వీఆర్వో, వీఆర్‌ఏ వ్యవస్థల రద్దుతో క్షేత్రస్థాయిలో పలు సమస్యలు తెరపైకి వస్తున్నాయి. ఏదైనా భూసమస్య లేదా ఇతర అంశాలకు సంబంధించిన సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలంటే తప్పనిసరిగా ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లాల్సి వస్తోంది. గతంలో వీఆర్వోలకు ఫిర్యాదు చేయటం లేదా వారి దృష్టికి తీసుకెళ్తే సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడేవి. లేదా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లేది. ప్రస్తుతం వీఆర్వో, వీఆర్‌ఏ వ్యవస్థలు లేకపోవటంతో. స్థానికంగా ఉండే వాళ్లు తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. అయితే ధరణి ఆన్ లైన్ సేవలు వచ్చిన తర్వాత చాలా సేవలు ఆన్ లైన్ ద్వారానే జరిగిపోతున్నాయి. తద్వారా చాలా అంశాల్లో ప్రజలకు ఇబ్బందులు తగ్గినప్పటికీ కొన్నింటిపరంగా ఇబ్బందులు తప్పటం లేదు..!పునరుద్ధరణ



దిశగా అడుగులు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. గత ప్రభుత్వ నిర్ణయాలను పునసమీక్షిస్తోంది. ఇందులో భాగంగా.. కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని తీసుకురానుంది. ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది. ముసాయిదా బిల్లును సిద్ధం చేసి ప్రజాభిప్రాయాలను కూడా సేకరించింది. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లోనే కొత్త ఆర్వోఆర్('ది తెలంగాణ రికార్డ్ ఆఫ్ రైట్స్ బిల్–2024') ముసాయిదాను ప్రవేశపెట్టి చట్టంగా మార్చే పనిలో ఉంది.ఈ ముసాయిదా ప్రకారం తహసీల్దార్లతోపాటు ఆర్డీవోలకూ మ్యుటేషన్ చేసే అధికారం ఇవ్వనుంది. మ్యుటేషన్ సమయంలో విచారణకు అవకాశం కల్పిస్తుండగా తప్పుగా తేలితే మ్యుటేషన్ నిలిపివేసే అధికారాలను కట్టబెట్టనుంది. ప్రతి భూకమతానికి భూ ఆధార్ ఉండనుంది. హక్కుల బదలాయింపు జరగ్గానే గ్రామ పహాణీలో నమోదయ్యేలా చర్యలు తీసుకుంటారు. అప్పీల్, రివిజన్‌లకు వెసులుబాటు కల్పిస్తూ బిల్లును రూపొందించారు.ఈ ముసాయిదా బిల్లు పేర్కొన్న వివరాల ప్రకారం. ప్రతి భూకమతానికి తాత్కాలిక, శాశ్వత భూదార్ (ప్రత్యేక గుర్తింపు సంఖ్య) ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుత రికార్డులను పరిశీలించి తాత్కాలిక సంఖ్య ఇస్తారు. సర్వే చేసిన తర్వాత శాశ్వత భూదార్ కేటాయిస్తారు. 2020లో తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్ట ప్రకారం చాలా ఇబ్బందులు ఉన్నాయి.అప్పీల్, రివిజన్ వ్యవస్థలు లేకపోవటంతో భూయజమానులకు అనేక సమస్యలు ఏర్పడ్డాయి. కలెక్టర్లకు ఎక్కువ అధికారాలు ఉండటంతో క్షేత్రస్థాయిలోని అధికారులు ఏం చేయలేని పరిస్థితి ఉండేది. అయితే కొత్త చట్టంలో మూడంచెల అప్పిలేట్ అథారిటీలను నియమించనున్నారు. తహసీల్దారు, ఆర్డీవోల మ్యుటేషన్లపై అభ్యంతరాలను స్వీకరించే అవకాశం ఉంది. త్వరలోనే ఈ చట్టానికి సంబంధించి పూర్తిస్థాయిలో క్లారిటీ రానుంది.మరోవైపు వీఆర్వో, వీఆర్‌ఏ వ్యవస్థలను కూడా పునరుద్ధరించాలని సర్కార్ నిర్ణయించింది. ఇదే విషయంపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలుమార్లు కీలక ప్రకటనలు చేశారు. వచ్చే సంక్రాంతి లోపు రాష్ట్రంలోని 10,956 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ అధికారులను నియమిస్తామని చెప్పుకొచ్చారు. దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కరంలో చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని సర్కార్ గుర్తించింది. వీఆర్వోలు, వీఆర్‌ఏ లు లేకపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయని భావిస్తోంది. రెవెన్యూ రికార్డుల నిర్వహణలో కూడా క్షేత్రస్థాయిలో అధికారులు లేకపోవటం పెద్ద సమస్యగా మారుతోందని గుర్తించింది. ఈ క్రమంలోనే తిరిగి పాత రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధించాలని యోచిస్తోంది. తద్వారా ప్రజలకు ఉండే ఇబ్బందుల పరిష్కారం సులవుగా అవుతుందని భావిస్తోంది. ఇందుకు సంబంధించి వచ్చే జనవరిలో కీలక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. పునరుద్ధరణలో భాగంగా కేవలం వీఆర్వోలు మాత్రమే ఉంటారా..? వీఆర్‌ఏలను కూడా తీసుకువస్తుందా..? అనేది చూడాలి

# మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఫ్యాకల్టీ ఉద్యోగాలు కేవలం ఇంటర్వ్యూనే




**హైదరాబాద్ :**నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ జారీ అయింది. ఇందులో భాగంగా 14 పార్ట్ టైమ్, గెస్ట్ ఫ్యాక్టలీ ఉద్యోగాలను రిక్రూట్ చేయనున్నారు. 2024–25 విద్యా సంవత్సరానికి తీసుకోనున్నారు. అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 28లోపు అప్లికేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. పార్ట్ టైమ్, గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులునల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ నుంచి రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ విడుదలైంది. 2024–25 విద్యా సంవత్సరానికి పార్ట్ టైమ్(పార్ట్‌టైమ్/ గెస్ట్ ఫ్యాకల్టీ) ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. మొత్తం 14 ఖాళీలు ఉన్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. ఆన్ లైన్ నుంచి అప్లికేషన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకుని.. ఆఫ్ లైన్ పంపాల్సి ఉంటుంది.అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 28వ తేదీలోగా దరఖాస్తులు పంపాల్సి ఉంటుంది. వెబ్ సైట్ లోకి వెళ్లి అప్లికేషన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఉద్యోగ నోటిఫికేషన్ పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను "ది రిజిస్ట్రార్, మహాత్మ గాంధీ యూనివర్శిటీ, ఎల్లారెడ్డిగూడెం, నల్గొండ –508 254"కు పంపాల్సి ఉంటుంది.వివరాలు సరిగా లేకుంటే దరఖాస్తును పరిగణలోకి తీసుకోమని నోటిఫికేషన్ లో స్పష్టం చేశారు. దరఖాస్తులను పరిశీలించిఅర్హత ఉన్న అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలుస్తారు. అకడమిక్ క్వాలిఫికేషన్స్ కు వెయిటేజీ ఇస్తారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పీజీతో పాటు నెట్ లేదా సెట్, స్లెట్, పీహెచ్డీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి.
పోస్టుల ఖాళీలు: సైకాలజీ – 03 పోస్టులు ఎకనామిక్స్ 01 పోస్టుఇంగ్లీష్: 02 ఖాళీలు హిస్టరీ అండ్ టూరిజం – 1 పోస్టు బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ – 03 పోస్టులు (జనరల్)– 01 (టీటీఎం)– 2 ఖాళీలు (ఇంటిగ్రేటెడ్)– 1 పోస్టు వరంగల్ నిట్ లో నాన్ టీచింగ్ ఖాళీలు:వరంగల్‌లోని నిట్ నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలైంది. నాన్ – టీచింగ్ ఖాళీలను రిక్రూట్ చేయనున్నారు. మొత్తం 56 జాబ్స్ ఉన్నాయి. ఆన్ లైన్ దరఖాస్తులకు జనవరి 07, 2025వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు.ముఖ్య వివరాలు:ఉద్యోగ ప్రకటన – నిట్ వరంగల్,మొత్తం ఖాళీలు – 56ఈ పోస్టులను డైరెక్ట్, డిప్యూటేషన్ ప్రాతిపదికన భర్తీ చేస్తారు.దరఖాస్తులకు చివరి తేదీ జనవరి 07, 2025.దరఖాస్తు ఫీజు – రూ. 1000 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ, మహిళా అభ్యర్థులకు ఫీజు లేదు.ఎంపిక విధానం – ధ్రువపత్రాల పరిశీలన, ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

## ఒకే దేశం ఎన్నిక బిల్లుపై కేంద్రం పునరాలోచన..?

**హైదరాబాద్ :** ఒకే దేశం–ఒకే ఎన్నికకు సంబంధించిన బిల్లుపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తున్నది. వాస్తవానికి, సోమవారం పార్లమెంట్‌లో బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ క్రమంలో రాజ్యాంగం (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల (సవరణ) బిల్లులను సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు జాబితా చేసింది. తాజాగా సవరించిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో సోమవారం నాటి ఎజెండాలో ఈ రెండు బిల్లులను తొలగించింది. పార్లమెంట్ శీతాకాల



సమావేశాలు డిసెంబర్ 20న ముగియనున్నారు. గురువారం కేబినెట్ రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు– 2024, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాలు (సవరణ బిల్లు), 2024కి ఆమోద ముద్ర వేసింది.ఆ తర్వాత శుక్రవారం సాయంత్రం బిల్లులకు సంబంధించిన ప్రతులను సభ్యులకు పంపిణీ పూర్తయ్యింది. ఈ క్రమంలో కేంద్రం బిల్లులను ప్రవేశపెడుతుందా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి జమిలీ ఎన్నికల కోసం రాజ్యాంగంలో కొత్తగా 82ఎ అధికరణను చేర్చాల్సి రానున్నది.

# ఇంటి ఆవరణలో అరటి చెట్టు పెంచుకోవద్దా? చెడు జరుగుతుందా?

**హైదరాబాద్ :**రటి బోదె.. జ్ఞానానికి ప్రతీక. అరటి చెట్టు పవిత్రమైనది. పూజార్హమైనది. దానిని తోటల్లో మహా భక్తితో పెంచుతారు. అరటి ఆకు భోజనంపైనా ఎన్నో శాస్త్ర ప్రవచనాలు ఉన్నాయి. ఇంక అరటి ఫలం గురించి చెప్పనే అక్కర్లేదు. అన్ని కాలాల్లో దొరికే అమృత ఫలం అది. ఇంటి ఆవరణలో దీనిని పెంచకుండా.. పెరటిలోనే పెంచడానికి కారణం ఒక్కటే! ఒక అరటి చెట్టు తన జీవితకాలంలో ఒక గెలను, దానితోపాటు ఒక అరటి మొక్క (బిడ్డ)ను మాత్రమే ఇచ్చి.. అది నేలకూలుతుంది.కింది ఫ్లోర్ ఎత్తు పెంచి, పైనవి తగ్గించి ఇల్లు కట్టవచ్చా? మాకు ప్రింటింగ్ ప్రెస్ ఉన్నది. సూచనలు చేయండి. వ్యాపారంతోపాటు ఇల్లు కూడా ఉండాలి. కె. ప్రభాకర్, ఆర్టీసీ క్రాస్ రోడ్డు.వ్యాపార స్థలాన్ని మల్టీపుల్‌గా నిర్మాణం చేయాలి అంటే.. ఎప్పుడైనా నేలమీది భాగం వ్యాపారానికి, పైభాగం నివాసానికి కేటాయించాలి. రెండు కిందనే చేయకూడదు. అవి కుదరవు. మంచిది కాదు కూడా! రోడ్డువైపు కాంపౌండు వదిలి, నిర్మాణం చుట్టూ కనీసం నాలుగు ఆరు అడుగుల వెడల్పు స్థలాన్ని శాస్త్రప్రకారం ఆయా దిశలకు వదిలి.. నిర్మాణ స్థలాన్ని ముందుగా నిర్ణయించాలి. ఇల్లు కమర్షియల్ ఏక స్థలంలో ఉండాలి కాబట్టి.. చుట్టూ ఖాళీ తప్పనిసరి. ముఖ్యంగా.. హద్దులమీద నిర్మాణం ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదు.లిఫ్ట్ మెట్లు ఆగ్నేయం లేదా వాయవ్యంలో కేటాయించి, కింది ఫ్లోర్‌ను అవసరమైన ఎత్తు పెంచుకోవచ్చు. అందుకు తగిన బీములు, పిల్లర్స్ సరిగ్గా ప్లాన్ చేసుకొని కింది ఫ్లోర్‌ను వదిలి.. పైన పన్నెండు అడుగులు లేదా స్లాబ్ కలిపి పదకొండు అడుగులు కూడా వేసుకోవచ్చు. ఇంటికి సపరేటు గేటు పెట్టుకొని వాడుకోవడం మంచిది. షాపులో నుంచి లిఫ్ట్, మెట్లు వేయకూడదు. వాటిని బయటినుంచే ప్లాన్



చేసుకోవాలి. పైన ఇంటిని హాల్, కిచెన్, పడక గదులతో సరిగ్గా విభజన చేసి కట్టుకోవాలి.బ్యాంక్‌లో మేనేజర్ రూమ్ ఎక్కడ ఉండాలి? స్ట్రాంగ్ రూమ్ ఎక్కడ ఏర్పాటు చేయాలి?
బి. రాజు, ఈసీఐఎల్.కొందరు బ్యాంకర్లు వాళ్ల సొంత ప్రణాళికతో ఒక విధానాన్ని అవలంబిస్తూ ఉంటారు. కానీ, ఆ పద్ధతి శాస్త్రం ఆమోదించేదిగా ఉండదు. మీరు సరిగ్గా వాస్తుబద్ధంగా చేయాలని కోరుకుంటే.. దిశ ఏదైనా, రోడ్డు ఎటు ఉన్నా.. సరైన స్థానంలో ద్వారాలు పెట్టుకోండి. స్ట్రాంగ్ రూమ్ బరువు ఉంటుంది. డబ్బు ప్రధానం కదా!? అనుకొని నైరుతిలో పెట్టకూడదు. నైరుతి స్థానం బ్యాంకు మేనేజర్‌దే! సరిగ్గా ఆలోచించుకోండి. యజమాని కన్నా ఏదీ ముఖ్యం కాదు.ప్రయాణంలో కారు నడిపేవాళ్లే ముఖ్యం.. కారు కొన్నవాళ్లు కాదు. బ్యాంక్ బాగోగులు చూసేవారే ముఖ్యం.. డబ్బు స్థానం ప్రధానం కాదు. స్ట్రాంగ్ రూమును దక్షిణంలో లేదా పశ్చిమంలో పెట్టుకోవాలి. హాలును తూర్పు లేదా ఉత్తరంలో కేటాయించాలి. జనానికి అభిముఖంగా, విశాలంగా స్టాఫ్ సీట్లను అమర్చాలి. ఇరుకు లేకుండా ఉండాలి. టాయిలెట్లు ఆగ్నేయం లేదా వాయవ్యంలో పెట్టాలి. తద్వారా బ్యాంకు మంచి ఉన్నతిలో ఉంటుంది.అంటే.. తను పోతూ తన సంతానాన్ని, తన ఫలాన్నీ ఇస్తుంది. అందుకు తగిన స్థలం కూడా అవసరం. ఇందుకు కారణంగా.. అరటి చెట్టును పెరడులోనే పెంచుతారు. ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా, అనేక కార్యకలాపాలతో ఉంటాయి కాబట్టి, ఇంటి ముందర ఈ చెట్టును పెంచరు. అలాగే ఒకే బిడ్డను ఇస్తుంది అనే సెంటిమెంట్ కూడా ఒక కారణమే. అంతేకానీ, అరటి చెట్టును పెంచడం వల్ల ఎవరికీ ఏ కీడూ జరగదు. అలా అనుకుంటే.. అరటి తోటలు ఎలా నిలుస్తాయి?ఊరిలో మాకు పాత ఇల్లు ఉంది. చేదబావికి బయట స్థలం లేదు. ఇంట్లోనే బోర్ వేయవచ్చా? ఎం. కళమ్మ, షాద్‌నగర్.వ్యాపార స్థలంలో తప్ప.. ఇంటి భాగంలో ఇంట్లో బోర్లు, బావులు వేయకూడదు. వాటి వాడకంలో ఇబ్బందులు వస్తాయి. పాత ఇల్లు అంటున్నారు. బయట స్థలం ఖాళీగా లేదు అంటున్నారు. అంటే మీ ఇల్లు హద్దులమీద ఉందని అర్థం అవుతున్నది. అలా అయితే.. తూర్పు ఉత్తరం ఓపెన్ చేయండి. అంతేకానీ, ఇంట్లో బోర్ వేయాలనే ఆలోచన వద్దు. సర్దుకుపోదాం అనే భావన నిర్మాణరంగంలో పనికిరాదు. ఇంటి చుట్టూ ఖాళీ లేకపోయినా.. కనీసం తూర్పు ఉత్తరం చాలా ముఖ్యం. అప్పుడే ఆ ఇల్లు వాడుకోవడానికి బాగుంటుంది. మీరు కూడా బాగుండాలి కదా! బావి, బోరింగ్ ఈశాన్యం, తూర్పు లేదా ఉత్తరంలో రావాలి. అందుకు ఓపెన్ ప్లేస్ ఉంటేనే.. అది సూర్యరశ్మి ద్వారా శుద్ధి అవుతుంది. నీళ్లు వచ్చే భూమిలో ఏ మూల తవ్వినా నీళ్లు పడుతాయి. కానీ, అవి సూర్యుని కనుసన్నల్లో ఉండే స్థానం ముఖ్యం. అందుకు తూర్పు ఈశాన్యం ఉత్తరం.. ఈ దిశల్లో బావి ఎక్కడైనా ఒక్కటే!

# గోల్డ్ ర్యాలీకి బ్రేక్? ఈ ఏడాది జోరుగా పెరిగిన బంగారం ధరలు..



**హైదరాబాద్ :**ఈ ఏడాది జోరుగా పెరిగిన బంగారం ధరలు.. వచ్చే ఏడాదిలో మాత్రం నెమ్మదించవచ్చని చెప్తున్నది ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ). మునుపెన్నడూ లేనివిధంగా దేశంలో పసిడి ధర ఈ సంవత్సరం అక్టోబర్‌లో ఆల్‌టైమ్ హైకి చేరిన విషయం తెలిసిందే. తులం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పుత్తడి రేటు గరిష్ఠంగా రూ.82,400 పలికింది. అయితే అక్టోబర్ ఆఖరుదాకా పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. గత నెలన్నర (45 రోజులు)గా పడుతూ.. లేస్తూ.. సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డబ్ల్యూజీసీ తాజా అంచనాలు సైతం ప్రస్తుత మార్కెట్ తీరుకు అనుగుణంగానే ఉన్నాయి. కొత్త ఏడాదిలోనూ మార్కెట్ ట్రెండ్ ఇదే రీతిలో ఉండవచ్చన్న అభిప్రాయాన్ని 2025 ఔట్‌లుక్‌లో వ్యక్తం చేసింది.30 శాతానికిపైగానే..ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు 30 శాతానికిపైగా పుంజుకున్నాయి. సెంట్రల్ బ్యాంకులు, ముఖ్యంగా పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా బంగారం కొనుగోళ్లకు పెద్దపీట వేసింది. ఆర్బీఐ సైతం గోల్డ్ రిజర్వులకు అత్యంత ప్రాధాన్యాన్నిస్తున్న సంగతి విదితమే. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ పోరు, ఫెడ్ రిజర్వ్ ద్రవ్య విధానం వంటివి స్టాక్ మార్కెట్లను కుంగదీశాయి. ఫలితంగా మదుపరులు తమ పెట్టుబడుల రక్షణార్థం ప్రత్యామ్నాయ మార్గమైన పసిడి వైపు చూశారు. దీంతో ఈ ఏడాది గోల్డ్ మార్కెట్‌లో డిమాండ్ ఊహించనివిధంగా పెరిగిపోయింది. ఇది ధరలను పరుగులు పెట్టించింది. మరోవైపు పండుగ సీజన్లు, పెండ్లిళ్ల సీజన్ కొనుగోళ్లు కూడా కలిసొచ్చాయి.ఇదీ సంగతి..బంగారం ధరలు వచ్చే ఏడాది ఈ స్థాయిలో పెరగకపోవచ్చని డబ్ల్యూజీసీ తాజాగా పేర్కొన్నది. జీడీపీ వృద్ధిరేటు, ద్రవ్యోల్బణం వంటి అంశాలు గోల్డ్ మార్కెట్ క్రయవిక్రయాలను ప్రభావితం చేయవచ్చని అంటున్నది. జనవరిలో అమెరికాకు రాబోయే నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు వాణిజ్య యుద్ధాలకు తెర లేపవచ్చన్న ఆందోళనల్ని కనబర్చింది మరి. పరస్పర సుంకాలతో మదుపరులు, కొనుగోలుదారులు మార్కెట్‌కు దూరం కావచ్చని, దీంతో ఆయా దేశాల జీడీపీ, విపణిలో డిమాండ్ పడిపోవచ్చని హెచ్చరించడం గమనార్హం. కానీ ఇప్పటికైతే బంగారం ధరలు అంతర్జాతీయంగా గరిష్ఠ స్థాయిల్లోనే కదలాడుతున్నాయి. ఔన్స్ 2,700 డాలర్ల సమీపంలో ఉన్నది. ఇక గోల్డ్‌మన్ సాచ్స్ గ్రూప్ వచ్చే ఏడాది ఆఖర్లో 3,000 డాలర్లకు పోవచ్చంటున్నది. యూబీఎస్ ఏజీ అంచనా 2,900 డాలర్లుగా ఉన్నది.మరో రూ.1,000 డౌన్‌బంగారం ధరలు శనివారం మరింత తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాములు రూ.980 దిగి రూ.77,890గా నమోదైంది. 22 క్యారెట్ రూ.900 పడిపోయి రూ.71,400 పలికింది. మార్కెట్‌లో డిమాండ్ పడిపోవడమే కారణమని వ్యాపారులు చెప్తున్నారు. కాగా, శుక్రవారం కూడా ధరలు బాగా తగ్గిన విషయం తెలిసిందే. ఢిల్లీలో ఒక్కరోజే 24 క్యారెట్ తులం రూ.1,400 క్షీణించింది. ఇక వెండి కిలో ధర ఏకంగా రూ.4,200 పతనమై రూ.92,800 వద్దకు పరిమితమైంది. ఈ ఏడాది కిలో ధర లక్షా 2 వేల రూపాయల ఆల్‌టైమ్ హైని తాకినది తెలిసిందే.

# రేగు పండ్లను తింటే ఇన్ని లాభాలా.. ఎవరూ చెప్పనేలేదే..!

**హైదరాబాద్ :** చలికాలం మొదలైందంటే చాలు మనకు రేగు పండ్లు ఎక్కువగా కనిపిస్తుంటాయి. రహదారుల పక్కన బండ్లపై రేగు పండ్లను ఎక్కువగా విక్రయిస్తుంటారు. వీటినే జుజుబి పండ్లని కూడా అంటారు. ఈ పండ్లు కాయలుగా ఉన్నప్పుడు వగరుగా ఉంటాయి. అదే పండితే మాత్రం తియ్యగా ఎంతో రుచిగా ఉంటాయి. ఈ చెట్లు 5 నుంచి 7 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతాయి. ఆసియాలోని అనేక ప్రాంతాల్లో ఈ చెట్లు పెరుగుతాయి. వీటినే ఇండియన్ డేట్స్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్లను ఈ సీజన్‌లో తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. రేగు పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక సీజనల్‌గా లభించే రేగు పండ్లను తినడం వల్ల మనం అనేక లాభాలను పొందవచ్చు. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ పండ్లను తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. అలాగే ప్రోటీన్లు కూడా వీటిల్లో సమృద్ధిగానే ఉంటాయి. ఇవి బరువును తగ్గించడంలో సహాయం చేస్తాయి.షుగర్ తగ్గుతుంది, నిద్ర పడుతుంది..రేగు పండ్లను తినడం వల్ల క్యాలరీలు తక్కువగా లభిస్తాయి. పైగా వీటిల్లో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో అధిక బరువును తగ్గించుకోవడం తేలికవుతుంది. అలాగే షుగర్ ఉన్నవారు ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి రేగు పండ్లు ఎంతో మేలు చేస్తాయి. డయాబెటిస్‌ను



నియంత్రించుకునేందుకు దోహదపడతాయి. రేగు పండ్లను తినడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. పొట్ట దగ్గరి కొవ్వు తగ్గి ఆరోగ్యంగా ఉంటారు. ఈ పండ్లలో న్యూరో ప్రొటెక్టివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఇవి నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో ఆందోళన, కంగారు వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత కలుగుతుంది. దీంతో నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది.గుండె ఆరోగ్యానికి, ఇన్‌ఫెక్షన్లు తగ్గేందుకు..రేగు పండ్లలో ఉండే యాంటీ డిప్రెసెంట్ గుణాలు ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గిస్తాయి. దీంతో మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అలాగే వీటిల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్తేజంగా ఉంటారు. ఈ పండ్లలో నైట్రిక్ ఆక్సైడ్ ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే హైబీపీ తగ్గుతుంది. ఈ పండ్లలో ఉండే పొటాషియం రక్త నాళాలను వెడల్పుగా చేసి రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. రేగు పండ్లలో బీటులినిక్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. దీంతోపాటు యాంటీ బ్యాక్టీరియల్ ఏజెంట్‌గా కూడా పనిచేస్తుంది. దీని వల్ల బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి.మలబద్ధకం, అలర్జీలకు..రేగు పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది బీటులినిక్ యాసిడ్‌కు సహాయం చేస్తుంది. దీంతో శరీరంలో గ్లూటాథియోన్ స్థాయిలు పెరుగుతాయి. ఫలితంగా ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి. రేగు పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది తీవ్రమైన మలబద్దకాన్ని సైతం తగ్గిస్తుంది. దీంతో రోజూ సుఖ విరేచనం అవుతుంది. అలాగే రేగు పండ్లను మరీ అధికంగా తింటే మాత్రం వేడి చేస్తుంది. అలాగే విరేచనాలు అయ్యే అవకాశాలు కూడా ఉంటాయి. కనుక వీటిని రోజూ గుప్పెడు మోతాదులో తింటే మంచిది. ఇక ఈ పండ్లను తినడం వల్ల బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ లభిస్తుంది.

# ఫడ్నవీస్ క్యాబినెట్ లోకి ధనుంజయ్ ముండే..

**పంకజ్ ముండే.. నాగ్‌పూర్‌లో మంత్రివర్గ విస్తరణ..!**

**న్యూఢిల్లీ:**మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. ఆదివారం నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్ర మంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బావంకులె, రాధా కృష్ణ విఖె పాటిల్, ఎన్సీపీ నేత హసన్ ముష్రిఫ్ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణం చేశారు. ఫడ్నవీస్ క్యాబినెట్ మంత్రులుగా బీజేపీ నేతలు అశీష్ షెలార్, పంకజ్ ముండే, గణేష్ నాయక్, గిరిష్ మహాజన్ తదితరులు ప్రమాణం



చేశారు.శివసేన ఏక్ నాథ్ షిండే గ్రూప్ నుంచి ఉదయ్ సామంత్, గులాబ్ రావు పాటిల్, దాదాజీ భుసే, సంజయ్ రాథోడ్, సంజయ్ శిర్సాత్, భరత్ గొగావాలె, ఎన్సీపీ నుంచి హసన్ ముష్రిఫ్, ధనుంజయ్ ముండే, దత్తాత్రే భార్నె, అదితి తాత్కారే, మాణిక్ రావ్ కొకాటే, నరహరి జిర్వాల్ తదితరులు కూడా మహారాష్ట్ర మంత్రులుగా ప్రమాణం చేయించారు. మహా రాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వంలోకి కొత్త ముఖాలకు చోటు కల్పిస్తారని తెలుస్తున్నది. మంత్రులుగా సరిగ్గా పని చేయని వారిని ఏక్ నాథ్ షిండే గ్రూప్ నుంచి నలుగురు.

# బెంగళూరు టెకీ కేసులో కీలక పరిణామం.. అతుల్ సుభాష్ భార్య, అత్త అరెస్టు

**హైదరాబాద్ :**భార్య వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న బెంగళూరు టెకీ అతుల్ సుభాష్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అతుల్ సుభాష్ భార్య నిఖితా సింఘానియా, అత్త నిషా, బావమరిది అనురాగ్‌ను కర్ణాటక పోలీసులు అరెస్టు చేశారు. అతుల్ భార్య నిఖితాను హరియాణాలోని గురుగ్రామ్‌లో అరెస్టు చేయగా.. అత్త, బావమరిదిని ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో అదుపులోకి తీసుకున్నట్లుగా పోలీసులు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచి. జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.భార్య వేధింపుల కారణంగా బెంగళూరుకు చెందిన టెకీ అతుల్ సుభాష్ బలవన్మ రణానికి పాల్పడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆత్మహత్య చేసుకో వడానికి ముందు అతను రాసిన 24 పేజీల సుదీర్ఘమైన లేఖ, 80 నిమిషాల వీడియో అందర్నీ కదిలించింది. సూసైడ్ నోట్‌లో తన భార్యతో కొనసాగుతున్న వైవాహిక బంధ వివాదం గురించి పేర్కొన్నాడు. భరణం కోసం తమ



నాలుగేండ్ల కొడుకును తన భార్య తనపైకి అస్త్రంగా ప్రయోగించిందని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ కుటుంబ న్యాయస్థానంలో తనపై తన భార్య కుటుంబం పెట్టిన కేసుల్లో హత్య, అసహజ శృంగారం, భరణం కోసం నెలకు రూ.2 లక్షల డిమాండ్ ప్రధానమైనవని వెల్లడించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు.కాగా, టెకీ ఆత్మహత్య నేపథ్యంలో 'మెన్‌టూ' అన్నది ఎక్స్‌లో ట్రెండింగ్‌గా మారింది. చట్టాలన్నీ మహిళలకు అనుకూలంగానే ఉన్నాయని నెటిజన్లు పోస్టులు పెట్టారు. మహిళలకు రక్షణ కల్పించేందుకు ఉన్న ఐపీసీ సెక్షన్ 498ఏను దుర్వినియోగం చేయడంపై న్యాయస్థానాలు సైతం ఆందోళనలు వ్యక్తం చేశాయి. ఈ క్రమంలోనే ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు అతుల్ భార్య, కుటుంబసభ్యులను అదుపులోకి తీసుకున్నారు.

# 2027లోనే ఎన్నికలు.. అందరూ సిద్ధంగా ఉండాలి : వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి



**అమరావతి :** వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి జమిలి ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికల్లో భాగంగా 2027లోనే ఎన్నికలు వస్తాయని, వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. విశాఖ నగరంలో వైసీపీ కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు.రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయని, అసెంబ్లీ, ఎంపీ స్థానాలు పెరుగుతాయని అన్నారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తారని వెల్లడించారు. గత ఆరు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో ఓడిపోయామన్న ఆందోళన అవసరం లేదని అన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నాయకులు కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నాయకులను ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. ఆరు నెలల్లో చంద్రబాబు ప్రభుత్వం 72 వేల కోట్లు అప్పు తెచ్చి సంక్షేమానికి 200 కోట్లు ఖర్చు చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, అరకు ఎంపీ తనూజ రాణి, వరుదు కల్యాణి, బుడి ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల కోసం ఆప్ తుది జాబితా.. న్యూఢిల్లీ నుంచి అరవింద్ కేజ్రీవాల్ పోటీ

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం నాలుగో జాబితా విడుదల చేసింది. తుది జాబితాలో 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి అలాగే



కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేయనున్నారు. గ్రేటర్ కైలాష్ నుంచి మంత్రి సౌరభ్ భరద్వాజ్, బాబర్‌పూర్ నుంచి గోపాల్ రాయ్ బరిలోకి దిగుతున్నారు. శకుర్ బస్తీ నుంచి సత్యేంద్ర కుమార్ జైన్, రాజిందర్ నగర్ నుంచి దుర్గేష్ పాఠక్ పోటీ చేయనున్నారు.కాగా, తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. తమ పార్టీ పూర్తి విశ్వాసంతో, సన్నాహాలతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. 'బీజేపీ కనిపించదు. సీఎం ఫేస్ వ్యక్తి, బృందం, ప్రణాళిక, ఢిల్లీపై దృష్టి వారికి లేదు. వారికి ఒకే ఒక్క నినాదం ఉంది. 'కేజ్రీవాల్‌ను తొలగించండి'.
ఈ ఐదేళ్లలో ఏమి చేశారో వారిని అడగండి. 'కేజ్రీవాల్‌ను మేం దుర్భాషలాడాం' అని చెబుతారు' అని విమర్శించారు.మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ప్రజాకోర్టు' తీర్పు తర్వాత మాత్రమే తిరిగి ఆ పదవి చేపడతానని అన్నారు. అలాగే కాంగ్రెస్‌తో ముందస్తు ఎన్నికల పొత్తుకు అవకాశం లేదని తేల్చిచెప్పారు. సొంత బలంతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

# కూలిన వేదిక.. నాయకులకు తప్పిన ప్రమాదం




**అమరావతి :** ఏపీలోని కాకినాడలో వేదిక కూలి పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి నష్టం జరుగలేదు. కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) చైర్మన్‌గా జనసేనకు చెందిన తుమ్మలబాబును ప్రభుత్వం నామినేట్ చేసింది. ఆదివారం పదవి ప్రమాణం స్వీకారం ఏర్పాటు సందర్భంగా అధికారులు వేదికను ఏర్పాటు చేశారు.ఈ వేదికపై చైర్మన్‌తో పాటు టీడీపీ సీనియర్ నాయకుడు. మాజీ మంత్రి యనమాల రామకృష్ణ మరో నేత పంతం నానాజీతో పాటు పరిమితికి మించి వేదికపై వచ్చారు. దీంతో వేదిక ఒక్కసారిగా కూలిపోవడంతో అందరూ కింద పడ్డారు. వేదిక ఎత్తు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అనంతరం కింద పడ్డ నాయకులను సురక్షితంగా కాపాడారు. కొద్దిసేపు తరువాత ప్రమాణస్వీకారం యథావిధిగా కొనసాగింది.

# భార్యతో కలిసి ఆప్‌లో చేరిన.. బీజేపీ నేత రమేష్ పెహల్వాన్

**న్యూఢిల్లీ:** బీజేపీ నేత రమేష్ పెహల్వాన్ తన భార్య కుసుమలతతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో ఆదివారం చేరారు. ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకుని సభ్యత్వం తీసుకున్నారు. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నేతలు ఆప్‌లో చేరారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు పోటీలో ఉన్నారు.కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం నాలుగో జాబితాను ఆప్ ఆదివారం విడుదల చేసింది. తుది జాబితాలో 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి అలాగే కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేయనున్నారు. తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు చేసింది.

## బావతో ప్రేమ వ్యవహారం.. పెళ్లైన నాలుగు రోజులకే భర్తను చంపిన మహిళ

**అహ్మదాబాద్:** ఒక మహిళకు తన బావతో ప్రేమ సంబంధం ఉంది. అయితే తల్లిదండ్రుల బలవంతంతో మరో వ్యక్తితో పెళ్లి జరిగింది. ఈ నేపథ్యంలో పెళ్లైన నాలుగు రోజులకే ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించింది. దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఈ సంఘటన జరిగింది. అహ్మదాబాద్‌కు చెందిన భావిక్‌కు, గాంధీనగర్‌కు చెందిన పాయల్‌తో ఇటీవల వివాహం జరిగింది. భార్యను తన ఇంటికి తీసుకువచ్చేందుకు శనివారం బైక్‌పై అత్తవారింటికి బయలుదేరాడు.కాగా, భావిక్ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం, ఇంటికి చేరకపోవడంతో అతడి తండ్రికి పాయల్ తండ్రి ఫోన్ చేశాడు. తమ ఇంటికే అతడు బయలుదేరినట్లు తెలిసి ఆ కుటుంబమంతా వెతికారు. ఒకచోట రోడ్డుపై పడి ఉన్న భావిక్ బైక్‌ను గుర్తించారు. అయితే వాహనంలో వచ్చిన వ్యక్తులు అతడి బైక్‌ను ఢీకొట్టి కిడ్నాప్ చేసినట్లు స్థానిక వ్యక్తి తెలిపాడు. దీంతో పాయల్ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు.మరోవైపు పెళ్లైన నాలుగు రోజులకే భావిక్ కిడ్నాప్ కావడంతో పాయల్‌పై



పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఆమె మొబైల్ కాల్ డేటా పరిశీలించిన తర్వాత గట్టిగా ప్రశ్నించారు. దీంతో బావ కల్పేష్‌తో ప్రేమ వ్యవహరం ఉన్నట్లు పాయల్ తెలిపింది. తన తల్లిదండ్రులు భావిక్‌తో పెళ్లి చేయడంతో ప్రియుడితో చెప్పి కిడ్నాప్ చేయించి చంపించినట్లు చెప్పింది.కాగా, పాయల్ సమాచారంతో కల్పేష్ ఆచూకీని ట్రాక్ చేసిన పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. మరో ఇద్దరితో కలిసి భావిక్‌ను కిడ్నాప్ చేసి,
వాహనంలో గొంతునొక్కి హత్య చేసినట్లు అత డు తెలిపాడు. ఆ తర్వాత సమీపంలోని కాలువలో మృతదేహాన్ని పడేసినట్లు చెప్పాడు. దీ ంతో భావిక్ మృతదేహాన్ని పోలీసులు వెలికి తీశారు. కల్పేష్, మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. పాయల్‌ను అదుపులోకి తీసుకున్నారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భయపెడుతున్న వన్య మృగాలు- శ్రీశైలంలో చిరుత, భద్రాద్రి కొత్తగూడెంలో పెద్దపులి కలకలం

**హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో వన్య మృగాలు సంచారం కలకలం రేపుతోంది. ఏపీలోని శ్రీశైలం, మహానంది...తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ లో చిరుత, పెద్ద పులి సంచారం ప్రజలను భయాందోళనకు గురిచేస్తుంది. ఆదిలాబాద్ జిల్లాలో చిరుత దాడిలో ఓ మహిళ గాయపడింది.శ్రీశైలం మరోసారి చిరుత కలకలం రేపింది. శ్రీశైలం జలాశయం సమీపంలో రోడ్డు పక్కన గోడపై చిరుత కనిపించిందని వాహనదారులు తెలిపారు. చిరుతను చూసి వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. రోడ్డుపై కూర్చొన్న చిరుత పులిని వీడియోలు తీశారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రీశైలంలో చిరుత సంచారంతో ఆలయానికి వచ్చే భక్తులు భయాందోళన చెందుతున్నారు.శ్రీశైలంలో ఇటీవల సైతం చిరుత సంచరించినట్లు వార్తలు వచ్చాయి. ఆర్టీసీ బస్టాండ్, ఏఈవో ఇంటికి సమీపంలో చిరుత కనిపించిందనే వార్తలు వైరల్ అయ్యాయి. భక్తులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ, శ్రీశైల దేవస్థానం అధికారులు సూచించారు. రాత్రి సమయాల్లో ఒంటరిగా బయటకు వెళ్లొద్దని హెచ్చరించారు. నంద్యాల జిల్లా మహానంది క్షేత్రంలోనూ చిరుత సంచారం కలకలం రేపింది. గాజులపల్లి సమీపంలో స్థానికులు చిరుతను చూశారు. చిరుత సంచారంపై అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. బోను ఏర్పాటు చేసే వరకు స్థానికులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. రాత్రుళ్లు ఒంటరిగా తిరగవద్దని హెచ్చరించారు. భద్రాద్రి



కొత్తగూడెం జిల్లాలో పెద్ద పులి సంచారంతెలంగాణలోని ములుగు జిల్లాలో పెద్దపులి సంచారం స్థానికులను భయాందోళనకు గురిచేస్తుంది. తాడ్వాయి పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న పెద్దపులి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించిందని అటవీ అధికారులు తెలిపారు. పినపాక, ఇల్లందు, కొత్తగూడెం అటవీ ప్రాంతాల్లో పులి తిరుగుతున్నట్లుగా అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. పెద్దపులి ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తిరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. గతంలో కరకగూడెం ఆళ్లపల్లి రేగళ్ల అటవీ ప్రాంతాల్లో పులి సంచారాన్ని అటవీ అధికారులు గుర్తించారు. తిరిపి మళ్లీ ఇప్పుడు పులి ఆనవాళ్లను అధికారులు గుర్తించారు.గుండాల, అల్లపల్లి మండలాల్లో గత మూడు రోజులుగా పెద్ద పులి కలకలం రేపుతోంది. గుండాలకు సరిహద్దు అడవుల్లో పులి సంచరించినట్టు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. అక్కడి నుంచి గుండాల ఆళ్లపల్లి ప్రాంతాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. అటవీ ప్రాంతం సమీపంలోన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.మహిళపై చిరుత దాడిఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం డేడ్రా గ్రామంలో ఓ మహిళపై చిరుత దాడి కలకలం రేపుతోంది. అర్క భీమ్ బాయి(55) శనివారం ఉదయం 5 గంటలకు గ్రామ సమీపంలో బహిర్భూమికి వెళ్తున్న క్రమంలో చిరుత పులి దాడి చేయడంతో బిగ్గరగా కేకలు వేసింది. కేకలు విన్న గ్రామస్తులు అక్కడికి చేరుకునేలోపే చిరుత సమీపంలోని అడవిలోకి పారిపోయింది. చిరుత దాడిలో మహిళ ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను బజార్ హత్నూర్ లోని పీహెచ్‌సీకి తరలించి వైద్యం అందిస్తున్నారు. మెరుగైన వైద్యం కోసం ఆమెను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. అటవీ శాఖ నుంచి తక్షణ సాయం కింద రూ.10 వేలు అందజేసినట్లు అధికారులు తెలిపారు.

## మావోయిస్ట్ అగ్రనేత స్వగ్రామంలో దొంగలు హల్ చల్, తుపాకులతో బెదిరించి చోరీ

**హైదరాబాద్ :**మావోయిస్టు అగ్రనేత ముప్పాల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి స్వగ్రామం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీర్ పూర్. ఒకప్పుడు మావోయిస్టులు, ఇప్పుడు పోలీసులు నిత్యం సంచరించే ఆ గ్రామంలో తాజాగా దొంగలు కలకలం సృష్టించారు. తెల్లవారుజామున రెండు బైక్ లపై వచ్చిన నలుగురు వ్యక్తులు హల్చల్ చేశారు. కాసం ఈశ్వరయ్య అనే వ్యక్తి ఇంట్లో చొరబడ్డ దొంగలు... తుపాకులతో బెదిరించారు. నలుగురు గన్నులతో దాడి చేసి నోట్లో గుడ్డలు కుక్కి చోరీకి పాల్పడ్డారని బాధితుడు ఈశ్వరయ్య తెలిపారు. రక్తం గాయాలైన ఈశ్వరయ్య ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు సుమారు 7 తులాలు ఎత్తుకెల్లినట్లు బాధితుడు చెప్పారు. అందరూ నిద్ర మేలుకొని దినచర్యలో నిమగ్నమయ్యే వేళ గన్నులు పెట్టి బెదిరించి దాడి చేసి చోరీ చేయడం సర్వత్రా ఆందోళనకు గురిచేస్తుంది. జరిగిన ఘటనను తలుచుకుని గ్రామీణ ప్రజలు భయాందోళన చెందుతున్నారు.సీసీ ఫుటేజ్ ఆధారంగా విచారణమావోయిస్టు అగ్రనేత స్వగ్రామంలో గన్నులతో సంచరించి చోరీకి పాల్పడడం పోలీసులను సైతం విస్మయానికి గురిచేస్తుంది. ప్రస్తుతం బీర్పూర్ గ్రామం




మండల కేంద్రంగా మారి అక్కడే ఒక పోలీస్ స్టేషన్ ఉండగా రాత్రిపూట పోలీసులు పెట్రోలింగ్ చేసినప్పటికీ తెల్లవారుజామున 5 గంటల 30 నిమిషాలకు చోరీ జరగడం సంచలనంగా మారింది. జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్ సీఐ కృష్ణారెడ్డి బీర్పూర్ గ్రామాన్ని సందర్శించి చోరీ జరిగిన ఈశ్వరయ్య ఇంటిని పరిశీలించారు. గాయాల పాలైన ఈశ్వరయ్యను విచారించి చోరీ జరిగింది వాస్తవమేనని గుర్తించి చోరీకి పాల్పడ్డది ఎవరనేది విచారణ చేపట్టారు.గ్రామంలో ఉన్న సీసీ కెమెరాలో రికార్డ్ అయిన ఫుట్టేజ్ ను పరిశీలించగా అర్ధరాత్రి రెండున్నర గంటల ప్రాంతంలో రెండు బైకులపై నలుగురు సంచరించినట్లు రికార్డు అయింది. అదేవిధంగా తెల్లవారుజామున 5 గంటల 30 నిముషాలకు బైక్ ను నెట్టుకుంటూ ఇద్దరు గ్రామంలోకి వచ్చినట్లు రికార్డు అయింది. వారే ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు భావిస్తూ దర్యాప్తు చేపట్టారు. త్వరలోనే చోరీకి పాల్పడ్డ వారిని పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. గ్రామస్థులు భయపడవద్దని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం కోరారు.

# ట్రెండ్ మార్చిన సైబర్ నేరాగాళ్లు-బిర్యానీ పాస్ట్ ఫుడ్ ఆర్డర్లతో టోకరా

**హైదరాబాద్ :**స్కీమ్ లు, లాటరీలు, బ్యాంకు రుణాల పేరిట మోసాలకు పాల్పడిన సైబర్ నేరగాళ్లు కొత్త తరహాలో మోసగించేందుకు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఫోన్లలో స్థానికులుగా పరిచయం చేసుకుంటూ నమ్మబలుకుతున్నారు. స్థానికంగా ప్రముఖులు, వ్యాపారస్థుల పేర్లు చెప్పి మాటల్లోకి దింపుతున్నారు. ఇటీవల ఆన్లైన్ నగదు బదిలీ కేంద్రాలు, మినీ ఏటీఎంలలో క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులతో నగదు బదిలీ అవుతుండడాన్ని ఆసరాగా చేసుకుని వాటినే టార్గెట్ గా చేస్తున్నారు. ఫుడ్ ఆర్డర్ల పేర ఏకకాలంలో రెస్టారెంట్ల నిర్వాహకులు, మినీ ఏటీఎం నిర్వాహకులకు ఒకరికి తెలియకుండా ఒకరికి ఫోన్లు చేసి టోకరా వేస్తున్నారు. నిమిషాల్లోనే మాయచేసి వేలకు వేలు దండుకుంటున్నారు. బ్యాంకుల సెలవు రోజులనే టార్గెట్ చేసుకుని బురిడీ కొట్టిస్తున్నారు. గోదావరిఖని, పెద్దపల్లిల్లో ఈ తరహా వరుస ఘటనలు చోటు చేసుకున్నాయి.నగదు బదిలీ పేరుతో మోసంగోదావరిఖని మెయిన్ రోడ్డులోని ఒక మినీ ఏటీఎం సెంటర్ నిర్వాహకుడికి ఫోన్ చేసిన సైబర్ నేరస్థుడు తాను మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి ఎండీనని, తనకు పెట్రోల్ బంక్, ఇతర వ్యాపారాలు ఉన్నాయని నమ్మబలికాడు. వరుసగా బ్యాంకులకు సెలవులు ఉన్నాయని, అందువల్ల తనకు డబ్బులు బదిలీ చేయాల్సిన అవసరం ఉందన్నాడు. తన ఉద్యోగి వస్తాడని, కమీషన్ తీసుకుని మిగతా డబ్బులు తన అకౌంట్లోకి పంపాలని సూచించాడు. అదే సమయంలో మినీ ఏటీఎం దగ్గరే ఉన్న మరో పాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానికి ఫోన్ చేసి తనకు కొన్ని పార్సల్స్ అవసరమని, డబ్బులు పక్కనే ఉన్న మినీ ఏటీఎం నుంచి తీసుకోవాలని అతనికి సూచించాడు. పాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకుడు మినీ ఏటీఎం వద్దకు వెళ్లగా ఏటీఎం నిర్వాహకుడు పాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకుడిని చూసి తనకు ఫోన్ చేసిన అసుపత్రి ఎండీ వద్ద పనిచేసే ఉద్యోగిగా భావించాడు. అతడు రావడంతోనే రూ.55 వేల సొమ్మును ఆసుపత్రి ఎండీ చెప్పిన అకౌంట్ కు బదిలీ చేశాడు. ముందున్న వ్యక్తి తనకు పార్శిళ్ల డబ్బులు ఇవ్వమని



ఏటీఎం నిర్వహకున్ని అడగడంతో అవాక్కయ్యాడు. మోసపోయానని గుర్తించి సైబర్ నేరస్థుడు చేసిన ఫోన్ నంబర్ కు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. సైబర్ క్రైమ్ నెం. 1930కు ఫోన్ చేసి పోలీసులు ఫిర్యాదు చేశాడు.ర్యానీ పాయింట్ల పేరుతోపెద్దపల్లిలో ఒక నగదు బదిలీ కేంద్రం నిర్వాహకుడికి ఇదే తరహాలో సైబర్ నేరస్థుడు బురిడీ కొట్టించాడు. తనకు 100 బిర్యానీ ప్యాకెట్లు అవసరమని ఫోన్లో ఆర్డర్ చేశాడు. అడ్వాన్స్ ఇవ్వాలని బిర్యానీ సెంటర్ నిర్వాహకుడు కోరడంతో భూంనగర్లోని మీ సేవ కేంద్రానికి వెళితే రూ.10 వేలు ఇస్తాడని, మిగిలిన సొమ్మును తాను ఫోన్ పే చేస్తానని నమ్మించాడు. అదే సమయంలో ఆన్లైన్ సెంటర్ నిర్వాహకుడికి ఫోన్ చేసిన అగంతకుడు తాను ఒక వ్యక్తి ద్వారా నగదు పంపిస్తున్నానని, ఆన్లైన్లో బదిలీ చేయాలని సూచించాడు. మీ సేవ సెంటర్ నిర్వాహకుడు పని మీద బయటకు వెళుతూ షాపులో పనిచేస్తున్న వ్యక్తికి తన పేరు చెప్పి ఎవరైనా వస్తే నగదు బదిలీ చేయాలని సూచించాడు.బిర్యానీ సెంటర్ నిర్వాహకుడు మీ సేవా కేంద్రానికి వెళ్లి తనకు ఫోన్ చేసిన వ్యక్తికి మరోసారి ఫోన్ చేసి మీ సేవ లో పని చేస్తున్న వ్యక్తికి ఫోన్ ఇచ్చాడు. నేను మీ యజమానితో మాట్లాడాను, నేను చెప్పిన నంబర్లకు డబ్బులు బదిలీ చేయమనడంతో షాపులో పనిచేస్తున్న వ్యక్తి మూడు నెంబర్లకు మొత్తం రూ.55 వేలు బదిలీ చేశాడు. మీ ముందున్న వ్యక్తి నగదు ఇస్తాడు, తీసుకోండని ఫోన్ కట్ చేశాడు. ముందున్న వ్యక్తిని డబ్బులు ఇవ్వమని అడుగగా తాను బిర్యానీ సెంటర్ నిర్వాహకుడినని, తాను డబ్బులు ఇవ్వడం ఏంటి? మీ దగ్గర డబ్బులు తీసుకోమ్మని కస్టమర్ చెబితే వచ్చానని తెలుపడంతో మోస పోయామని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.సెలవు రోజుల్లో రద్దీ ప్రాంతాల్లోసైబర్ నేరస్థులు ప్రజల అవసరాలు, నమ్మకాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. మినీ ఏటీఎంలలో ఆర్థిక లావాదేవీలు ఎక్కువగా సాగుతుండడంతో వాటినే లక్ష్యంగా చేసుకుంటున్నారు. అనుమానం రాకుండా తెలుగులో మాట్లాడుతూ స్థానికంగా పరిచయం ఎక్కువ ఉన్న వ్యాపారులు.. ఆసుపత్రి నిర్వాహకుల పేర్లను వాడుకుంటున్నారు. ముఖ్యంగా బ్యాంకు సెలవు దినాల్లో ఆన్లైన్ నగదు బదిలీ సెంటర్లకు గిరాకీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండడం, రద్దీ సమయాల్లో నిర్వాహకులను ఏమార్చి బురిడీ కొట్టిస్తున్నారు.స్థానిక వ్యాపారుల పేర్లు.. వివరాలతో మోసాలు..సైబర్ నేరస్థులు ఇన్నాళ్లు ఫోన్ నంబర్ల ఆధారంగానే మోసాలకు పాల్పడేవారు. ఇప్పుడు మీసేవా నగదు బదిలీ కేంద్రాలు, ప్రముఖ వ్యాపార సంస్థల వివరాలు గూగుల్ మ్యాప్ లో అందుబాటులో ఉంటాయి. దీని ఆధారంగా ఆన్లైన్లో నిర్వాహకుల పేర్లు, వ్యాపార వివరాలను సైబర్ నేరస్థులు సేకరిస్తున్నారు. వీటి ఆధారంగానే సులువుగా మోసాలకు పాల్పడుతున్నారు. నాలుగు రోజుల క్రితం గోదావరిఖనిలోని పలువురు వ్యాపారులకు ఫోన్లు చేసి తాము మున్సిపల్ కార్పొరేషన్ నుంచి మాట్లాడుతున్నామని, ట్రేడ్ లైసెన్స్ సొమ్ము ఏకకాలం లో తాము చెప్పిన నంబర్లకు ఫోన్ ఫే ద్వారా పంపాలంటూ ఒత్తిడి చేశారు. దీంతో వ్యాపారులు అప్రమత్తం కావడంతో త్రుటిలో మోసం నుంచి బయటపడ్డారు.ప్రమత్తతోనే రక్షణ...సైబర్ నేరాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే మోసపోకుండా రక్షణ పొందే అవకాశం ఉందంటున్నారు పోలీసులు. ఏ చిన్న ఫోన్ కాల్ విషయంలో ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. అనౌన్ కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఇవ్వాలని కోరుతున్నారు.

# అయ్యప్ప భక్తులకు మరో అప్డేట్ - ఏపీ, తెలంగాణ నుంచి శబరిమలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు




**హైదరాబాద్ :**అయ్యప్ప భక్తుల రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లపై మరో ప్రకటన చేసింది. వేర్వేరు స్టేషన్ల నుంచి శబరిమలకు 12 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. ఇందులో కొన్ని సికింద్రాబాద్, కాకినాడ పోర్టు, విజయవాడ, గుంటూరు, నర్సాపూర్ నుంచి నడవనున్నాయి. వీటిలో కొన్ని ఈ నెలలోనే రాకపోకలు ఉండగా... మరికొన్ని రైళ్లు జనవరిలో రాకపోకలు సాగిస్తాయని తాజా ప్రకటనలో పేర్కొంది. సికింద్రాబాద్ - కొల్లాం మధ్య డిసెంబర్ 19,26 తేదీల్లో స్పెష్ ట్రైన్ నడవనుంది. ఇది రాత్రి 8 గంటలకు బయల్దేరి... శనివా రం రాత్రి 1.30 గంటలకు కొల్లాంకు చేరుతుంది. ఇక కొల్లాం నుంచి సికింద్రాబాద్ కు కూడా మరో ట్రైన్ కూడా ఉంటుంది. ఇది ఈనెల 21, 28 తేదీల్లో అందుబాటులో ఉంటుంది.కాకినాడ పోర్టు నుంచి కొల్లాంకు డిసెంబర్ 18, 25 తేదీల్లో స్పెషల్ ట్రైన్ ఉంటుంది. ఇక కొల్లాం నుంచి కాకినాడ పోర్టుకు డిసెంబర్ 20, 27 తేదీల్లో రాకపోకలు సాగిస్తుంది. ఇక విజయవాడ నుంచి కూడా కొల్లాంకు స్పెషల్ ట్రైన్ ఉంటుంది. ఇది డిసెంబర్ 21, 28 తేదీల్లో అందుబాటులో ఉంటుంది. ఇక కొల్లాం నుంచి కాకినాడ పోర్టుకు డిసెంబర్ 23, 30 తేదీల్లో ట్రైన్ బయల్దేరుతుంది.జనవరిలో నడిచే రైళు :సికింద్రాబాద్ - కొల్లాం మధ్య జనవరి 2, 9,16 తేదీల్లో స్పెషల్ ట్రైన్ ఉంటుంది. ఇది రాత్రి 8 గంటలకు బయల్దేరి.. శనివారం రాత్రి 1.30 గంటలకు కొల్లాం చేరుతుంది. ఇక కొల్లాం - సికింద్రాబాద్ మధ్య జనవరి 4, 11,18 తేదీల్లో ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయి. మరోవైపు కాకినాడ టౌన్ నుంచి కొల్లాంకు జనవరి 1, 8 తేదీల్లో స్పెషల్ ట్రైన్స్ నడవనున్నాయి. కొల్లాం నుంచి గుంటూరుకు జనవరి 3, 10 తేదీల్లో ట్రైన్స్ ఉండగా.. మరోవైపు గుంటూరు నుంచి కొల్లాంకు కూడా జనవరి 4,11,18 తేదీల్లో ప్రత్యేక రైళ్లు నడుస్తాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. నర్సాపూర్ నుంచి కొల్లాంకు జనవరి 15, 22 తేదీల్లో ప్రత్యేక రైళ్లు ఉంటాయి. ఇక కొల్లాం నుంచి నర్సాపూర్ కు జనవరి 17, 24 తేదీల్లో స్పెషల్ ట్రైన్స్ ఉంటాయని పేర్కొంది. ఈ ప్రత్యేక రైళ్లల్లో ఏసీ, 2ఏసీ, 3ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్ లు ఉంటాయి.మరికొన్ని ప్రత్యేక రైళ్లురైలు నెం.07065 : హైద రాబాద్ - కొట్టాయం : మంగళవారం మధ్యాహ్నం 12. 00లకు బయలుదేరి బుధవారం సాయంత్రం 4.10 గమస్థానం చేరుకుంటుంది. ఈ రైలు జనవరి 7, 14, 21, 28వ తేదీల్లో అందుబాటులో ఉంది.రైలు నెం.07066 : కొట్టాయం - సికింద్రాబాద్ : బుధవారం సాయంత్రం 6.10లకు బయలుదేరి గురువారం రాత్రి 11.45 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుంది. ఈ రైలు జనవరి 8, 15, 22, 29వ తేదీల్లో అందుబాటులో ఉంది.రైలు నెం.07167 : మౌలాలి- కొట్టాయం : శుక్రవారం మధ్యాహ్నం 2.30 లకు బయలుదేరి శనివారం సాయంత్రం 6.45 గంటలకు గమ్యస్థానికి చేరుకుంటుంది. ఈ రైలు జనవరి 03, 10, 17, 24, 31వ తేదీల్లో అందుబాటులో ఉంది.రైలు నెం. 07168 : కొట్టాయం - సికింద్రాబాద్ : శనివారం రాత్రి 9.45 గంటలకు బయలుదేర సోమవారం తెల్లవారుజామున 01.30 గంటలు గమ్యస్థానానికి చేరుకుంటుంది. ఈ రైలు వచ్చే నెల 04, 11, 18, 25, ఫిబ్రవరి 01వ తేదీల్లో అందుబాటులో ఉంది.రైలు నె.07169 : కాచిగూడ - కొట్టాయం : ఈ రైలు ఆదివారం అర్ధరాత్రి 12.30 గంటలకు బయలుదేరి సోమవారం ఉదయం 8.50 గంటలకు చేరుకుంటుంది. ఈ రైలు వచ్చే ఏడాది 05, 12, 19, 26 తేదీల్లో ఈ స్వరీసులు అందుబాటులో ఉండనుంది.రైలు నెంబర్ 07170 : కొట్టాయం-కాచిగూడ : సోమవారం రాత్రి 8.50 పైవు బయలుదేరి బుధవారం మధ్యాహ్నం 1.00 సమయానికి గమ్య స్తానికి చేరుకుంటుంది.రైలు నెం. 07171 : మౌలాలి - కొల్లం : శనివారం సాయంత్రం 6.45 లకు బయలుదేరి ఆది వారం 10.30 గంటలకు గమ్యానికి చేరుకుంటుంది. ఈ రైలు జనవరిలో 04, 11, 18, 25 అందుబాటులో ఉం టుంది.రైలు నెంబర్ : 07172 : కొల్లం - మౌలాలీ : ఈ రైలు సోమవారం తెల్ల జామున 2.30 బయలుదేరి మరుసటి రోజు మంగళవారం 11.00 గమ్యానికి చేరుకుంటుంది.

# రెండు లక్షల బడ్జెట్‌లో యూత్‌కి నచ్చే స్పోర్ట్స్ బైకులు.. ధర, మైలేజీ, ఫీచర్లు

**హైదరాబాద్ :**భారత్‌లో ఆటోమొబైల్ మార్కెట్ రోజురోజుకు పెరుగుతోంది. అందులో బైకులు ఎక్కువగా అమ్ముడవుతుంటాయి. యూత్‌కు స్పోర్ట్స్ బైకులు అంటే చాలా ఇష్టం. ఇందులోనూ చాలా లక్షలు విలువ చేసే బైక్స్ ఉంటాయి. భారత్‌లో యూత్‌కు ఈ బైక్స్ అంటే ఇష్టం. అయితే మధ్యతరగతివారు ఎక్కువ ధర పెట్టలేరు. రూ.2లక్షల బడ్జెట్‌తో వచ్చే బైకులు ఏమున్నాయో చూద్దాం.. మంచి డిజైన్, మైలేజీతో ఉంటాయి.సుజుకి జిక్సర్ ఎస్ఎఫ్ 250సుజుకి జిక్సర్ ఎస్ఎఫ్ 250ని స్పోర్ట్స్ బైక్‌గా కూడా కొనుగోలు చేసేందుకు అందుబాటులో ఉంది. జపనీస్ టూ వీలర్ కంపెనీ దీనిని రూ. 1.92 లక్షల ఎక్స్ షోరూమ్ ప్రారంభ ధరకు విక్రయిస్తోంది. సుజుకి జిక్సర్ ఎస్ఎఫ్ 250.. 249 హెచ్‌పీ ఆయిల్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజన్‌తో ఉంటుంది. ఇది 26.1 బీహెచ్‌పీ శక్తిని, 22.2 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో ఉంటుంది.హీరో కరిజ్మా ఎక్స్ఎంఆర్ఈ జాబితాలో



హీరో కరిజ్మా బైక్ కూడా ఉంది. ఇటీవలే అప్‌డేట్ వెర్షన్‌లో విడుదలైంది. రూ. 1.79 లక్షల ఎక్స్ షోరూమ్ ప్రారంభ ధరతో కొనేందుకు అందుబాటులో ఉంది. దీనిని 210 సీసీ సింగిల్ సిలిండర్ లిక్విడ్-కూల్డ్ ఇంజన్‌తో విక్రయిస్తోంది. ఇది 25.1 బీహెచ్‌పీ శక్తిని, 20.4 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది అసిస్ట్ క్లచ్‌తో 6 స్పీడ్ గేర్‌బాక్స్‌తో కూడా ఉంటుంది.బజాజ్ పల్సర్ ఆర్ఎస్ 200200 సీసీ సెగ్మెంట్‌లో చౌకైన స్పోర్ట్స్ బైక్ కోసం చూస్తున్నట్లయితే.. పల్సర్ ఆర్ఎస్ 200 మీకు బెటర్ ఆప్షన్. బజాజ్ దీనిని కేవలం రూ. 1.74 లక్షల ప్రారంభ ఎక్స్ షోరూమ్ ధరకు అమ్ముతోంది. ఇందులోని 200 సీసీ సింగిల్ సిలిండర్ లిక్విడ్ కూల్డ్ ఇంజన్ 24.1 బిహెచ్‌పీ పవర్, 18.7 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో వస్తుంది.యమహా ఆర్15 వీ4జపనీస్ ద్విచక్ర వాహన తయారీదారు అయిన ఈ బైక్ భారత్‌లో కూడా తయరు చేస్తారు. దేశీయ మార్కెట్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా విక్రయిస్తున్నారు. ఆర్15 వీ4 ప్రారంభ ఎక్స్ షోరూమ్ ధర రూ. 1.82 లక్షలు, రంగును బట్టి దీని ధర రూ. 1.87 లక్షల వరకు ఉండొచ్చు. 17-అంగుళాల అల్లాయ్ వీల్స్, ఏబీఎస్‌తో వస్తున్న ఈ స్పోర్ట్స్ బైక్‌లో 155 సీసీ సింగిల్-సిలిండర్ లిక్విడ్ ఉంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి వేడుకలను వాడ వాడలా ఘనంగా నిర్వహించాలి

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి**



**గరిడేపల్లి : డిసెంబర్ 15,** :భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ స్థాపించి డిసెంబర్ 25 నాటికి 99 సంవత్సరాలు పూర్తిఅయి వందవ సంవత్సరంలోకి అడుగు పెట్టుచున్న సందర్బంగా, వాడ వాడల సిపిఐ వంద సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు మండలం లోని పార్టీ శ్రేణులను కోరారు. గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో సిపిఐ వంద సంవత్సరాల వేడుకల కర పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ లో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన ఈ వంద సంవత్సరాలలో ప్రజల తరుపున అనేక పోరాటాలను నిర్వహించిందని, దేశం కోసం వేలాది మంది వీరులను త్యాగం చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని ఆయన అన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్ట మొదటిగా డిమాండ్ చేసిన పార్టీ సిపిఐ మాత్రమేనని ఆయన అన్నారు. ఇంతటి ఘన చరిత్ర గలిగిన పార్టీ వంద సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించాల్సిన బాధ్యత మనందరిపై వున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య,కుందూరు వెంకటరెడ్డి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పంగ సైదులు,మెండే లింగరాజు,
వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాళ్ల తిరపయ్య, షేక్ నబిసాహెబ్, పీర్ సాహెబ్,పోకల నర్సింహారావు, గోధుమల ఈశ్వరాచారీ, గోధుమల వెంకటేశ్వర్లు, అచ్చయ్య, పోకల ఆంజనేయులు, సురభి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దత్త జయంతి నవరాత్రి ఉత్సవాల ఊరేగింపు





**సిర్పూర్ టౌన్ డిసెంబర్ 15,** దత్త జయంతి నవరాత్రి ఉత్సవాల ఊరేగింపు సందర్భంగా దత్త జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్న సిర్పూర్(టి) మండల వాసులు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం నుండి దత్త జయంతి నవరాత్రి ఉత్సవాల పల్లకి ఊరే గింపును పాతట్ల కూడా మీ దుగా,షేక్ అహ్మద్ కూడా చేరుకొని పెట్రోల్ పంపు ఏరియా లోని ఎస్టీ కాలనీ చేరుకొని మెయిన్ రోడ్ మీదుగా పల్లకి ఊరేగింపు రైల్వేస్టేషన్ చేరుకొని, అక్కడి నుండి సాయిబాబా టెంపుల్ కు ఊరేగింపుగా వెళ్లి దత్త జయంతి నవరాత్రి ఉత్సవాల వేడుకలను ఘనంగా చేసుకున్న మండల ప్రజలు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 15,** కలెక్టరేట్ ఎదుట గత ఆరు రోజులుగా నిరసన తెలుపుతున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు సంఘీభావంగా దీక్ష శిబిరాన్ని సందర్శించిన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వా యి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించ కపో వడం అన్యాయమని, వెంటనే ఈ విషయంలో చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీతాలతో శ్రమదోపిడికి గురవుతున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సాధక బాధలను అసెంబ్లీలో ప్రస్తా విస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ కొంగ సత్యనారాయణ ఉన్నారు.

## ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ పట్ల కేంద్రం పునరాలోచన చేయాలి

**బీసీ నేత ధనుంజయనాయుడు విజ్ఞప్తి**



**హైదరాబాద్ : డిసెంబర్ 15,** :ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల ఎక్కువ గా నష్టపోయింది బీసీ లేనని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. ఆదివారం నాడు ఆయన హైదరాబాదులోని హిమాయత్ నగర్ లోని బీసీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రమోషన్లలో రిజర్వేషన్ల ద్వారా బీసీ ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని,రాష్ట్ర జనాభాలో బీసీలు 60 శా తం ఉండగా ఉద్యోగులు కేవలం 22 శాతం మాత్రమే ఉన్నారని, గెజిటెడ్ ఉద్యోగాల్లో మరీ తక్కువగా ఉన్నందున పాలనాధికారాల్లో నామ మాత్రంగానే ఉన్నారని ఆయన అన్నారు.
క్రిమిలేయర్ విధానాన్ని కేవలం బీసీలకు మాత్రమే వర్తింప చేస్తున్నారని, తక్షణమే క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని, గత ప్రభుత్వపై ఉద్యోగులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నందువల్ల అది పరోక్షంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంతగానో ఉపయోగపడిందని, ఉద్యోగస్తుల వల్లనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగలిగారని ఆయన గుర్తించాలని, అలాగేరాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో కుల గణన చేపట్టడం పట్ల హర్ష వ్యక్తం చేస్తున్నామని, దేశవ్యాప్తంగా కూడా కుల గణన చేపట్టి దామాషా ప్రకారం ఉద్యోగాల్లోనూ, ఉద్యోగుల రిజర్వేషన్లలోనూ, బడ్జెట్లలోనూ, కాంట్రాక్టర్లలోనూ, చట్టసభల్లోను బీసీలకు తగురీతిలో న్యాయం చేయాలని,ఇటీవల కాలంలో క్షేత్రస్థాయి నుంచి బీసీ ఉద్యమాలు రగులుతున్నాయన్న విషయాలను పాలకులు గుర్తెరగాలని లేదా తగు మూల్యంచెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. గత నెల నవంబర్ 6 నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి కులగణన సర్వే నిర్వహించారని, ఆ నివేదిక ప్రకారం జనాభా ఎంత ఉందో అంతే శాతములో ఆయా కులాల వారికి స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు ప్రకటించి, నిష్పక్షపాతంగా ప్రభుత్వస్థానిక ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు ఎంతో మేలు చేసిన వారు అవుతారని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఖిలావరంగల్ రజక సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ వీర అభిమాని కాండ్రాతి పెద్ద రమేష్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన కార్పొరేటర్



**వరంగల్,:డిసెంబర్ 15,** ఆదివారం ఖిలావరంగల్ పడమం ˘కోటలో రజక సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ వీర అభిమాని కాండ్రాతి పెద్ద రమేష్ మరణ వార్త తెలియగానేకొండ దంపతుల ఆదేశం మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వరంగల్ ఈస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కంటెస్టెడ్ కార్పొరేటర్ బెడద వీరన్న మరియు 37వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని దూడయ యాదవ్,ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ యూనియన్ నాయకులు బైరబోయిన చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరబోయిన కిరణ్,చేరాల శ్రీనివాస్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పులుల సంరక్షణ పేరుతో రైతులను నిర్వాసితులుగా మార్చే కుట్రలను సహించం

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్**

**సిర్పూర్ కాగజ్నగర్,డిసెం బర్ 15,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగ జ్నగర్ మండలంలోని సిపి ఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి కుశన్న రాజన్న అధ్య క్షతన ఏర్పాటు చేసిన మీ డియా సమావేశంలో ము ఖ్యఅతిథిగా పాల్గొన్న సిపి ఎం రాష్ట్ర కమిటీ సభ్య లు బండారు రవి కుమార్,జిల్లా కార్యదర్శి కుశన్న రాజన్న, కోట శ్రీనివాస్,దుర్గం దీన్కర్,జిల్లా కమిటీ సభ్య లు ముంజం శ్రీనివాస్, ముంజం ఆనంద్ కుమార్. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అడవులను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడం కోసం అనేక రకాల పేర్లు చెప్పి అడవి భూములను స్వాధీనం చేసుకోవడం కోసం కుట్ర పన్నుతూ ఆదివాసిలను, ఇతర రైతులను నిర్వాసితులను చేయడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు కుట్ర పన్నుతున్నా యని, దానిలో భాగంగానే కుమురం భీం,ఆసిఫాబాద్ జిల్లాలో పెద్ద పులులుసంచరిస్తు న్నాయని,కాగజ్నగర్ టైగర్ కారిడార్ ఏర్పాటు చేస్తే కేంద్రం నుండి నిధులు వస్తాయనే పేరుతో, ఫారెస్ట్ రాష్ట్ర సిసిఎఫ్ జిల్లాలో పర్యటించి కాగజ్ నగర్ టైగర్ కారిడార్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీని ద్వారా చాలా గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుందని, గ్రామాలు ఖాళీ చేయించి ఈ భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడం కోసమే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే జిల్లాలో పులులు మరియు ఏనుగు దాడిలో ఆరుగురు మరణించారు. ఇప్పటికే పత్తి పంట తీయాల్సిన సమయం దాటిపోతుందని పులుల భయానికి పత్తి తీసే కూలీలు కూడా రాక రైతులు నష్టపోతున్నారని అన్నారు. కావున టైగర్ కారిడార్ ఆలోచన విరమించుకోవాలని, ఇప్పుడు పత్తి పంటకి ఎకరాకి 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని పులి దాడిలో మరణించిన కుటుంబాలకి 25లక్షల నష్ట పరిహారం ఐదు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభు త్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్,జిల్లా కమిటీ సభ్యులు ముంజం శ్రీనివా స్, ముంజం ఆనంద్ కుమార్,నాయకులు ఊట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన న్యాయవాదులు



**జోగులాంబ గద్వాల, అల్లంపూర్: డిసెంబర్ 15** :గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి గద్వాలలో నూతన కోర్టు నిర్మాణం ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే తో కలిసి మాట్లాడి, వినతి పత్రము అందజేయడం జరిగింది. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ కి ఎమ్మెల్యే సమక్షంలో కలవడం జరిగింది. నూతన కోర్టు నిర్మాణం ఏర్పాటు కొరకు స్థలంను కేటాయించాలని కలెక్టర్ కి వినతి పత్రము అందజేశారు. అనంతరం న్యాయవాదులతో కలిసి ఎమ్మెల్యే గారు అనంతపురం శివారులో స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, న్యాయవాదులు . పాల్గొన్నారు.

## వాట్సప్‌లోనూ వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు




**ఢిల్లీ డిసెంబర్ 15,** ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు వస్తువులు విక్రయిస్తున్నారా? నాసిరకం ఉత్పత్తులు అంటగట్టి సేవాలోపానికి పాల్పడ్డారా? అయితే ఇక నుంచి మీ ఇంటి నుంచే వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు. కేంద్ర వినియో గదారుల మంత్రిత్వ శాఖ ఇందు కోసం 'వాట్సప్ చాట్‌బాట్' సేవలను తీసుకొచ్చింది. వాట్సప్ నంబర్ 88000 01915 లో మొదట హాయ్ అని టైప్ చేయాలి. అక్కడి సూచనల ఆధారంగా వివరాలు నమోదు చేస్తే జాతీయ వినియోగదారుల కమిషన్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు నమోద˘వుతుంది. అనంతరం కేసు పరిష్కారం కోసం ఈ వివరాలు ఆయా జిల్లా వినియోగదారుల కమిషన్‌కు పంపుతారు. కేసు పరిష్కారం అయ్యే వరకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తారు. దీంతో పాటు 1800114000 లేదా 1915 నంబర్‌కు కాల్ చేసి సైతం (ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు) ఫిర్యాదు చేయొచ్చు.
ప్రతి రోజూ వేల ఫిర్యాదులు నమోదవుతుండగా, అందులో పరిష్కారమైన కేసులకు సంబంధించిన వివరాలను కేంద్ర వినియోగదారుల మంత్రిత్వశాఖ వెబ్‌సైట్‌లో ఎన్‌సీహెచ్ సక్సెస్ స్టోరీస్' పేరుతో పొందుపరుస్తోంది.

## నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రవీంద్ర కుమార్ ను కలిసిన గుర్రంపోడు మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు



**గుర్రంపోడు:డిసెంబర్ 15** :నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ను ఆదివారం ఆయన నివాసంలో గుర్రంపోడు మండల బీఆర్ఎస్ నూతన అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ గుర్రంపోడు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాగులవంచ తిరుపతి రావుకు శు భాకాంక్షలు తెలియజేసి గుర్రంపోడు మండ లంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, నాగులవంచ నాగేశ్వర రావు,కామళ్ల రాములు,సల్వాది నగేష్,కొండ్రపల్లి గిరి,ముడుపు ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రవీంద్ర కుమార్ ను కలిసిన గుర్రంపోడు మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు



**గుర్రంపోడు:డిసెంబర్ 15** :నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ను ఆదివారం ఆయన నివాసంలో గుర్రంపోడు మండల బీఆర్ఎస్ నూతన అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ గుర్రంపోడు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాగులవంచ తిరుపతి రావుకు శు భాకాంక్షలు తెలియజేసి గుర్రంపోడు మండలంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, నాగులవంచ నాగేశ్వర రావు,కామళ్ల రాములు,సల్వాది నగేష్,కొండ్రపల్లి గిరి,ముడుపు ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు డిమాండ్





**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 15,** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట గత ఆరు రోజులుగా నిరసన తెలుపుతున్న సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులకు సంఘీభావంగా ఆదివారం దీక్షా శిబిరాన్ని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి సంవత్సరం గడిచినా, సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించకపోవడం అన్యా య మని, వెంటనే ఈ విషయంలో చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.
చాలీచాలని జీతా లతో శ్రమ దోపిడీకి గురవుతున్న సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సాధక బాధకాలను అసె ంబ్లీలో ప్ర స్తావిస్తామని తెలిపారు. న్యాయమైన డిమాండ్ల సాధనకై ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

## రైతులపై దాడిని ఖండిస్తూ మోడీ దిష్టిబొమ్మ దహనం కొత్తపల్లి శివకుమార్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి

**సూర్యాపేట : డిసెంబర్ 15,** గిట్టుబాటు ధరకై ఢిల్లీ లో ధర్నాకు బయలు దేరుతున్న రైతులను ఢిల్లీ సరిహద్దుల్లో టియర్ గ్యాస్ ఉపయోగించి దాడులు చేయడాన్ని ఖండి స్తూ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. మోడీ ప్రభుత్వం వచ్చాక రైతులను, కార్మికులను నిర్లక్ష్యం చేస్తూ, చట్టాలను మారుస్తూ



అంబానీ, ఆదానికి అండగా నిలబడుతూ, వ్యవసాయాన్ని కార్పొరేటీ కరణ చేసే దిశగా అడుగులు వేస్తూ రైతు లకు గిట్టుబాటు ధర కల్పించకుండా ఇబ్బం దులకు గురి చేస్తుంటే, దాన్ని వ్యతిరేకిస్తూ మాకు గిట్టుబాటు ధర కావాలని ఢిల్లీలో ధర్నాకు బయలుదేరిన రైతులను శంభు సరిహద్దు వద్ద నిర్ధాక్షిణ్యంగా పోలీసులతో దాడులు చేయించి టీయర్ గ్యాస్ ఉపయోగించి 18 మంది రైతులను గాయాల పాలు చేశారన్నారు. ఇది మోడీ నియంతృత్వానికి నిదర్శనం అని,మోడి నియంతృత్వ విధానాలను ఖండిస్తూ రైతుల డిమాండ్లను నెరవేర్చాలని మోడీని డిమాండ్ చేస్తూ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయ కులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, అరుణోదయం జిల్లా నాయకులు గొడ్డలి నరసన్న, పిఓడబ్ల్యు జిల్లా అధ్య క్షురాలు చంద్రకళ,పార్టీ డివిజన్ నాయకులు ఎస్కే సయ్యద్, పివోడబ్ల్యు సహాయ కార్యదర్శి సం తోషి, నాయకులు పద్మ, రేణుక, పిఓఎల్ నాయకులు రమేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## సాలూరు లో పాటల సందడి...ఆకట్టుకున్న ఘంటసాల ఆరాధనోత్సవాలు

**మన్యం పార్వతీపురం జిల్లా,సాలూరు,డిసెంబర్ 15,** అమరజీవి ఘంటసాల ఆరాధనోత్సవాలను సాలూరు ఎన్జీవో రిక్రియేషన్ క్లబ్ లో కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు...సాలూరుకి పండగ శోభని తలపిస్తున్న ఘంటసాల పాటల పండగలో పాలుపంచుకొన్నందుకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. మరుగునపడిన సంగీత పాఠశాలను ప్రభుత్వంతో మాట్లాడి పూర్వవైభవం వచ్చేందుకు కృషి చేస్తాను అన్నారు. ఆనాడు ఆంగ్లేయులు చేస్తున్న అకృత్యాలను ఘంటసాల తూటాలు వంటి మాటలతో, పాటలతో ప్రజలను చైత్యవంతులను చేశారు.

# పట్టుబట్ట సాధించా

**కొవ్వూరు రైల్వే లైన్ కొరకు నిధులు మంజూరు**

**విలేకరుల సమావేశంలో రైల్వే సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం**



**భద్రాద్రి కొత్తగూడెం :** కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైన్ నిర్మాణానికి లైన్ క్లియర్ అయిందని అందుకుగాను రూ.2 155 కోట్ల నిధులను విడుదల చేసినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడం హర ణీయమని రైల్వే సాధన కమిటీ ఛైర్మన్ కొద మసింహం పాండురంగాచార్యులు అన్నారు. ఆది వారం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1984 ఏడాది నుంచి తాను పోరాటం చేస్తున్నానని రాజమండ్రి వరకు పాదయాత్ర నిర్వహించానని పోలీసు కేసులు ఎదుర్కొన్నానని జైలుకు కూడా వెళ్లానని ఎట్టకేలకు తన కల సాకార మైందని భావోద్వేగంతో ప్రకటించారు. ఈ రైలు నిర్మాణం పూర్తయితే వైజాగ్ నుంచి హైదరాబాద్కు మధ్య 150కిలోమీటర్ల దూరం తగ్గుతుందని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల గుండా అనేక కొత్త స్టేషన్లు ఏర్పడతాయని. తద్వారా ప్రయాణికులకు ఎక్కువ సౌకర్యంగా ఉంటుందని వివరించారు. స్థానికులు పంట ఉత్పత్తులను ఎక్కువ ధర లభించే ప్రాంతాలకు తరలించి ఆర్థికంగా లాభాలను పొందవచ్చని పేర్కొన్నారు. మూడేళ్లలో పనులు పూర్తి కావచ్చని, కొత్తగూడెం రైల్వే స్టేషన్ జంక్షన్ ఏర్పడుతుందని, తద్వారా పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. 2014 ఏడాదిలోనే అప్పటి ప్రభుత్వం ఎల్లో బుక్లో ఈ అంశాన్ని చేర్చిందని కాల క్రమేణా కొంత నిర్లక్ష్యం జరిగినా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎంపీ పురంధరేశ్వరి, తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఈ రైల్వే లైన్కు క్లియరెన్స్ లభించిందని త్వరలోనే టెండర్లు ఖరారు కానున్నట్లు తెలిపారు. ఈ పోరాటంలో అఖిలపక్షాలు కుల మత ప్రాంతాలకు అతీతంగా అన్ని రాజకీయ పా ర్టీలు మీడియా ఎంతగానో సహకరించిందని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జమాతె ఇస్లామి హింద్ నాయకులు అబ్దుల్ భాసిత్. పాదయాత్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రేషన్ షాపు లో బియ్యం ఇచ్చే గడువు పెంచాలి మాదిగ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు

**దేపంగి వెంకటరమణ**



**అశ్వాపురం/ పినపాక :**ఆశ్వాపురం: మండల పరిధిలో గల రేషన్ కార్డుల ద్వారా చౌక దుకాణం లో ఇచ్చే బియ్యం గడువును పెంచాలని మాదిగ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు దేపంగి వెంకటరమణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ బియ్యం 1నుండి 15 తారీఖు వరకు ఇస్తున్నామని డీలర్స్ చెపుతున్నారు కానీ వాస్తవంగా ఈ పదిహేను రోజుల్లో సోమ వారాలు మీటింగులు పేరుతో వారం రోజులు ఇవ్వటం లేదని దాని వలన లబ్ధి దారులకు బియ్యం అందక నాన ఇబ్బందులు పడుతు న్నారని, కావున బియ్యం ఇచ్చే గడువు పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా చౌక దుకాణం లో వచ్చే సన్న బియ్యాన్ని ప్రజలకు ఇవ్వకుండా బ్లాక్ లో అమ్ముకుంటున్నారని, అటువంటి వారిపై సంబధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు ఎప్పటికీ అప్పుడు స్టాక్ రిజిస్ట్రేషన్ తనిఖీ చేసి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు అందవలసిన బియ్యం సక్రమంగా అందేలా చూడాలి అని కోరారుపినపాక మండలంలో రేషన్ షాపుల్లో బియ్యం నెలాఖరులోపు ఇవ్వాలిపినపాక మండలంలో రేషన్ షాప్ డీలర్లు సకాలంలో రేషన్ షాపులు తీయకుండా ఇబ్బందుల గురిచేస్తున్నారని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. డీలర్లు సమయపాలన పాటించకుండా తమ ఇష్టం వచ్చినప్పుడు దుకాణాలను తెరుస్తున్నారు తప్ప లబ్ధిదారులకు బియ్యం సక్రమంగా పంపిణీ చేయడం లేదని అధికారులకు ఫిర్యాదు చేయనున్నారు.

## మేళబాయి తాండ లో ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్ నగర్ డిసెంబర్15:** ఫరూఖ్ నగర్ మండలం మేళబాయి తాండాలో శ్రీ ఆంజనేయ స్వామి నూతన దేవాలయం మరియు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఆంజనేయ స్వామి కృపాకటాక్షాలు షాద్ నగర్ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కోరారు.భవిష్యత్తులో రామరాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు.కలిసి కట్టుగా ఆలయ నిర్మాణం కోసం కృషిచేసిన గ్రామస్థులకు, కమిటీ సభ్యులకు విష్ణువర్ధన్ రెడ్డి అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోహన్ సింగ్, అత్తాపురం మహేందర్ రెడ్డి, మిద్దె గణేష్, కరెడ్ల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం సంపాదించుకుంది బానిస సంఖ్యల కింద బ్రతకడానికి కాదు

**రాష్ట్ర అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్**




**:-మరిపెడ :**బ్లూ ఇండియా పార్టీ డోర్నకల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం మరిపెడ బంగ్లా భార్గవ ఫంక్షనల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి బ్లూ ఇండియా పార్టీ వ్యవస్థాపకులు బొంగు ప్రసాద్ గౌడ్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సంపాదించుకుంది బానిస సంఖ్యల కింద బ్రతకడానికి కాదు,స్వేచ్ఛగా బ్రతకడం కోసం. గత ప్రభుత్వం చేపట్టిన నియంత పాలనను,ఇప్పుడు ఏర్పడిన కొత్త ప్రభుత్వంలో కూడా అదే ఆచరణ కొనసాగుతుంది. మన బ్లూ ఇండియా పార్టీ అనేది కొత్త సిద్ధాంతాన్ని తీసుకురాబోతుంది. స్వేచ్ఛతో కూడిన జీవితాన్ని కల్పించబోతుంది.కాబట్టి రాజకీయ పార్టీ అంటే ప్రజలను వాళ్ళ కన సైగలలో నడిపించుకుంటూ ప్రజల జీవితాలతో ఆడుకోవాలని చూసే పార్టీ కాదు.ప్రజల భవిష్యత్తు కోసం రేపటి తరానికి పునాది వేయాలని సంకల్పంతో ముందుకు వస్తుంది మన బ్లూ ఇండియా పార్టీ.కాబట్టి ప్రతి ఒక్కరు బ్లూ ఇండియా పార్టీకి సపోర్ట్ చేసి రేపటి తరంలో రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలలో బ్లూ ఇండియా పార్టీకి సపోర్ట్ చేయాలని కోరుచున్నానని బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఇన్చార్జి బానోత్ లింగన్న నాయక్,మహబూబాబాద్ జిల్లా పార్టీ నాయకులు లూనావత్ బాలునాయక్,పార్టీ ఉపాధ్యక్షులు అమినుదిన్,పార్టీ ప్రధాన కార్యదర్శి కంమిట భూపాల్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మధు భూంపల్లి ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థి అమూల్యకు వైద్యసాకారం

**వైద్యం కోసం నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించిన మంత్రి సీతక్క, ఈమె తనయుడు ధనసరి సూర్య మానవత్వం చాటుకున్న పినపాక మండల కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి**

**పినపాక :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పెంటన్నగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి గుమాసు అమూల్య ఇటీవలే తీవ్ర అనారోగ్యానికి గురైంది. పాల్వంచ లోని నవభార గురుకుల విద్యాలయంలో అమూల్య 9వ తరగతి విద్య అభ్యర్థిస్తుంది. వాలీబాల్ ప్లేయర్ అయిన విద్యార్థి అమూల్య ఇటీవలే జరిగిన సీఎం కప్ ఆటల పోటీల్లో పాల్గొంది. అమూల్య జట్టు మండల స్థాయి వాలీబాల్ పోటిల్లో విజయం సాధించి ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంది. అనంతరం తిరిగి తమ గురుకుల పాఠశాలకు వచ్చాక తీవ్ర జ్వరం, జలుబుతో అస్వస్థతకు గురైంది. మూడు రోజుల క్రితం గురుకుల బాధ్యులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన భద్రాచలంలోని కిమ్స్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. ప్లేట్లెట్స్ బాగా పడిపోయి, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ ఎక్కువ ఉండటంతో మూడు రోజుల చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి విషమించింది. ఆర్థిక దుస్థితిలో ఉన్న అమూల్య కుటుంబానికి ఈ ఆసుపత్రిలో కూడా రూ. 45 వేల వరకు వైద్య ఖర్చులు కాగా మొత్తం కట్టారు. కాగా భద్రాచలం కిమ్స్ ఆసుపత్రి వైద్యులు శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులకు సూచన చేస్తూ అమూల్యను హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి



తరలించాలని చెప్పారు. దింతో చేసేది లేక బిడ్డను బతికించుకోవడం కోసం ఆదివారం తెల్లవారుజామున నిమ్స్ ఆసుపత్రికి చేరుకున్నారు. అయితే నిమ్స్ లో వైద్యం కోసం బెడ్స్ ఖాళీ లేవని ఆసుపత్రి బాధ్యులు తిరస్కరించారు. దీంతో కుటుంబ సభ్యులు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. బిడ్డను కాపాడుకునే తపన ఆందోళనలో సమీపంలో ఉన్న ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆ ఆసుపత్రిలో అమూల్యను ఐ సి యు లో ఉంచి వైద్యం ప్రారంభించారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రానికే రూ. 50 వేల వరకు బిల్లు వేశారు. ఈ పరిణామంతో అమూల్య తండ్రి సన్నకారు రైతు అయిన వెంకటేశ్వర్లు వెంట తీసుకెళ్లిన డబ్బులు మొత్తం కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ రోజుల్లో ప్రవేట్ ఆసుపత్రుల్లో మానవత్వం, మనిషి పట్ల కనికరం మచ్చుకైనా కనిపించడం లేదు. చేతుల్లో చిల్లి గవ్వ లేక తండ్రి వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు హైదరాబాద్ లో ఒక్కరోజు గడవకముందే నానా అవస్థలు ఎదుర్కొన్నారు. బీదవాళ్లకు పెద్ద జబ్బులు వస్తే ఇక మరణమే శరణ్యంగా భావించారు. చేతుల్లో డబ్బులు లేక ఆ ప్రైవేట్ ఆస్పత్రిలో గంట గంటకు మందులు, వివిధ పరీక్షల పేర బిల్లులు కట్టలేక దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. ఈ దశలో మంత్రి సీతక్క, ఈమె తనయుడు ధనసరి సూర్య దృష్టికి ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి సీతక్క, సూర్య నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించేందుకు చర్యలు తీసుకుని సహకరించారు. దీంతో అమూల్య కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రి నుంచి ఆమె ను శనివారం రాత్రికి రాత్రి నిమ్స్ కు తరలించారు. మంత్రి కలగజేసుకుంటే గాని నిమ్స్ ఆసుపత్రిలో బెడ్ , వైద్యం అందలేదు. నిమ్స్ కు తరలించే విషయంలో రవీందర్ రెడ్డి కూడా చాలా సహకరించారు.

స్వయంగా ఆసుప త్రికి వెళ్లి అక్కడ వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స కోసం రవీందర్ రెడ్డి కృషి చేసి బాధిత కుటుంబానికి తానున్నానని ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. స్వయంగా అమూల్య దగ్గరికి వెళ్లి పరామర్శించి, చికిత్స ఎలా అందిస్తున్నారో వైద్యులతో మాట్లాడి తెలుకున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో వున్న వెంకటేశ్వర్లు కుటుంబానికి రవీందర్ రెడ్డి అందించిన భరోసా, సహకారంతో ఆ కుటుంబానికి స్వాంతాన అభించింది.

# స్థానిక సమరానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

## వాడవాడలా శతాబ్ది సంబురాలు జరుపుకుందాం

**పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ వేగవంతం చేయాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**




**మణుగూరు :** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మణుగూరు సీపీఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు, సహాయ కార్యదర్శుల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ఇతర పార్టీలతో కలిసి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తామని, అవసరమైతే ఒంటరిగా పోటీచేసేందుకు కూడా సిద్ధంగా వుండాలన్నరు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ఉద్యమాలవైపుకు



నడిపించాలన్నారు. పాలకులు ఇచ్చిన హామీల అమలుకోసం ఉద్యమించాలని, సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేవిధంగా పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలన్నారు. డిసెంబర్ 26నాటికి సీపీఐ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వాడవాడలా శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించి సీపీఐ పోరాట చరిత్ర, త్యాగాలను ప్రజలకు వివరించాలని, గ్రామలతోపాటు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో భారీ బహిరంగ సభలు నిర్వహణకు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణ లక్ష్యానికి చేరువలో గున్నామని, మిగిలిన సభ్యత్వం పూర్తి చేయాలని కోరారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ.కమ్యూనిస్టు పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తితున్నారని అందుకే అగుణంగా ప్రజా ఉద్యమాలు మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతంలోకి అడుగిడుతున్న వేళ పార్టీ నిర్మాణం పై దృష్టిసా రించాలని కోరారు. బలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణమే అమరులకు మనమిచ్చే నివాళి అని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైన గ్రామ స్థాయి నుంచి ప్రజా ఆందోళనలు ఉద్యమాలు చేపట్టాలన్నారు. వ్యవసాయ రంగం కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అప్పుడే పార్టీకి ఆదరణ పెరు గుతుందన్నారు. పార్టీ శతజయంతి ప్రారంభ సభ ఈనెల 30న నల్లగొండలో జరుగుతుందని జాతీయ స్థాయి ముగింపు సభ 2025 డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగుతుందని ఈ సందర్భంగా రెండు లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి ముందు ఇటీవల మృతిచెందిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు, వివిధ స్థాయిల్లో పనిచేసి మృతిచెందిన వారికి నివాళు లర్పించారు. చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి సలీం, కె సారయ్య, మున్నా లక్ష్మికుమారి, కమటం వెంకటేశ్వరరావు, రేసు ఎల్లయ్య, సలిగంటి శ్రీనివాస్, దేవరకొండ శంకర్, మండలాలు, పట్టణాల కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామి ఆలయంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**షాద్ నగర్ డిసెంబర్15:**చౌదరిగూడ మం డల కేంద్రంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ఆది వారం శ్రీ ఉమామహేశ్వర స్వా మి కళ్యాణోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ కార్య క్రమ ంలో మాజీ ఎమ్మెల్యే అంజ య్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శుక్లపక్షమి పౌర్ణమి రోజునశ్రీ ఉమామహేశ్వరుని ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయని, ఎవరైతే తమ విశ్వదేవాన్ని కొలుస్తారో వారికి మనశ్శాంతి, ప్రశాంతత ఉంటుందని అభిప్రాయపడ్డారు. నేటితరం యువత హిందూ సంస్కృతి సంప్రదాయాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవడంతో పాటు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు వంకాయల నారాయణ రెడ్డి, హాఫీజ్, ఎం.ఎస్. నటరాజన్, లక్ష్మణ్ నాయక్, శ్రీధర్ రెడ్డి, నర్సింగరావు, జబ్బార్, రాజు నాయక్, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుని జన్మదిన వేడుకలు



**మద్దూరు, ( డిసెంబర్ 15 ) :** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ఆశన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన దామరగిద్ద మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి సురేందర్ రెడ్డి చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి విచ్చేసిన మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి రెడ్డి, భగవంతు, నరేష్ రెడ్డి, సాయిలు, సత్యనారాయణ, లక్ష్మప్ప, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు, ఇంటి స్థలం కోల్పోయిన బాధితులకు డబల్ బెడ్రూమ్ ఇల్లు కేటాయించి ఆదుకోవాలి

**భద్రాచలం:15.డిసెంబర్.2024 :**భద్రాచలం గ్రామపంచాయతీ కి ఇంటి పన్ను చెల్లిస్తు సొంత ఇల్లు కోల్పోయిన మాకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వండి అంటూ ఆదివారంస్థానిక రాజీవ్ నగర్ వాసులు డబుల్ బెడ్రూం ఇండ్ల ముందు వంట వార్పు కార్యక్రమం చేస్తు మా ఇల్లు మాకు ఇవ్వాలని ప్రభుత్వాన్నీ వేడుకున్నారు. భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం వెనుక రాజీవ్ కాలనీ,(మనుబోతుల చెరువు) ప్రాంతంలో గత ఇరవై సంవత్సరాల నుంచి నివసిస్తున్న 16 కుటుంబాల ఇల్లు, ఇంటి స్థలాన్ని ప్రభుత్వ అధికారులు బలవంతంగా ఖాళీ చేయించి డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించడం జరిగిందని నిర్మాణం జరిగిన తర్వాత మీ అందరికీ ఈ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని అప్పటి తహశీల్దార్ శ్రీనివాస్ హామి ఇచ్చారని, కానీ ఇప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాకు కాకుండా ఇతరులకు ఈ డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించి మాకు నిలువ నిడలేకు చేశారని బాధితులు ఆవేద వ్యక్తం చేశారు. ఇల్లు, ఇంటి స్థలం కోల్పోయిన బాధితుల మైన మాకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటా యించాలని నిరుపేదలమైన మా కుటుంబాలను ఆదుకో వాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఇల్లు కోల్పోయిన మేము అనేక సంవత్సరాలుగా అద్దెలు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. మేము అనేకసార్లు ప్రభుత్వ కార్యాలయాలలో దరఖాస్తులు చేసుకున్నమని, ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు అనేకసార్లు మాకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీలు ఇచ్చి మోసం చేశారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రజా ప్రభుత్వ నాయకులు స్పందించి మాకు ఇస్తానన్న డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని లేనిపక్షంలో ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థలం ఇల్లు కోల్పోయిన బాధితులు బంటు రామకృష్ణ, తోట కళావతి, ఎస్ కే ఇమాంబి, షేక్ అలీమా, బాసిపోయిన సావిత్రి, తిరువీధుల లక్ష్మి, కొత్తపల్లి సావిత్రి, గొల్ల వెంకటలక్ష్మి, వెట్టి చిలకమ్మా, గోల వీరమ్మ, గంజి గంగమ్మ, ఎల్లబోయిన నాగమణి, ఆనంగి రమణ, రాణి, సామాజిక ప్రజా ఉద్యమ నాయకులు అలవాల రాజా పెరియార్ మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మాదిగ మహిళా సమైఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొ ప్పుల నాగమణి, గంజి శ్రీను, గోల లక్ష్మణరావు, శంకర్, చిట్టెమ్మ, శంకర్ తదితర స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కీర్తి శేషులు టీక్యా నాయక్ జ్ఞాపకార్థంగా వెంకన్నగూడ తండాలో వాటర్ ప్లాంట్**
**ఆనంద్ నాయక్ సొంత నిధులతో తండాలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు**
**డాక్టర్ ఆనంద్ నాయక్ ను అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




**,షాద్ నగర్ డిసెంబర్15:**రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని వెంకన్నగూడ తండ గ్రామపంచాయతీలో కీర్తి శేషులు టీక్యా నాయక్ జ్ఞాపకర్థంగా డాక్టర్ ఆనంద్ నాయక్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ను ఆదివారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. డాక్టర్ ఆనంద్ నాయక్ గ్రామ ప్రజల కోసం తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు.గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు బాల్ రాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబర్ ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోర్ర రవి నాయక్, సురేష్, తండా నాయకులు. పాత్లావత్ సక్రూ నాయక్, సభావట్ భరత్ నాయక్, పాత్లావత్ సేవ్య నాయక్, పి. శ్రీను నాయక్, తదితరులు తండా వాసులు పాల్గొన్నారు.

# పడమటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న, బి కే ఆర్, చైర్మన్, జి బాలకృష్ణారెడ్డి



**నారాయణపేట జిల్లా :**మక్తల్: శ్రీ శ్రీ శ్రీ పడమటి ఆంజనేయస్వామి వారి జాతర మహోత్సవం సంధర్భంగా స్వామివారిని దర్శించుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులూ ఫౌండేషన్ చైర్మన్‌లి బాలక్రిష్ణ రెడ్డి జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, శుభోదయ రాములు, జగన్మోహన్ రెడ్డి, జి.సాయిరెడ్డి,శుభోదయరాములు,
పసుల రంజిత్ రెడ్డి లిచందాపూర్ రాములు సాయి ఫైనాన్స్ శ్రీనివాస్ బిల్డర్ తాయప్ప మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, పాల్గొనడం జరిగింది

# కడపలో జరిగే ముస్లిం మైనార్టీ సోదరుల భారీ బహిరంగ సభకు తరలి వెళుతున్న ముస్లిం సోదరులు



**కళ్యాణదుర్గం :**కళ్యాణదుర్గం కంబదూరు మండల కేంద్రం నుండి కడప లో జరిగే ముస్లిం మైనార్టీ సోదరుల భారీ బహిరంగ సభకు తరలి వెళ్తున్న కంబదూరు ముస్లిం మైనార్టీ సోదరులు భారీగా తరలి వెళ్లారు.కడపలో జరిగే జామియాత్-ఉల్-మా-ఏ-హింద్-ముస్లిం మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు సయ్యద్ హర్షద్ మదని సాహెబ్ దామత్ బర కాతుహు వీరి అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు కంబదూరు ముస్లిం మైనార్టీ పెద్దలు యూసుఫ్ మౌలానా. అల్లా బకాష్. రఫీ. భాష. నజీర్. జెబి ఉల్లా తదితర ముస్లిం సోదరులు తెలిపారు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

**పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్:** జిల్లా కేంద్రంలోతెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. నిర్మల్ జిల్లా కేంద్రంలోని దీక్ష, వశిష్ఠ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఆదివారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 8,080 మంది అభ్యర్థులకు గాను, 4,146 మంది హాజరు కాగా, 3,934 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకు న్నామని కలెక్టర్ వెల్లడించారు.ఈ పరిశీలనలో రీజినల్ కోఆర్డినేటర్ పీజీ రెడ్డి, పర్యవేక్షణ అధి కారులు శ్రీనివాస్, గోపాల్, రవికుమార్, తాహసిల్దార్లు రాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ టీచర్ బోస్లే గంగాధర్ గారి అరుదైన సేవా స్ఫూర్తి



**నిర్మల్ జిల్లా :** భైంసా పట్టణంలో అత్యవసర పరిస్థితిలో అత్యంత అరుదైన ఏ-నెగెటివ్ రక్తాన్ని దానం చేసి మానవత్వానికి ప్రతీకగా నిలిచిన గవర్నమెంట్ టీచర్ బోస్లే గంగాధర్, అందరికీ ఆదర్శంగా నిలిచారు. అర్థో సర్జరీ జరుగుతున్న సమ యంలో రక్త అవసరం ఏర్పడగా, బాధిత కుటుంబ సభ్యులు మరియు వైద్యులు ఆయూబ్ అహ్మద్ గారిని సంప్రదించారు. ఆయూబ్ అహ్మద్, వెంటనే స్పందించి, బోస్లే గంగాధర్ గారికి సమాచారం అందించారు. తమ రక్త గ్రూపు ఏ-నెగెటివ్ కావడం వల్ల, గంగాధర్, కేవలం ఐదు నిమిషాల్లో స్పందించి, జీవన్ దాన్ రక్త నిధికి చేరుకొని తన అమూల్యమైన రక్తాన్ని దానం చేశారు. ఏ-నెగెటివ్ రక్తం యొక్క ప్రాధాన్యత ఏ-నెగెటివ్ రక్త గ్రూప్ చాలా అరుదుగా లభిస్తుంది. ఈ రక్త గ్రూపు కలిగిన డోనర్లు కూడా చాలామంది ఉండరు. అలాంటి పరిస్థితుల్లో గంగాధర్, చూపించిన చాకచక్యం, సేవా భావం సమాజానికి ఆదర్శంగా నిలిచింది. రక్తదానం యొక్క ప్రాధాన్యత రక్తదానం ద్వారా మూడు ప్రాణాలను కాపాడవచ్చు. 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ప్రతి వ్యక్తి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటవచ్చు. ఈ సంఘటన ద్వారా బోస్లే గంగాధర్, చూపించిన సమాజానికి ఆదర్శంగా నిలిచింది.

# ఆత్మీయ సత్కారం భైంసా రూరల్ ఎస్ఐ మాలిక్ సార్‌కు ఘన సన్మానం



**నిర్మల్ జిల్లా :**భైంసా మండల రూరల్ ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మాలిక్ సర్ గారికి ఘనంగా ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో హమారా సహారా యూత్ ప్రెసిడెంట్ అయూబ్ అహ్మద్, ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్, భైంసా టౌన్ ప్రెసిడెంట్ కషిఫ్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో మాలిక్ సర్‌కు శాలువా, పుష్పగుచ్ఛం, గౌరవ గుర్తు అందజేయడం జరిగింది. అనంతరం మాట్లాడిన వాడేకర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, “మాలిక్ సార్ వంటి సమర్థ నాయకత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు రక్షణతో పాటు ప్రజలతో మమేకం అయ్యే విధంగా పోలీస్ సేవలు అందించేందుకు దోహదపడుతుంది” అని అన్నారు. హమారా సహారా యూత్ ప్రెసిడెంట్ అయూబ్ అహ్మద్ మాట్లాడుతూ, “సమాజంలో చైతన్యం తీసుకురావడంలో పోలీస్ శాఖ పాత్ర ఎంతో ప్రధానమైంది” అని పేర్కొన్నారు.మాలిక్ సార్ తన ప్రసంగంలో, “భైంసా గ్రామీణ ప్రాంతంలో శాంతి భద్రతలు మెరుగుపరచడమే తన ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నానని, ప్రజలతో కలిసికట్టుగా పనిచేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని” అన్నారు. ఈ సందర్భంగా ఆయన అందరి సహకారం కోరారు.

# బోరంపల్లి లో జోరుగా టిడిపి సభ్యత్వం నమోదు

**1000 మంది సభ్యత్వం పూర్తి**
**బోరంపల్లి గ్రామ చరిత్రలో ఇదే మొదటి సారి**



**కళ్యాణదుర్గం :**కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామంలో టిడిపి సభ్యత్వం తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. గత గ్రామ చరిత్రలో 200 నుండి 300 మించి సభ్యత్వాలు తీసుకున్నవారు కాదు,ప్రస్తుతం మన శాసన సభ్యులు శ్రీ అమిలినేని సురేంద్ర బాబు నాయకత్వం నచ్చి పార్టీ లో పని చేయడానికి ఆసక్తి చూపుతూ.. సభ్యత్వాలు తీసుకుంటున్నారు. గ్రామ టిడిపి సీనియర్ నాయకులు మారెప్ప, మల్లికార్జున, చాకలి వెంకటేశులు శర్మస్, రంగారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, గంగిరెడ్డి, ఎర్రిస్వామి, తిమ్మప్ప శంకర్ తదితరులు ఈ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మల్లీశ్వరి కుటుంబానికి అండగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

**బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయం**



**కళ్యాణదుర్గం :**మల్లీశ్వరి కుటుంబానికి అండగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ నిలిచారు వివరా ల్లోకెళ్తే... బ్రహ్మస ముద్రం మండలం పిల్లలపల్లి గ్రామా నికి చెందిన బోయ మల్లీశ్వరి భర్త బోయ రమేష్ 4నెలల క్రితం గుండె పోటుతో మరణించారు.భర్త మరణం తర్వాత కుటుంబ భాద్యతలు మల్లీశ్వరి మోస్తున్నది ఈమెకు 5మంది సంతానం నలుగురు ఆడపిల్లలు ఒక బాలుడు ఉన్నారు.మల్లీశ్వరి కుటుంబ పోషణ కోసం పొదుపు మహిళా సంఘంలోఅప్పుతీసుకున్నది.అప్పు తీర్చడానికి పిల్లలను కాలేజ్,పాఠశాలకు పంపించకుండా రోజు దినసరి కూలి పనులకు తీసుకెళ్తున్నది. పిల్లలపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులుఅశోక్,నరసింహారెడ్డి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన బద్దేనాయక్ ఉపాధ్యాయులు,ట్రస్ట్ సభ్యులతో పిల్లపల్లి గ్రామానికి వెళ్ళి 5నెలలకు సరిపడ అప్పు తీర్చడానికి 20,000/- అందించి, రేపటి నుండి పిల్లలను బడికి పంపించాలని మల్లీశ్వరికోరడమైనది.కార్యక్రమంలో: ట్రస్ట్ కార్యదర్శి హరీష్,సభ్యులు తిప్పేస్వామి,ఉపాధ్యాయులు అశోక్,నరసింహారెడ్డి పాల్గొన్నారు

# అబ్బాయి పాలెం లో పర్మెంటు డ్రైనేజీని నిర్మించాలి సంపూర్ణమైన వీధిలైట్లు ఏర్పాటు చేయాలి


**ఇంటింటి సర్వేలో సిపిఐ(ఎం) డిమాండ్**




**:-మరిపెడ :**మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో పేర్కపోయిన పలు గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ(ఎం) గ్రామపంచాయతీ అధికారులను కోరింది. ఆదివారం సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సర్వే బృందం సభ్యులు మాల గూడెం, పాత బజారు, ఎస్సీ కాలనీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గుర్తించారు. గ్రామానికి ఐమాక్స్ లైటింగ్ వచ్చిన తర్వాత పలు కాలని, తండాలలో సందు బజార్లలో ఉన్న వీధిలైట్లను గత కొన్ని నెలల నుండి వీధిలైట్లు పెట్టకుండా దాటి వేస్తున్నారని బృందం సభ్యులు దృష్టికి పలు కాలనీవాసులు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో 4,5 వార్డులలో సరైన డ్రైనేజీ లేకపోవడంతో ఇండ్లలో ఉన్న నీరు బయటకు వచ్చి రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయని తెలిపారు. ఈ వార్డులలో పర్మనెంట్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని పలు తండాలకు చెందిన గిరిజనులు తెలిపారు. 500 రూపాయల గ్యాస్ సబ్సిడీల కోసం దం ఖాస్తు చేసిన నేటికీ సబ్సిడీ తమ అకౌంట్ లో పడటం లేదని ఆవేదన చెందారు. వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఆసరా పింఛన్లు కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే పింఛన్ ఇవ్వాలని వారు కోరారు. గ్రామంలో మంచినీటి బావిలో అల్లం బీ సింగ్ పౌడర్ క్లోరిన్ బిల్లలు వేయాలని కోరారు . ఈ సర్వే కార్యక్రమంలో సిపిఐ (ఎం) మం డల నాయకులు జిన్నా లచ్చయ్య, గ్రామశాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, నాయకులు నంది పాటి వెంకన్న, ఎర్ర వెంకన్న, జిన్న మాధవి, సుజాత, స్థానికులు అనపర్తి ఉపేందర్, జిన్నా ఉపే ంద్ర సోమయ్య , తీగల శ్రీను,ఎల్లమ్మ, లలిత, బిక్షం, నందిపాటి కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు

# మీరేనా! మేము ఆడించగలం

## చిన్నారినీ ఎత్తుకొని ఆడిస్తున్న టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్


**మహబూబాబాద్ :-** మహబూ బాబాద్ పట్టణ కేంద్రంలోని గ్రూప్ 2 పరీక్షలు జరుగు తున్న సందర్భంగా తక్షశిల సెంటర్లో ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకున్నది. గ్రూప్ 2 పరీక్ష రాసే ఒక మహిళ తన చిన్నారిని పరీక్ష హాల్లోకి తీసుకువెళ్లడానికి వీలు లేకపో వడంతో మేమున్నామంటూ అక్కడే డ్యూటీలో ఉన్న టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, తన సిబ్బంది కలిసి ఆ పాపను తమ చేతుల్లోకి తీసుకున్నారు.అనంతరం పాప తల్లి నిర్భయంగా గ్రూప్ 2 పరీక్ష రాయడానికి వెళ్ళింది. ఆ మాతృమూర్తి పరీక్ష రాసి వచ్చేంతవరకు ఈ పాపను మహిళా పోలీసులు, సీఐ పెండ్యాల దేవేందర్ ఆడించారు. ఈ సంఘటన చూసి అక్కడున్న ప్రజలు టౌన్ పోలీసులను అభినందించారు.

# అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలి భక్తిశ్రద్ధలతో చేసే స్వాముల దీక్షలు ఫలించాలి

**లేమామిడిలో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ**
**పడిపూజ లో పాల్గొని పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకుడు వై రవీందర్ యాదవ్**



**షాద్ నగర్ డిసెంబర్ 15:**రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం లేమామిడి గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన రాఘవేంద్ర ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ దైవ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలోని వేలాది మంది భక్తులు స్వామివారి మాల ధరించి అంగరంగ వైభవంగా, భక్తి భావనతో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలను నిర్వహించడం ఆదర్శనీయమని కొనియాడారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను గౌరవించడంతోపాటు మన ఇష్ట దైవాన్ని భక్తిశ్రద్ధలతో పూజించుకోవాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి, మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు నవీన్ కుమార్, శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్ నాయకులు జమాల్ ఖాన్, జగన్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు దుప్పట్లు స్వెటర్స్ పంపిణీ

**ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్**



**ములుగు :**అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు 300దుప్ప ట్లు220 స్వెటర్స్ 100 మప్లర్స్, పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్స్ సంస్థ హైదరాబాద్ ఆధ్వ ర్యంలో ఆదివారం సీఐ అనుముల శ్రీని వాస్, ఎస్సై తాజుద్దీన్ గుత్తి కోయ గూ డాలు ముసలమ్మ తొగూడెం, మోద్యాల, తోగ్గూడెం, చింతలపాడు, గుర్రాల బావి గూడెం ప్రజలకు పంపిణీ చేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ ఎముకలు కోరికే చలి నుండి అటవి గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించడం కోసం స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో దుప్పట్లు సామాగ్రి అందించడం జరిగిందని. గుడాలలో ఏమన్నా సమస్యలు నెలకొన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు భోగం సంతోష్, శ్రీకాంత్, ప్రసన్న, అఖిల తదితరులు పాల్గొన్నారు

## 108 సిబ్బంది నిర్లక్ష్యంతో - పాము కాటుకు గురైన ఓ బాలిక మృతి



**వికారాబాద్ డిసెంబర్ 15 తాండూరు :** పాము కాటుకు గురైన ఓ బాలిక ను తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలి ంచగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోరాకు గాంధీ ఆస్పత్రికి తరలించాలన్న వైద్యాధికారులు ఆధార్ కార్డు లేనిదే అంబులెన్స్ రాదు అంటూ తెగేసి చెప్పిన 108 సిబ్బంది. రెండు గంటల పాటు మృత్యువుతో పోరాడి ప్రాణాలు కోల్పోయిన బాలిక ఈ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సీఎం రేవంత్ రెడ్డి,సొంత నియోజకవర్గం కొడంగల్ మండలం నందవరం గ్రామానికి చెందిన బుడుగ జంగం సంగీత శనివారం రాత్రి 11 సమయంలో ఇంటి దగ్గర ఆడుకుంటుండగా పాముకాటుకు గురైంది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అందించిన వైద్యులు మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించాలన్నారు.ఇదే విషయాన్ని 108 సిబ్బందికి తెలపగా ఆధార్ కార్డు ఇవ్వమని ఆధార్ కార్డు ఇవ్వాలని అడిగాడు తొందరలో ఆధార్ కార్డు తీసుకురావడం మర్చిపోయానని ఎంతగా బతిమలాడిన అంబులెన్స్ సిబ్బంది. మాత్రం ఆ బాలికను హైదరాబాద్ కు తరలించలేదు.దీంతో రెండు గంటల పాటు బాలికకు ఆక్సిజన్ పెట్టకపోవడంతో ఆ బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. బాలిక మృతికి కారణం 108 సిబ్బంది నిర్లక్ష్యమే అంటూ కుటుంబ సభ్యులు బంధువులు ఆరోపించారు. ఈ విషయాన్ని బంధువులు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఓ బాలిక మృతికి కారణమైన 108 సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు బంధువులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మఇంటిలబ్ధిదారులఎంపికనుపరిశీలించిన సింగిల్ విండోడైరెక్టర్ జూపల్లి రఘుపతిరావు



**కొల్లాపూర్ డిసెంబర్ 15:**

కొల్లాపూర్ మండలం కుడికిళ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల సర్వే ఎంపిక ప్రక్రియను సింగిల్ విండో డైరెక్టర్ జూపల్లి రఘుపతిరావు ఆదివారం సందర్శించి పరిశీలించారు. నిజమైన అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని పంచాయతీ కార్యదర్శి రవి కి సూచించారు. అనంతరం కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలోని స్వయంభు శ్రీదేవి భూదేవి అలివేలు మంగ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కొల్లాపూర్ పట్టణం లోని ఎస్ఎం గార్డెన్ లో జరిగిన చైతు వివాహ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కౌన్సిలర్ సిబ్బంది నరసింహ్మా రావు



**కొల్లాపూర్ డిసెంబర్ 15:**

కొల్లాపూర్ పట్టణంలోని 16 వ వార్డులో జరుగుతున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను వార్డు కౌన్సిలర్ సిబ్బంది నరసింహ్మా రావు ఆదివారం సందర్శించి పరిశీలించారు. వార్డు లో నెలకొన్న విద్యుత్ సమస్యను విద్యుత్ అధికారులతో చరవానిలో మాట్లాడి కాలనీలో ఉన్న విద్యుత్ సమస్యలను తక్షణమే సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, విక్రమ్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## చుక్కల్ని తాకిన టమాటా, మిర్చి ధరలు

**అమరావతి,డిసెంబర్ 15:** నిన్న మొన్నటి వరకు రూ.60-70 ఓ దశలో రూ.100 రుపాయలకు చేరువైన కిలో టమాటాను ఇప్పుడు వ్యవసాయ మార్కెట్లలో కనీసం రుపాయి ధరకి కూడా కొనడం లేదు. ఏపీతో పాటు తెలుగు రాష్ట్రాల మార్కెట్లకు కర్నూలు, మదనపల్లి మార్కెట్ల నుంచి పెద్ద ఎత్తున టమాటా విక్రయాలు జరుగుతుంటాయి. మూడు నెలల క్రితం అకాల వర్షాలతో పంటలు నష్టపోవడంతో ధరలు అమాంతం పెరిగాయి. కొత్త పంట చేతికి వచ్చే సరికి ధరలు పడిపోయాయి. దీంతో కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్లో గురువారం టమాటా రైతులు ఆందోళనకు దిగారు. పత్తికొండ- గుత్తి రహదారిలో రైతుల ఆందోళనకు దిగారు. వ్యవసాయ మార్కెట్లలో టమాటా, మిర్చి ధరలు గురువారం ఒక్కసారిగా పడిపోయాయి. కిలో టమాటా రూపాయి కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులు హతాశులై మార్కెట్లలో పారబోశారు. కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్లో ఈ ఘటన చోటు చేసుకుంది. దళారుల దోపిడీని నిరసిస్తూ పత్తికొండ- గుత్తి ప్రధాన రహదారిపై నిరసనకు దిగారు. నాణ్యత ఉన్న పంటకు గిట్టుబాటు ధర కూడా ఇవ్వకపోవడంతో రైతులు ఆగ్రహంతో రగిలిపోయారు. మార్కెట్లలో వ్యాపారులు కుమ్మక్కై తక్కువకు ధరలకు వేలం పాడుతుండటంపై రైతులు రగిలిపోయారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్లో టమాటా పంట ఒక్కసారిగా రావడంతో ధరలు ఒక్కసారి పడిపోయినట్టు మార్కెట్ యార్డు కార్యదర్శి చెబుతున్నారు. వారం రోజు లుగా టమాటా ధరల్లో హెచ్చుతగ్గులు ఉన్నా పూర్తిగా పడిపోలేదని నాణ్యతలేని పంటకు మాత్రమే వ్యాపారులు తక్కువ ధరకు అడిగారని తోటల్లో సాగు చేసిన టమాటా క్వింటాలు ధర రూ.1,800 వరకు పలికిందని మెట్ట భూముల్లో సాగు చేసిన పంట నాణ్యత దెబ్బతినడంతో తక్కువ ధర పలుకుతోందని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్లో రైతు బజార్లలో కిలో టమాటా ధర 25 గా ఉంది. కర్నూలు జిల్లా పత్తికొండ వ్యవసాయ మార్కెట్లో మాత్రం గురువారం కిలో ధర రుపాయి నుంచి 8 రూపాయల వరకు పలికింది. పత్తి కొండ వ్యవసాయ మార్కెట్లో నిత్యం 200 టన్నుల కొనుగోళ్లు జరుగుతాయి.

# తూతూ మంత్రంగా చింతలపల్లి బీటీ రోడ్డు నిర్మాణం

**- మిషన్ భగీరథ పైపులైను పై కల్వర్టు నిర్మాణం -**
**- రోడ్డు కు ఇరువైపులా భారీ గుంతలు**
**- అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై నిర్మాణంలో అవకతవకలు**
**- రోడ్డు పరిశీలనలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం**







వికారాబాద్ డిసెంబర్ 15 పరిగి : బీటీ రోడ్డు నిర్మాణంలో అవకతవకలు అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై నాణ్యత లేనీ బీటీ రోడ్డు నిర్మాణం ఎన్నో ఏళ్లుగా మోరపెట్టుకుంటే మంజురైనా రోడ్డు నాణ్యతతో నిర్మాంచాలని కాంట్రాక్టర్ కు పలుమార్లు విన్నవించిన గ్రామ యువకులు,వారిని బుజ్జగించే పనిలో అ గ్రామ అధికారపార్టీ నాయకుడు ఉన్నట్టు సమాచారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చింతలపల్లి గ్రామానికి ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన బీటీ రోడ్డు ఎట్లకెళ్ళకు పూర్తి చేశారు.ఇంత వరకు బాగానే ఉన్నా...ఈ రోడ్డు నిర్మాణంలో అవకతవకలు చోటుచేసుకునట్టు సమాచారం నిర్మించిన గ్రామ అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై నాణ్యత లేకుండా తూతూ మంత్రంగా బీటీ రోడ్డు నిర్మించారు. రోడ్డు నిర్మాణం చేపట్టే సమయంలో గ్రామస్తులు,ప్రజా ప్రతినిధులు మరి ఇంత దారుణంగా రోడ్డు నిర్మిస్తే ఎలా అని అడిగితే ఆ గ్రామానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు, జోక్యం చేసుకొని బిల్లులు రాలేవు బిల్లులు వచ్చిన తర్వాత మంచి నాణ్యతగా రోడ్డు నిర్మిస్తాం ఇంకా పూర్తి అవ్వలేదు కదా అని సమాధానం చెప్పారు.

**-పాత రోడ్డు పైనే కంకర వేసి తొక్కించకుండానే ఆపై డాంబర్ వేసిన వైనం**

నూతనంగా బిటి రోడ్డు నిర్మించాలంటే ఆ గ్రామానికి అంతకు ముందు ఉన్న మట్టి రోడ్డు గాని బీటీ రోడ్డు గాని ఉంటే ఆ రోడ్డుని రెండు తొవ్వి దానిపై కొంత మట్టి వేసి తొక్కించి ఆపై కంకర వేసి 10 నుండి 15 రోజుల పాటు నీరు పట్టుకుంటూ రూలర్ తో తొక్కించిన తరువాత డాంబర్ రోడ్డు నిర్మిస్తారు.కానీ చింతలపల్లి బీటు రోడ్డు విషయంలో పూర్తిగా వాటికీ విరుద్ధంగా రోడ్డు నిర్మించారు.ఆ గ్రామానికి ఉన్న మట్టి రోడ్డు ను తొవ్వకుండానే మట్టి వేయకుండానే అదే రోడ్డుపై కంకర వేసి దాన్ని తొక్కించకుండానే నీళ్లు పట్టకుండానే నేరుగా డాంబర్ రోడ్డు నిర్మించారు.

**- రోడ్డుకు ఇరువైపుల మొదట నల్ల మట్టి ఆపై మొరం వేసిన కాంట్రాక్టర్**

రోడ్డు కు ఇరువైపులా కంకర జారకుండా ఉండేందుకు రోడ్డు లేవల్ గా ఎర్రమట్టి లేదా మొరం వేస్తారు కానీ ఇక్కడ రోడ్డుకు ఇరువైపులా ఉన్న గుంతలను జెసిబి తో మరింత లోతుగా తోవ్వి రోడ్డుకు రెండు వైపులా నల్ల మట్టి వెయ్యడంతో రోడ్డు పక్కల ప్రమాదకరంగా భారీ గుంతలు ఏర్పడ్డాయి అదుపుతప్పి ఏదైనా వాహనం ఆ గుంతలో పడితే అంతే సంగతి.... మొరంతో భారీగా ఏర్పడిన గుంతలను పూడ్చాలని కాంట్రాక్టర్ కు పలుమార్లు విన్నవించిన పట్టించుకోలేదన్నట్టు సమాచారం

**- ఎలాంటి ప్లానింగ్ లేకుండా కల్వర్టు నిర్మాణం**

చింతలపల్లి గేటు దగ్గర రోడ్డుకు రెండు ఫీట్ల ఎత్తులో కల్వర్టు నిర్మాణం చేపట్టాగా రాకపోకలకు వాహనాదారులకు ఇబ్బంది అవ్వడంతో వాహనదారులు గ్రామస్తులు ఇదేం కల్వర్ట్ నీ ఇష్టం వచ్చినట్టు ఇంత ఎత్తులో కల్వర్టు నిర్మిస్తే ఎలా అంటూ కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేయడంతో నిర్మించిన కల్వర్టు ను తొలగించి మళ్ళీ గ్రామానికి సరఫరా చేసే మిషన్ భగీరథ మెయిన్ పైపు పై నూతన కల్వర్టు ను నిర్మించారు. భవిష్యత్తులో మిషన్ భగీరథ పైపు లీకేజ్ అయితే కల్వర్టు ను మొత్తం కూల్చి మరమ్మతులు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

**- అధికారుల పరిశీలన లోపమే అంటున్న గ్రామస్తులు**

రోడ్డు మొదలుపెట్టినప్పటి నుండి పూర్తయ్యే వరకు అంటే ఆ గ్రామానికి ఉన్న పాత రోడ్డు తొవ్వినప్పటి నుండి మట్టి వేసినప్పుడు కంకర వేసేటప్పుడు డాంబర్ వేసేటప్పుడు ఆ రోడ్డును పరిశీలించే బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది కానీ చింతలపల్లి రోడ్డు నిర్మాణంలో అన్ని అవకతవకలు జరిగినప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించిన తీరు పై అనేక అనుమానాలు లేవనెత్తాయి

తొందరగా దాంబర్ వేసి రోడ్డు ప్రారంభించేసి బిల్లులు లోపి కాసులు దండుకునే ప్రయత్నంతో అధికార పార్టీ నాయకుల అండదండలతో అవకతవకలన్నీ చేసి స్థానిక ఎమ్మెల్యే చేతులమీదుగా బీటీ రోడ్డు ప్రారంభించారు.ఇట్టి రోడ్డు నిర్మాణన్ని సంబంధిత జిల్లా అధికారులు,కలెక్టర్ పరిశీలించి అట్టి రోడ్డుకు సంబంధించి బిల్లులు నిలిపివేసి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వాహనదారులు గ్రామ యువకులు కోరుతున్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న - మంత్రులు



**కుల్కచర్ల - పరిగి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ ల ప్రమాణ స్వీకారం**
**రైతును రాజును చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం - మంత్రి తుమ్మల**
**రైతుల కోసం మార్కెట్ కమిటీ న్యాయంగా పనిచేయాలి- మంత్రి సీతక్క**

వికారాబాద్ డిసెంబర్ 15 పరిగి : కుల్కచర్ల మండలం బండవెల్కి చెర్ల గ్రామ సమీపంలో గల శ్రీ పాంబండ రామలింగేశ్వర ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అనంతరం పాంబండ ఆలయ నూతన కమిటీకి ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం మంత్రుల సమక్షంలో కుల్కచర్ల,మండల నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా బి ఎస్ ఆంజనేయులు,పరిగి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా భూమన్న గారి పరుశురాం రెడ్డి,లతో ప్రమాణ స్వీకారం చేయించారు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క,స్థానిక ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమని ఉద్దేశించి సీతక్క మాట్లాడుతూ రైతు వ్యవసాయ మానేస్తే కుక్కకు కూడా అన్నం దొరకదని అన్నారు. అదేవిధంగా పేదింటి బిడ్డలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో సన్న వడ్లుకు బోనస్ ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.. ఆహర ధాన్యాలను పెంచాలని ఫామాయిల్ పెంచాలి వికారాబాద్ అంటే పప్పు దినుసులకు పెట్టింది పేరు అని రైతే రాజు అని అన్నారు. రైతన్నలకోసం మార్కెట్ కమిటి న్యాయం గా పనిచెయ్యలి దళారుకు అవకాశం ఇవ్వకూడదు మరో నాలుగు సంవత్సరాల్లో అభీవృద్ధి చేదుతుందని అని అన్నారు.నీటి వనరులు లేవు నిటి వనరులు పెంచే అవకాశం చెక్ డ్యాములు నిర్మిస్తాం అని సీతక్క అన్నారు.తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 300 కోట్లు వ్యవసాయ శాఖ నుంచి వచ్చినట్లు మూడు విడుతలో రుణ మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ఈ రెండు మార్కెట్ కమిటీ ప్రమణ స్వీకారాలు చేయించడం ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు.వాగ్దానాలు అన్ని ఒకటి ఒకటిగా నెరవేరుస్తు వస్తున్నా ముఖ్యమంత్రి. గత 7625 కోట్లు రాబోయో రోజుల్లో రైతుబరోసా ఇస్తాం సోయా సన్ ఫ్లవర్ లతో అదుకొంటుంది.



వ్యవసాయ పనిముట్లు సస్బిడిలతో ఇస్తాం డ్రోన్లు కూడా సబ్సిడీలో ఇస్తాం, ప్రతో ఒకరికి రెండు చీరలు ఇస్తాం మార్కెట్ కమిటీ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయిల్ ఫాం ఏర్పాట్లు చేసుకొండి. ఒక్కపంటా ఒక్క సారీ వేస్తే 100 సంవత్సరాల వరకు వస్తుంది. హైద్రాబాద్ కు దగ్గర గా పెద్దా మార్కెట్ యార్డును ఏర్పాటు చేస్తున్నారు ముఖ్యమంత్రి.కోల్డ్ స్టోరేజ్ లు కావాలన్నారు రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు 50 వేల కోట్లు రైతులకోసం ఖర్చు పెడుతున్నాం.అన్ని పంటల్లి రాష్ట్రం ముందంజల్లో ఉంది.వడ్లు పండించడంలో దేశలో ముందుందన్నారు.చదుకున్నోడికన్న రైతు సంతోషంగా ఉందన్నారు. కలెక్టర్ జీతంకన్నా ఫాం ఆయిల్తో నెలకు లక్ష సంపాదించొచ్చు సాఫ్టవేర్ మానేసి తమ పెద్దల భూముల లో పంటలు పండిస్తున్నారు. ఏది పండించిన హైద్రాబాద్ కు సరిపోదు అని అన్నారు. ఏ పంటా చూసిన ఏ పాలు తాగిన కల్తీ అన్నారు సొంతంగా వ్యవసాయం చేసుకొని బ్రతక వచ్చు అన్నారు .పూరుగు మందులు లేకుండా పంటలు పండిస్తే ప్రపంచంలో ముందుంటాం అన్నారు. మార్కెట్ కమిటీ ఆవరణలో కొన్ని పనులు అడిగారు అన్నికూడా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి నెరవేరుస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ మండలాల గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వివేకానందుని జీవితంపై అవగాహన పోటీపరీక్ష





**సత్తుపల్లి డిసెంబర్ 15**
రామకృష్ణ- వివేకానంద బావ ప్రచార పరిషత్ 6వ భక్త సమ్మేళనము ఈ నెల 28, 29 తేదీల్లో సత్తుపల్లిలో జరగనుంది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి నియోజకవర్గ స్థాయిలో వివేకానందుని జీవిత చరిత్ర పై ఆదివారం విద్యార్థులకు అవగాహన పోటీలు నిర్వహించారు. శ్రీరామకృష్ణ సేవా సమితి సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, వేంసురు మండలాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.నిర్వాహకులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ..నవంబర్ 20న పాఠశాల స్థాయిలో నిర్వహించిన పోటీల విజేతలను నియోజకవర్గస్థాయి పోటీలకు అనుమతించడం జరిగిందన్నారు. ఫైనల్ పోటీల విజేతలకు ఈనెల 28న స్థానిక మాధురి ఫంక్షన్ హాల్ లో జరగనున్న విద్యార్థి సమ్మేళనంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు గట్టే వాసు, జి. రామకృష్ణ, విద్యా సంస్థల నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, పులి శ్రీనివాసరావు, యెదుళ్ళ మురళీకృష్ణ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ లో ఇంటర్నల్ రోడ్లను సీసీ రోడ్డుగా నిర్మాణం చేపట్టాలి:జాజిరి శ్రీనివాస్ ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు



**సత్తుపల్లి డిసెంబర్ 15.** సత్తుపల్లి పట్టణంలోని రాజీవ్ నగర్ ఏర్పడే 20 సంవత్సరాలు అవుతుంది. రాజీవ్ నగర్ లో ఇంటర్నల్ రోడ్లు ఏర్పాటు చేసి ఆ రోడ్లపై ఇప్పటివరకు మట్టిపోయలేదు. పాలకులు మారిన రోడ్ల పరిస్థితి మారలేదు అన్నారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో రాజీవ్ నగర్ లో సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం కొరకు ఇంటింటి ప్రచారం చేస్తున్న సందర్భంలో బృందం దృష్టికి స్థానికులు పాలు సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ
రాజీవ్ నగర్ ఏర్పాటయి 20 సంవత్సరాలు అవుతున్న స్థానిక సంస్థలు పరిష్కరించకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వాలు లక్షల కోట్లు రోడ్లకు బడ్జెట్ కేటాయించిన రాజీవ్ నగర్ లో ఇంటర్నల్ రోడ్లు నిర్మాణానికి నోచుకోలేకపోయిందన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ వారు ఇంటి, వాటర్ పన్నులు వసూలు చేసే శ్రద్ధలో ఇంటర్నల్ రోడ్లు సిసి రోడ్లుగా నిర్మించే దానిలో బాధ్యత లోపిస్తుంది అన్నారు. ఈ రోడ్లపై సైకిల్ లేదా మోటార్ సైకిల్ వెళ్లే పరిస్థితి లేదన్నారు. ఈ రోడ్లపై చెత్త,చెదారం ఉండటం వలన విష సర్పాలకు నివాసంగా ఉన్నాయని, రాత్రిపూట ప్రజలు నడిచే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి ఇంటర్నల్ రోడ్లను సిసి రోడ్లుగా నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పామర్తి సత్యం, చెమట విశ్వనాథం, కలకోట వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజలు పోచయ్య, వెంకమ్మ, శ్యామల, వేణు, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని అనాధకు ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్



**మెదక్ జిల్లా చేగుంట డిసెంబర్ 15**
మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో తల్లిదండ్రులు లేని అనాథ జంగల గణేష్ మరణించిన విషయం తెలుసుకొని వెళ్ళి జంగల గణేష్ పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందచేసిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రం లో ప్రతి పెద ప్రజలకు ఎలాంటి అపదా వచ్చిన నేను మీ కుటుంబ సభ్యునిక ఒకనిగా ఉంటూ మీకు ఎప్పుడైనా, ఇలాంటి సందర్భమైన మీకు సహాయ సహకారం అందిస్తానని నేను ఉన్నానని ప్రజలకు భరోసా ఇచ్చారు?

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు

**మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**




**మెదక్జిల్లా చేగుంట 15-12-2024** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 5,855 మంది అభ్యర్థులకు గాను, 2,868 మంది హాజరు కాగా, 2,987 మంది గైర్హాజరు అయ్యారని 5,855.అభ్యర్థులకు గాను, మధ్యాహ్నం సెషన్ లో 2859 పరీక్ష హాజరు కాగా, 2,996 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నంద బిఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి



**మెదక్ జిల్లా చేగుంట 15-12-2024,**
మెదక్ చేగుంట మండల పరిదిలోని బికొండాపూర్ గ్రామంలోనేడు క్రైస్తవ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ సెలబ్రేషన్స్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, అనంతరం కైస్తవ యూవజన సంఘము సభ్యులు రాజిరెడ్డిని శాలువా కప్పి మేమంటూతో సన్మానం చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నవీన్, రాజు పాస్టర్లు,క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి లో సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహ భూమి పరిశీలన



**నల్గొండ జిల్లా**
తిరుమలగిరి మండల కేంద్రంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ట భూమి పరిశీలన గిలకత్తుల రాము గౌడ్ ఆధ్వర్యంలో నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ గారు పరిశీలన చేశారు పరిటాల రవి గౌడ్ గౌడ్ తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ గిలకత్తుల రమేష్ గౌడ్ ప్రజా గాయకులు సాయి గౌడ్ నాతి వీరమల్లు గౌడ్ జలగం రామచంద్రంగౌడ్ మడిపల్లి అశోక్ గౌడ్ కారు పోతుల నరేష్ గౌడ్ గిల కత్తుల కిరణ్ గౌడ్ లేపాక్షి నరేష్ గౌడ్ ఉపేందర్ గౌడ్ కారు పోతుల శ్రీనివాస్ గౌడ్ కడెం లింగయ్య బహుజన నాయకులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహం నిర్మాణ ఏర్పాటుకై...



**ఇబ్రహీంపట్నం :** మాల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నిర్మాణ ఏర్పాటుకై యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ రూ 1,00,116/- లు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ సభ్యులు చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య మరియు మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహాంగీర్ అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మందలింగం ఉపాధ్యక్షులు చిన్నోళ్ల యాదయ్య పోలే జంగయ్య గడ్డమీద యాదయ్య నల్లవెల్లి లక్ష్మయ్య మాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

### బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దొంతమోని నరేందర్ గౌడ్



మాల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నిర్మాణ ఏర్పాటుకై బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దొంతమోని నరేందర్ గౌడ్ రూ 25000/- లు ( ఇరవై ఐదు వేల రూపాయలు)ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ సభ్యులు చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మరియు మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహాంగీర్, అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మందలింగం, ఉపాధ్యక్షులు చిన్నోళ్ల యాదయ్య, గుడుగుంట్ల రమేష్, పోలే జంగయ్య, గడ్డమీద యాదయ్య, నల్లవెల్లి లక్ష్మయ్య, ముత్యాలు మాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

– మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం: మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ గారిని తన నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ముఖ్యంగా 126 జగద్గిరిగుట్ట డివిజన్ లోని రాజీవ్ గృహకల్ప లో నెలకొన్న నీటి సమస్యను శ్రీశైలం గౌడ్ గారికి వివరించారు. ఈ వాటర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని శ్రీశైలం గౌడ్ గారిని కోరారు.పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే గారు వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే గారికి పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## ఢిల్లీ అసెంబ్లీ పోరుకు కాంగ్రెస్ సన్నద్ధం

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకుగానూ 21 మంది అభ్యర్థుల పేర్లతో కాంగ్రెస్ తొలి జాబితాను విడుదల చేసింది.
కాంగ్రెస్ నగర విభాగం చీఫ్ దేవేందర్ యాదవ్ బాదలీ నియోజకవర్గం నుంచి, మాజీ ఎంపీ సందీప్ దీక్షిత్ న్యూ ఢిల్లీ నుంచి పోటీ చేయనున్నట్లు పేర్కొంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ అభ్యర్థులపై చర్చించి ఈ జాబితాకు ఆమోదముద్ర వేసింది. ఇండియా కూటమిలో ఉన్నా కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ మధ్య ఎన్నికల పొత్తు ఉండబోదని ఇరు పార్టీల నేతలు ఇప్పటికే ప్రకటించారు. న్యూఢిల్లీ నుంచి కాంగ్రెస్ మాజీ ఎంపీ సందీప్ దీక్షిత్?ను బరిలోకి దింపింది. అయితే ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం న్యూ ఢిల్లీ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఒకవేళ ఇదే స్థానంలో కేజ్రీవాల్ పోటీ చేయాలనుకుంటే ఇద్దరి మధ్య ఆసక్తికరమైన పోరు నెలకొనే అవకాశం ఉంది. మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సందీప్ తల్లి షీలా దీక్షిత్?ను ఈ స్థానంలో కేజ్రీవాల్ ఓడించారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంకి క్షమాపణ చెప్పాలి...

**తుంగతుర్తి నియోజకవర్గం...**వరకాంతం కిరణ్ కుమార్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకో వేముల వీరేశం గారిపై చిల్లర వార్తలు ప్రసారం చేస్తే నాలుక చీరేస్తాంఐ న్యూస్ మూసుకులో దళిత ప్రజా ప్రతినిధులను, అధికారులను అవమానించే బుద్ధి మార్చుకోవాలి బోడ సునిల్ మాదిగ ఏం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్టంలోనే అత్యధిక మెజారిటీ సాధించి రికార్డ్ సృష్టించిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ వేముల వీరేశం పై ఐ న్యూస్ నల్గొండ జిల్లా స్టాప్ రిపోర్ట్ వరకాంతం కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గంలో వేముల వీరేశం అన్ని సామాజిక వర్గాలకు అనుకూలంగా అభివృద్ధి చేస్తూ మార్కెట్ కమిటీ నియమాకాల విషయంలో సామాజిక న్యాయం చేస్తూ మంచి చేస్తున్న వీరేశంపై ఈ సమాజానికి తప్పుడు సమాచారం ఇస్తూ ఒక మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే వేముల వీరేశంపై మా పార్టీలో మీ పెత్తనం ఏందిరా బై అనే పదజాలంతో తన సోషల్ మీడియా వేదికగా పేస్ బుక్ పోస్ట్ చేస్తూ దళిత ఎమ్మెల్యే వేముల వీరేశం గారిని అవమానపరిచే విధంగా పోస్టు చేసి ఎమ్మెల్యే వీరేశాన్ని క్షించపరిచిన కిరణ్ కుమార్ రెడ్డి వరకాంతంపై యస్.యస్.టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈరోజు శాలిగౌరారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు



ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ మాట్లాడుతూ మిస్టర్ కిరణ్ కుమార్ రెడ్డి వరకాంతం పార్టీ ఏమైనా మీ అయ్యా జగీరా పార్టీలో జిల్లా మంత్రి,ఎమ్మెల్యే మధ్యల కొత్త పంచాయతీ పెట్టి చిచ్చుపెట్టాలని చూస్తున్న కిరణ్ వరకాంతం నీవు అసలు వీరేశం అన్న గెలుపు కోసం ఏమైనా పని చేసావా నీకు అంత నొప్పి ఎందుకు నీవు గతంలో ఐ న్యూస్ అండం పెట్టుకొని నీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు జిల్లా ప్రజలకు తెలియదా మిస్టర్ వరకాంతం కిరణ్ కుమార్ రెడ్డి దళిత శాసనసభ్యులు వేముల వీరేశం గారికి బేషరుతుగా క్షమాపణ చెప్పాలి ఇంకోసారి చిల్లర వార్తలను ప్రసారం చేస్తే నీ ఇంటి ముందు చావు డప్పు కొట్టడం ఖాయం..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల నాయకులు బట్ట శ్రీనివాస్ మాదిగ,కారుపాటి అంబేద్కర్ మాదిగ,సిరిపంగి పరమేష్ మాదిగ యస్.సి సెల్ మండల అధ్యక్షుడు బోడ అరుణ్ తోటకూరి పరిశురాములు, మాచర్ల ప్రతాప్,మందుల అజయ్ గుండ్లపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు

# గబ్బాలో ఆస్ట్రేలియా సెంచరీల మోత..
## ప్రేక్షకుల్లా మారిన భారత్ బౌలర్లు



ఆస్ట్రేలియా గడ్డపై భారత్ బౌలర్లు మరోసారి సమష్టిగా రాణించడంలో విఫలమయ్యారు. గబ్బా వేదికగా శనివారం ప్రారంభమైన మూడో టెస్టులో.. రెండో రోజైన ఆదివారం ఓవర్ నైట్ స్కోరు 28/0తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా జట్టు.. ఈరోజు ఆట ముగిసే సమయానికి 405/7తో తిరుగులేని స్థితిలో నిలిచింది.మూడో వికెట్‌కి 241 పరుగులుఆ జట్టులో ట్రావిస్ హెడ్ బ్యాక్ టు బ్యాక్ సెంచరీ నమోదు చేయగా.. చాలా రోజుల తర్వాత స్టీవ్‌స్మిత్ క్లాస్ శతకం బాదాడు. ఈ ఇద్దరూ దాదాపు 50 ఓవర్లు భారత్ జట్టుకి ఈరోజు వికెట్ ఇవ్వకుండా.. నాలుగో వికెట్‌కి అభేధ్యంగా 241 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడం గమనార్హం. ప్రస్తుతం క్రీజులో అలెక్స్ క్యారీ (45 బ్యాటింగ్), మిచెల్ స్టార్క్ (7 బ్యాటింగ్) ఉన్నారు.బుమ్రా ఒక్కడే 5 వికెట్లుశనివారం వర్షం కారణంగా కేవలం 13.2 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమవగా.. ఈరోజు మూడు సెషన్ల పాటు ఎలాంటి అంతరాయం లేకుండా మ్యాచ్ జరిగింది. అయితే.. భారత్ జట్టు బౌలర్ల ఉదాసీనతని సొమ్ము చేసుకున్న ఆస్ట్రేలియా బ్యాటర్లు స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిపించేశారు. ఒక ఎండ్‌లో జస్ప్రీత్ బుమ్రా (5/72) వరుస విరామాల్లో ఈరోజు ఆరంభంలోనే వికెట్లు పడగొట్టినా.. అతనికి సహకరించే బౌలర్లు టీమ్‌లో కరవయ్యారు.చేతులెత్తేసిన ఆకాశ్, జడేజాహర్షిత్ రాణా స్థానంలో టీమ్‌లోకి వచ్చిన ఆకాశ్ దీప్ 24.4 ఓవర్లు బౌలింగ్ చేసి కనీసం ఒక్క వికెట్ కూడా పడగొట్టలేకపోయాడు. అలానే మహ్మద్ సిరాజ్ 22.2 ఓవర్లు వేసినా.. తీసింది ఒక్క వికెట్ మాత్రమే. అది కూడా ఈరోజు ఆట ముగుస్తున్న దశలో పాట్ కమిన్స్ వికెట్. ఇక అశ్విన్ స్థానంలో టీమ్‌లోకి వచ్చిన జడేజా 16 ఓవర్లు వేసి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. దాంతో బుమ్రా బౌలింగ్‌లో కాస్త జాగ్రత్తగా ఆడిన ఆస్ట్రేలియా బ్యాటర్లు.. మిగిలిన బౌలర్లతో ఆట ఆడేసుకున్నారు.ఆఖర్లో అలెక్స్ దూకుడు ఆస్ట్రేలియా బ్యాటర్లలో ఉస్మాన్ ఖవాజా (21), నాథన్ మెస్వీనే (9), మార్కస్ లబుషేన్ (12) తక్కువ స్కోరుకే ఔటైనా.. భారత్ బౌలర్లు ఉదాసీనతతో పుంజుకున్న ఆస్ట్రేలియా రెండో రోజు మెరుగైన స్కోరుని అందుకోగలిగింది. ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ శతకాల తర్వాత.. మిచెల్ మార్ష్ (5), పాట్ కమిన్స్ (20) తక్కువ స్కోరుకే ఔటైనా.. అలెక్స్ క్యారీ దూకుడుగా ఆడి ఆస్ట్రేలియా టీమ్ స్కోరుని 400 దాటించాడు. ఆస్ట్రేలియా బ్యాటర్లు చెలరేగుతున్న వేళ.. భారత్ బౌలర్లు ప్రేక్షకుల్లా చూస్తుండిపోయారు.ఐదు టెస్టుల ఈ బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన మ్యాచ్‌ల్లో పెర్త్‌లో భారత్, అడిలైడ్‌లో ఆస్ట్రేలియా గెలిచింది. దాంతో ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉంది.

# గబ్బా టెస్ట్‌లో బుమ్రా ఎటాక్ సిరాజ్‌కు గాయం పంత్ రికార్డ్



గబ్బా టెస్ట్‌లో రెండో రోజు ఆస్ట్రేలియాపై భారత్ డామినేషన్ కొనసాగుతోంది. బుమ్రా జోరుతో ఆస్ట్రేలియా ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయింది. బుమ్రా రెండు వికెట్లు గీయగా...తెలుగు క్రికెటర్ నితీష్ కుమార్ ఓ వికెట్ దక్కించుకున్నాడు.
తొలిరోజు వర్షం కారణంగా కేవలం పదమూడు ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. 28 పరుగులతో రెండు రోజు కొనసాగించిన ఆస్ట్రేలియా మరో మూడు పరుగులు మాత్రమే జోడించి ఉస్మాన్ ఖవాజా వికెట్ కోల్పోయింది.కోహ్లి క్యాచ్ లు
బుమ్రా బౌలింగ్‌లో పంత్‌కు క్యాచ్ ఇచ్చి ఖవాజా పెవిలియన్ చేరుకున్నాడు. ఆ తర్వాత ఆ తర్వాత మెక్ స్వీనీని కూడా బుమ్రా బోల్తా కొట్టించాడు. 49 బాల్స్‌లో 9 పరుగులు చేసి ఔటయ్యాడు స్వీనీ. లబు షేన్‌ను నితీష్ ఔట్ చేశాడు. స్వీనీ, లబుషేన్ క్యాచ్‌లను కోహ్లి పట్టాడు.
ప్రస్తుతం ఆస్ట్రేలియా 51 ఓవర్లలోమూడు వికెట్లు నష్టపోయి 132 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్ 36 , స్టీవ్ స్మిత్ 35 రన్స్‌తో క్రీజులో ఉన్నారు.సిరాజ్‌కు గాయం...గబ్బా టెస్ట్‌లో సిరాజ్ గాయపడ్డాడు. 37వ ఓవర్‌లో రెండు బాల్స్ మాత్రమే వేసిన సిరాజ్ మోకాలి గాయంతో మైదానాన్ని వీడాడు. గాయంతో నడవలేకపోవడంతో వైద్య సహాయం తీసుకున్నాడు. అయినా నడవడానికి ఇబ్బంది పడటంతో డ్రెసింగ్స్‌రూమ్‌కు వెళ్లిపోయాడు. సిరాజ్ బదులుగా ఆకాష్ దీప్ ఆ ఓవర్‌ను పూర్తిచేశాడు. ఆ తర్వాత కొద్ది సేపటికి తిరిగి సిరాజ్ మైదానంలోకి అడుగుపెట్టాడు.పంత్ రికార్డ్....గబ్బా టెస్ట్‌లో పంత్ రికార్డ్ నెలకొల్పాడు. ఉస్మాన్ ఖవాజా క్యాచ్ అందుకున్న పంత్ టెస్టుల్లో అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. 150 ఔట్‌లు సాధించిన మూడో వికెట్ కీపర్‌గా నిలిచాడు. పంత్ కంటే ముందు ఈ ఘనతను సయ్యద్ కిర్మాణీ, ధోనీ మాత్రమే అందుకున్నారు. కెరీర్‌లో 41 టెస్ట్‌లు ఆడిన పంత్ 135 క్యాచ్‌లు పట్టాడు. 15 స్టంపింగ్స్ చేశాడు.
ప్రస్తుతం బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇండియా, ఆస్ట్రేలియా 1-1తో సమంగా ఉన్నాయి. తొలి టెస్ట్‌లో టీమిండియా విజయం సాధించగా...రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా గెలిచింది.

# ఈ 8 సీటర్ కార్లు ఫ్యామిలీకి బెస్ట్ ఆప్షన్.. మంచి ఫీచర్లతో వస్తాయి



మీరు కొత్త కారు కొనాలనుకుంటే ఎక్కువ మంది కుటుంబ సభ్యులు కూర్చునేలా కారు ఉండాలి. అప్పుడే అందరూ కలిసి హాయిగా ట్రిప్స్‌కి వెళ్లొచ్చు. పెద్ద కారు ఉంటే ఎక్కువ మంది ఫ్యామిలీ మెంబర్స్ కూర్చునేందుకు బాగుంటుంది. మార్కెట్‌లో అనేక రకాల 7 సీటర్ కార్లు ఉన్నాయి. దాదాపు అదే ధరలో లభించే.. 8 సీటర్ ఆప్షన్‌తో వచ్చే కార్ల గురించి చూద్దాం.. ఈ కార్లు సౌకర్యంగా ఉంటాయి.టయోటా ఇన్నోవా హైక్రాస్ టయోటా ఇన్నోవా హైక్రాస్ 7, 8 సీట్ల ఆప్షన్స్‌తో కలిగి ఉంది. ఇందులో రెండు పవర్‌ట్రెయిన్ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. ఇది ఎలక్ట్రిక్ మోటార్‌తో పాటు 2 లీటర్ పెట్రోల్ ఇంజన్‌తో వస్తుంది. దీని మైలేజీ గురించి లీటరుకు 23.24 కిలో మీటర్ల వరకు ఉంది. రూ. 19.94 లక్షల నుండి రూ. 31.34 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంది. 10.1-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ డిస్‌ప్లే, 7 అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, డ్యూయల్ జోన్ క్లైమేట్ కంట్రోల్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, పనోరమిక్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్, 360-డిగ్రీ కెమెరా, ఏడీఏఎస్ వంటి కొన్ని ఫీచర్లతో వస్తుంది.టయోటా ఇన్నోవా క్రిస్టాటయోటా ఇన్నోవా క్రిస్టా అనేది భారతీయ మార్కెట్లో ఒక ప్రసిద్ధ ఎంపీవీ. ఇది జీఎక్స్, జీఎక్స్ ప్లస్, వీఎక్స్, జెడ్ఎక్స్ అనే నాలుగు ట్రిమ్‌లలో అందుబాటులో ఉంది. ఇది 7, 8 సీటర్ కాన్ఫిగరేషన్ ఆప్షన్స్ కలిగి ఉంది. దేశీయ విపణిలో దీని ఎక్స్-షోరూమ్ ధర రూ.19.99 లక్షల నుండి మొదలవుతుంది. ఇది 2.4 లీటర్ల డీజిల్ ఇంజన్ కలిగి ఉంది. 150బీహెచ్‌పీ శక్తిని, 343ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. టయోటా ఇన్నోవా క్రిస్టా ఫీచర్ల విషయానికొస్తే.. ఇందులో 8 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 8 వే పవర్ అడ్జస్ట్ డ్రైవర్ సీట్, యాంబియంట్ లైటింగ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ విత్ రియర్ ఏసీ వెంట్ వంటి కొన్ని ఫీచర్లు ఉన్నాయి. మారుతి సుజుకి ఇన్విక్టోమారుతి సుజుకి ఇన్విక్టో కూడా 7, 8 సీట్ల కాన్ఫిగరేషన్ ఆప్షన్‌తో భారతీయ మార్కెట్లో దొరుకుతుంది. జీటా ప్లస్, ఆల్ఫా ప్లస్ అనే రెండు ట్రిమ్‌ల ఆప్షన్స్‌లో ఉంది. దీని ధర రూ. 25.26 లక్షల ఎక్స్-షోరూమ్ నుండి మొదలవుతుంది.

# పాట్ కమిన్స్ ఔట్.. 385 పరుగుల వద్ద ఏడో వికెట్‌ను కోల్పోయిన ఆసీస్



బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియా, భారత జట్ల మధ్య మూడో టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 385 పరుగుల వద్ద ఏడో వికెట్‌ను కోల్పోయింది. ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ 33 బంతుల్లో 23 పరుగులు చేసి మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో కీపర్ రిషభ్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. ప్రస్తుతం ఆసీస్ 100 ఓవర్లకు 403 పరుగులు చేసింది. ప్రస్తుతం అలెక్స్ కారీ 45, మిచెల్ స్టార్క్ 05 క్రీజులో ఉన్నారు.అంతకుముందు శనివారం మొదలైన టెస్టు తొలి రోజు ఆటకు వరుణుడు ఆటంకం కల్గించాడు. టాస్ గెలిచిన టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్‌శర్మ మరో ఆలోచన లేకుండా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. మబ్బులు కమ్ముకున్న వాతావరణాన్ని అంచనా వేస్తూ ఆసీస్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. తేమతో కూడిన పిచ్‌పై టీమ్‌ఇండియా బౌలర్లను ఆసీస్ ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజ(19 నాటౌట్), నాథన్ మెక్‌స్వీని(4 నాటౌట్) చాకచక్యంగా ఎదుర్కొన్నారు. ముఖ్యంగా స్టార్ పేసర్ బుమ్రా స్పెల్‌ను జాగ్రత్తగా ఆడారు. ఏ మాత్రం తొందరపాటు ప్రయత్నించారు.

# బ్రిస్బేన్ టెస్ట్‌లో భారీ స్కోర్ దిశగా ఆస్ట్రేలియా..
## రెండురోజు ఆటముగిసే సరికి సోర్క్ 405/7

బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా-టీమిండియా మధ్య బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ స్కోర్ దిశగా దూసుకువెళ్తున్నది. తొలిరోజు వర్షం కారణంగా కేవలం 13.2 ఓవర్లు మాత్రమే ఆట సాధ్యమైన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 405 పరుగులు చేసింది. మిచెల్ స్టార్క్ ఏడు పరుగులతో, అలెక్స్ కారీ 45 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు. ట్రావిస్ హెడ్ 152 పరుగులు, స్టీవ్ స్మిత్ 101 పరుగులు చేశారు. మరోవైపు, భారత్ తరఫున జస్ప్రీత్ బుమ్రా ఐదు వికెట్లు పడగొట్టాడు.ఉదయం 28 పరుగుల వద్ద ఆస్ట్రేలియా రెండోరోజు బ్యాటింగ్ మొదలుపెట్టింది. ఆదివారం 377 పరుగులు చేసి ఏడు వికెట్లు కోల్పోయింది. తొలి సెషన్‌లో ఉస్మాన్ ఖవాజా (21), నాథన్ మెక్‌స్వీనీ (9)లను బుమ్రా పెవిలియన్‌కు పంపి ఆసిస్‌కు షాక్ ఇచ్చారు. ఆ తర్వాత మార్నస్ లాబుస్‌చగ్నే (12)ను నితీశ్‌రెడ్డి అవుట్ చేశాడు. ఆ తర్వాత, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్ జోడీ రెండో సెషన్‌లో టీమిండియాకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తపడుతూ వీలు చిక్కినప్పుడల్లా పరుగులు తీశారు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 242 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.హెడ్ ??టెస్ట్ కెరీర్‌లో తొమ్మిదో సెంచరీని సాధించాడు. స్టీవ్ స్మిత్ 33వ సెంచరీని నమోదు చేశాడు. 190 బంతుల్లో 12 ఫోర్ల సాయంతో 101 పరుగులు చేసిన స్మిత్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత 160 బంతుల్లో 18 ఫోర్ల సాయంతో 152 పరుగులు చేసి ట్రావిస్ హెడ్ పెవిలియన్ బాటపట్టాడు. ఐదు పరుగుల వద్ద మిచెల్ మార్ష్, 20 పరుగుల వద్ద కెప్టెన్ పాట్ కమిన్స్ అవుట్ అయ్యారు. ఏడో వికెట్‌కు కారీతో కలిసి కమిన్స్ 58 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. టీమిండియా మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా మరోసారి ఐదు వికెట్లు పడగొట్టగా.. సిరాజ్, నితీశ్‌రెడ్డిలకు చెరో వికెట్ దక్కింది.



# రెండో రోజు మొదలైన ఆట.. లంచ్ బ్రేక్‌కు ఆసీస్ స్కోర్ ఎంతంటే..!

బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియా, భారత జట్ల మధ్య మూడో టెస్టు రెండో రోజు నిరాటంకంగా కొనసాగుతోంది. తొలి రోజు వరుణుడు ఆటంకం కలిగించినప్పటికీ.. రెండో రోజు సాఫీగా మ్యాచ్ కొనసాగుతోంది. లంచ్ బ్రేక్ సమయానికి ఆస్ట్రేలియా 3 వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది.ఓవర్‌నైట్ స్కోర్ 28/0తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియాను తొలినుంచే టీమిండియా కట్టడి చేసేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో బుమ్రా బౌలింగ్‌లో ఆసీస్ ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజ(21), నాథన్ మెక్‌స్వీని(9)ను పెవిలియన్‌కు పంపించారు. అనంతరం క్రీజులోకి వచ్చిన స్టీవ్ స్మిత్, లబుషేన్ నిలకడగా ఆడటం మొదలుపెట్టారు. అయితే 75 పరుగుల వద్ద నితీశ్‌కుమార్ రెడ్డి బౌలింగ్‌లో విరాట్ కోహ్లీకి క్యాచ్ ఇచ్చి లబుషేన్ (12) ఔటయ్యాడు. దీంతో రెండో రోజు లంచ్ బ్రేక్ సమయానికి ఆస్ట్రేలియా మూడు వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. క్రీజులో ట్రావిస్ హెడ్ (20), స్టీవ్ స్మిత్ (25) ఉన్నారు.శనివారం మొదలైన టెస్టు తొలి రోజు ఆటకు వరుణుడు ఆటంకం కల్గించాడు. టాస్ గెలిచిన టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్‌శర్మ మరో ఆలోచన లేకుండా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. మబ్బులు కమ్ముకున్న వాతావరణాన్ని అంచనా వేస్తూ ఆసీస్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. తేమతో కూడిన పిచ్‌పై టీమ్ఇండియా బౌలర్లను ఆసీస్ ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజ(19 నాటౌట్), నాథన్ మెక్‌స్వీని(4 నాటౌట్) చాకచక్యంగా ఎదుర్కొన్నారు. ముఖ్యంగా స్టార్ పేసర్ బుమ్రా స్పెల్‌ను జాగ్రత్తగా ఆడారు. ఏ మాత్రం తొందరపాటు కనబర్చకుండా క్రీజులో నిలదొక్కుకునేందుకు ప్రయత్నించారు.తొలి సెషన్‌లో ఒకింత తెరిపినివ్వడంతో 25 నిమిషాల వ్యవధిలో ఆసీస్ వికెట్ కోల్పోకుండా 19 పరుగులు చేసింది. అయితే ఆ తర్వాత ఎడతెరిపి లేకుండా వాన రావడంతో మైదానం మొత్తం చిత్తడిగా మారిపోయింది. బుమ్రాను జాగ్రత్తగా ఆడిన ఖవాజ, మెక్‌స్వీని..సిరాజ్, ఆకాశ్‌దీప్‌ను లక్ష్యంగా చేసుకుంటూ బౌండరీలు కొట్టారు. టెస్టులో మిగిలిన నాలుగు రోజులకు కూడా వర్షం అంతరాయం కల్గించనుందన్న వార్తల నేపథ్యంలో మూడో టెస్టుపై ఆసక్తి నెలకొన్నది.



# ఆయన ఇంట్లో ఆతిథ్యం పొందితే క్రికెట్‌లో చక్రం తిప్పాల్సిందే.. అన్అఫీషియల్ క్రికెట్ సెలక్టర్ చరిత్ర ఇదీ!

క్రికెట్ అంటే ఇష్టం అన్నవాళ్లకు ఆ ఇంట్లో ఆతిథ్యం ఇట్టే దొరుకుతుంది. ఆటలో మెలకువలు నేర్చుకోవడానికి ఎక్కడలేని ప్రోత్సాహమూ లభిస్తుంది. ఆటగాళ్లకు అన్నీతానే అయిపోతాడు ఆ ఇంటి యజమాని. క్రికెట్ క్లబ్‌లో చేర్పిస్తాడు. డబ్బుల్లేవంటే కొలువు చూపిస్తాడు. అవసరం ఏదైనా అతనికి చెబితే చాలు.. అది తీరుస్తాడు. ఆయన ఇంట ఆతిథ్యం పొందినవాళ్లు, ఆయన చల్లని చూపులు పడ్డవాళ్లు ఇక వెనుదిరిగి చూసుకోలేదు. సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, అజహరుద్దీన్, సచిన్, వినోద్ కాంబ్లి, గంగూలీ, వీవీఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రవిడ్, అజయ్ జడేజా చెబుతూ పోతే మూడు వందలమందికిపైగా అంతర్జాతీయ క్రీడాకారులకు ఆశ్రయమిచ్చి, అన్నం పెట్టి, ఆటలో రాటుదేల్చిన శక్తి ఆయన.ఇంగ్లండ్‌లోని డ్యూస్‌బరీలో ఉండే ఆ ఇల్లు క్రికెటర్లకు స్వర్గధామం. ఈ ఇంటి యజమాని పేరు సోలీ ఆడమ్. అన్ అఫీషియల్ క్రికెట్ సెలెక్టర్‌గా పేరుపొందిన సోలీ పుట్టుకతో కోటీశ్వరుడు కాదు. పగవాడికి కూడా రాకూడదనుకునే ఎన్నో కష్టాలను అనుభవించాడు. అంచెలంచెలుగా ఎదిగి.. ఇంగ్లండ్ కౌంటీ క్రికెట్‌లో స్టార్ అనిపించుకున్నాడు. కౌంటీల్లో పాల్గొని, సత్తా చాటాలనుకునే ఎందరో క్రికెటర్లకు నిలువ నీడయ్యాడు. గెలుపు ట్రోఫీ అందించాడు. ఆయన జీవిత చరిత్ర 'సోలీ ఆడమ్.. బియాండ్ బౌండరీస్' పేరుతో పుస్తకంగా వచ్చింది. దానిని చిత్రిక పట్టిన రచయిత వర వంటపాటి మన తెలుగువాడే కావడం విశేషం.17సూరత్‌కు దగ్గర్లోని సిమ్లాక్ అనే ఊరిలో పుట్టాడు సులేమాన్ ఆడమ్. వాళ్ల అమ్మ.. 'సోలీ' అని ముద్దుగా పిలుచుకునేది. ఇంట్లో వాళ్లూ అలాగే పిలిచేసరికి.. అదే అసలు పేరుగా స్థిరపడి పోయింది. సోలీ వాళ్ల తాత ఇబ్రహీం ఆడమ్. ఇంటి దగ్గర పిండిమిల్లు నడిపేవాడు. అతనికి ఆరుగురు కొడుకులు, ఒక కూతురు. ఆడబిడ్డ లాహోర్ నగరంలోని ఓ సంపన్న కుటుంబానికి కోడలిగా వెళ్లింది. వాళ్లకు ఫ్యాక్టరీలు ఉండేవి. సోలీ వాళ్ల నాన్న, బాబాయిలు.. ఆ ఫ్యాక్టరీలలో కొన్నాళ్లు పనిచేశారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఇండియా నుంచి పాకిస్థాన్ విడిపోయింది. ఆ సమయంలోనే సోలీ వాళ్ల నాయనమ్మ చనిపోయింది. తాత మరో పెళ్లి చేసుకోవడంతో.. ఆ ఇంట్లో ఉండటానికి సయీద్, అతని సోదరులకు ఇబ్బందిగా అనిపించింది. చిన్న కొడుకు మినహా మిగతావాళ్లంతా.. లాహోర్‌కు వెళ్లిపోయారు. అక్క ఇంటి తలుపు తట్టారు. కొన్నాళ్లు అక్కడే పని చేశారు.అయితే, కంపెనీల్లో ఉండే సాధారణ తనిఖీలు సయీద్‌కి నచ్చలేదు. ఆత్మాభిమానం అడ్డుపడి.. మనసు సొంతూరి మీదికి మళ్లింది. ఇంటి (ఇండియా)కి తిరిగి వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. భార్యాపిల్లల్ని వెంటబెట్టుకుని, చెప్పాపెట్టకుండా బొంబాయి చేరుకున్నాడు. అక్కడి నుంచి ఇంటికి ఫోన్ చేస్తే.. 'ఇక్కడ పరిస్థితులు బాగా లేవు. మీరు వస్తున్నట్టు ఎవరో పోలీసులకు సమాచారం ఇచ్చారు. మీరు డామన్ వెళ్లండి' అని చెప్పాడు ఇబ్రహీం. చేసేది లేక 1950లో పోర్చుగీసువారి పాలనలో ఉన్న డామన్ చేరుకుంది ఆ కుటుంబం. అక్కడ దొరికిన పనిచేస్తూ ఉండేవాడు సయీద్. తండ్రి కూడా అప్పుడప్పుడూ డబ్బు పంపేవాడు.ఎడారి బతుకు'ఇక్కడి పరిస్థితులు బాగున్నాయి. మీరు ఇంటికి రండి' అంటూ ఒకనాడు తండ్రి కబురు పంపాడు. 1952లో సయీద్ కుటుంబం సొంతూరికి చేరుకుంది. అక్కడ కొన్ని నెలలు సోలీ జీవితం సంతోషంగా గడిచింది. చెల్లెలు, ఇరుగుపొరుగు స్నేహితులతో ఆడుతూపాడుతూ ఉండేవాడు. ఓరోజు పోలీసులు వచ్చారు. 'మీరంతా సూరత్ పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేయాలి' అని హుకుం జారీచేసి వెళ్లిపోయారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విజయ్ సేతుపతి విడుదల పార్ట్ 2 కోసం వెట్రిమారన్ క్రియేట్ చేసిన ఊరిని చూశారా..?

సహజత్వంతో కూడిన సినిమాలు చేసే అతికొద్ది మంది దర్శకుల్లో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ ఈ స్టార్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి సూపర్ బజ్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సీక్వెల్ విడుదల పార్ట్ 2 వెనుక బడిన ప్రజల కోసం పోరాడే పెరుమాళ్ స్టోరీగా.. అడవి బిడ్డలైన గిరిజనులకు, పోలీసులకు మధ్య నడిచే పోరాటం నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.కాగా ఈ సినిమా కోసం రియలిస్టిక్‌గా ఉండేలా వెట్రిమారన్ ప్రత్యేకంగా ఊరినే సృష్టించాడు. నిజంగానే ఊరు ఇప్పటికే ఉన్నదా అన్నట్టుగా అనిపించే మేకింగ్ వీడియో ఇప్పుడు సినిమాపై హైప్ మరింత పెంచేస్తుంది.





విజయ్ సేతుపతి లీడ్ రోల్‌లో వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్‌లో సూరి మరో ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మంజు వారియర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.ప్రాంతం, జాతి, భాష అని జనాల్ని ఒకటిగా చేసే పని నేను మొదలుపెట్టినప్పుడు ఏర్పాటు చేసిన ఈ కులం, మతం, వేర్పాటు వాదం దేనితోను మీరు రాజకీయం చేయలేక పోయారు. అప్పుడు మొదలైందీ భయం అంటూ మొదలైన అయిన ట్రైలర్.. హింస మా భాష కాదు.. కానీ ఆ భాష కూడా మాకు మాట్లాడటం వచ్చునే డైలాగ్స్‌తో అంచనాలు పెంచేస్తుంది. ఈ మూవీకి ఇళయరాజా సంగీతం అందిస్తుండగా.. డిసెంబర్ 20న చేస్తున్నారు.

# మోహన్ బాబు కేసులో మరో ట్విస్ట్.. సమాచారం లేదా..?



టాలీవుడ్ మంచు మోహన్ బాబు ఫ్యామిలీ వార్ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిందని తెలిసిందే. తాజా పరిణామాల నేపథ్యంలో మోహన్ బాబు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారంటూ వార్తలు వచ్చాయి. దీనిపై మోహన్ బాబు స్పందిస్తూ.. తాను ఎక్కడికీ పారిపోలేదని.. ఇంట్లోనే వైద్య సంరక్షణలో ఉన్నట్లు స్పష్టం చేస్తూ ఎక్స్‌లో ట్వీట్ కూడా చేశారు. కాగా మోహన్ బాబు కేసులో ట్విస్ట్ నెలకొన్నట్టు మరో న్యూస్ హాట్ టాపిక్‌గా మారింది.విచారణ టైంలో తన గన్ అప్పగిస్తానని మోహన్ బాబు చెప్పారన్న పోలీసులు.. ఆయన గన్‌ను సీజ్ చేసేందుకు యత్నించినట్టు తెలుస్తోంది. తాజాగా ఆయన కుటుంబసభ్యులు మాత్రమే అందుబాటులోకి వచ్చారని.. మోహన్ బాబు ఎక్కడున్నారో సమాచారం లేదని చెబుతున్నారు పోలీసులు. ఈ కేసులో మోహన్ బాబు స్టేట్‌మెంట్ తీసుకోలేదని పోలీసులు చెప్పడం.. మరోవైపు రెండు రోజుల్లో వస్తానని మోహన్ బాబు చెప్పడం సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తోంది.మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు..దాడి ఘటనలో మోహన్ బాబుపై ఇప్పటికే హత్యాయత్నం కేసు కూడా నమోదైంది. తొలుత ఈ కేసులో పోలీసులు మోహన్ బాబు స్టేట్‌మెంట్ రికార్డు చేయనున్నారని.. ఆయన ఆయుధాన్ని కూడా సీజ్ చేయనున్నారని వార్తలు తెరపైకి వచ్చాయి. జల్‌పల్లిలోని నివాసం వద్ద ఓ మీడియా ప్రతినిధిపై దాడి ఘటనలో మొదట ఆయనపై బీఎన్‌ఎస్ 118(1) సెక్షన్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. లీగల్ ఒపీనియన్ తీసుకున్న తర్వాత 109 సెక్షన్ కింద కేసు రిజిస్టర్ చేసి.. హత్యాయత్నం కేసుగా మార్చారు.అయితే ఈ కేసుకు సంబంధించి హైకోర్ట్‌లో మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే. పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని ఈ పిటిషన్‌లో పేర్కొన్నాడు. కాగా.. ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారించిన ధర్మాసనం పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న మోహన్ బాబు అభ్యర్థనను తిరస్కరించింది.

## ఏంటీ అజిత్‌కుమారేనా..? షాకింగ్ లుక్‌తో గుడ్ బ్యాడ్ అగ్లీ ఫినిషింగ్ టచ్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ అజిత్ కుమార్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. అజిత్ కుమార్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి అధిక్ రవిచంద్రన్ డైరెక్ట్ చేస్తున్న గుడ్ బ్యాడ్ అగ్లీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీని టాలీవుడ్ టాప్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోంది. కొన్ని రోజులుగా యూరోపియన్ కంట్రీ బల్గేరియాలో కొనసాగుతుండగా.. అజిత్‌కుమార్, యోగిబాబు స్టిల్స్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. అజిత్‌కుమార్ చివరి రోజు షూట్‌లో సునీల్‌తో మాట్లాడుతున్న విజువల్స్‌తో తాజా న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అజిత్ అందరికీ షాక్ ఇస్తూ..



స్లిమ్ లుక్‌లో కనిపిస్తున్నాడు. అజిత్ సార్ నాకు ఈ జీవితకాల అవకాశాన్ని అందించినందుకు ధన్యవాదాలు. నా కల నెరవేరింది. చివరి రోజు షూటింగ్.. ఎంత అందమైన ప్రయాణం..లవ్ యూ సో మచ్ సార్ అంటూ అధిక్ రవిచంద్రన్ షేర్ చేసిన వీడియో, ఫొటో నెట్టింట రౌండప్ చేస్తూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి.ఈ చిత్రాన్ని 2025 పొంగళ్ కానుకగా జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. యోగిబాబు, రాహుల్ దేవ్, నటిస్తున్నారు.

# క్రేజీ లైనప్.. న్యూ ఇయర్‌లో ప్రభాస్ కొత్త సినిమా ప్రకటన..?



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ ఇప్పటికే మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. దీంతోపాటు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ సినిమాను లైన్‌లో పెట్టాడు. మరోవైపు హనురాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమా కూడా చేస్తున్నాడు. 2024లో వరుస ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి.. టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచిన ప్రభాస్.. 2025లో కూడా ఇదే ట్రెండ్ క్రియేట్ చేయబోతున్నాడా..? అంటే తాజా వార్త ఒకటి అవుననే హింట్ ఇచ్చేస్తుంది.
తాజా టాక్ ప్రకారం ప్రభాస్ 2025 ప్రారంభంలో కొత్త సినిమా ప్రారంభించబోతున్నాడన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. అంతేకాదు ఈ చిత్రాన్ని హనుమాన్ ఫేం ప్రశాంత్ వర్మ డైరెక్ట్ చేయబోతున్నాడట. పాపులర్ ప్రొడక్షన్ హౌస్ హొంబలే ఫిలిమ్స్ ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నట్టు సమాచారం.శాండల్‌వుడ్‌లో ఉన్న మల్టీ టాలెంటెడ్ సెలబ్రిటీల్లో ఒకడైన రిషబ్ శెట్టి ప్రభాస్ సినిమా కోసం కథనందించబోతున్నాడని ఇప్పటికే ఓ వార్త నెట్టింట వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. హొంబలే ఫిలిమ్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతుందని వార్తలు రావడంతో.. మరి ఈ సినిమా అదేనా..? అంటూ జోరుగా చర్చ మొదలైంది. ఈ ఎక్జయిటింగ్ గాసిప్‌పై న్యూఇయర్‌లో ఏదైనా అధికారిక ప్రకటన చేస్తాడా..? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు.రిషబ్ శెట్టి జై (ప్రీక్వెల్)లో నటిస్తున్నాడు.

# బాలకృష్ణ అఖండ 2తో పాపులర్ హీరోయిన్ కూతురు ఎంట్రీ..!



తెలుగు ప్రేక్షకులు ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో టాప్‌లో ఉంటుంది అఖండ 2 బాలకృష్ణ బోయపాటి శీను క్రేజీ కాంబోలో వస్తోన్న ఈ సినిమా 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది.
ఈ సినిమాతో టాలీవుడ్ సీనియర్ నటి కూతురు సిల్వర్ స్క్రీన్‌పైకి ఎంట్రీ ఇవ్వబోతుందన్న న్యూస్ ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ ఆ నటి ఎవరనే కదా మీ డౌటు. అలనాటి అందాల తార లయ కూతురు శ్లోక. అఖండ 2తో శ్లోక ఎంట్రీ దాదాపు ఫైనల్ అయిపోయినట్టేనని తెలుస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఇదే నిజమైతే మరి శ్లోక కోసం బోయపాటి ఎలాంటి పాత్రను రెడీ చేశాయనేది ఆసక్తి నెలకొంది. ఈ అప్‌డేట్ అఫీషియల్ అయితే మాత్రం శ్లోక్‌కు గ్రాండ్ డెబ్యూ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.సీక్వెల్‌ను మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మరో స్థాయికి తీసుకెళ్లడం ఖాయమని రీసెంట్‌గా విడుదల చేసిన ప్రోమో చెప్పకనే చెబుతోంది. ఈ నేల అసురుడిది కాదురా.. ఈశ్వరుడిది అంటూ ప్రోమోలో బాలకృష్ణ చెబుతున్న డైలాగ్స్ అంచనాలు పెంచేస్తున్నాయి.బోయపాటి అఖండ 2లో బాలకృష్ణను ఎలాంటి రౌద్రరూపంలో చూపిస్తాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఫస్ట్ పార్టులో పోషించారు ఈశ్వరుడిది అంటూ ప్రోమోలో బాలకృష్ణ చెబుతున్న డైలాగ్స్ అంచనాలు పెంచేస్తున్నాయి.బోయపాటి అఖండ 2లో బాలకృష్ణను ఎలాంటి రౌద్రరూపంలో చూపిస్తాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఫస్ట్ పార్టులో ప్రగ్యాజైశ్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ లో నటించగా..

## మెగాస్టార్ చిరంజీవితో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్..



ఎటాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జైలు నుంచి విడుదలైన అనంతరం మొదటిసారిగా చిరంజీవి ఇంటికి వెళ్లిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి నివాసానికి బన్నీనే స్వయంగా కారు నడుపుకుంటూ తన ఫ్యామిలీతో కలిసి వెళ్లాడు.ఇక మెగాస్టార్ ఇంట్లో దాదాపు గంటన్నరసేపు గడిపిన అల్లు అర్జున్ చిరంజీవి ఫ్యామిలీతో కలిసి లంచ్ చేశాడు. అనంతరం తన అరెస్ట్‌కు సంబంధించి కేసు ఘటనపై చిరు అల్లు అర్జున్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నాడు. కేసుకు సంబంధించిన వివరాలు తెలుసుకున్న చిరు అనంతరం బన్నీకి న్యాయపరమైన సలహాలు ఇచ్చినట్లు తెలుస్తుంది. అల్లు అర్జున్ బయటికి రావడానికి లాయర్ నిరంజన్ రెడ్డి కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ కోసం నిరంజన్ రెడ్డి వాదించడంలో పోషించాడు.

# ఒక్కటైన శ్రీ సింహా-రాగ మాగంటి.. డెస్టినేషన్ వెడ్డింగ్ ఎక్కడో తెలుసా..?

మత్తు వదరలా సినిమాతో హీరోగా ఎంట్రీ ఇంట్రీ ఇచ్చాడు లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి రెండో కుమారుడు శ్రీసింహా కోడూరి ఈ యువ నటుడు డిఫరెంట్ పాత్రలతో ప్రొఫెషనల్‌గా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్నాడు. కాగా శ్రీసింహా వ్యక్తిగత జీవితంలో కీలక ముందడుగు వేశాడు.శ్రీసింహా ప్రముఖ సీనియర్ నటుడు మురళీ మోహన్ మనవరాలు రాగ మాగంటి వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. వీరిది డెస్టినేషన్ వెడ్డింగ్ కాగా.. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని డిసెంబర్ 14న రాత్రి పెళ్లివేడుక గ్రాండ్‌గా జరిగింది. వెడ్డింగ్‌కు స్నేహితులు,



కుటుంబసభ్యులు, ఇండస్ట్రీ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.
యమదొంగ, మర్యాద రామన్న సినిమాలతో చైల్డ్ ఆర్టిస్టుగా కెరీర్ మొదలుపెట్టిన శ్రీసింహా.. ఆ తర్వాత సోలో హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నంలో ఉన్నాడు. చివరగా ఈ ఏడాది మత్తువదలరా 2తో మరోసారి హిట్టందుకున్నాడు. కొత్త సినిమా ప్రకటించాల్సి ఉంది. వెడ్డింగ్‌కు ముందు స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. పెళ్లి ఫొటోలు బయటకు రావాల్సి ఉంది.

## విడుదల తేదీ ప్రకటించిన అనుష్క ‘ఘాటి’.. రిలీజ్ ఎప్పుడంటే.?



అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాట. ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ మూవీని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా స్పెషల్ వీడియోను వదిలింది.ఈ సినిమాలో అనుష్క ట్రైబల్ అమ్మాయి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. భారతదేశంలోని కొండ లోయలలో నివసించే జీవితాల ఆధారంగా ఈ సినిమా రానుంది. ఇందులో అనుష్క ఒక బాధితురాలి నుంచి క్రిమినల్‌గా, అనంతరం లెజెండ్‌గా ఎలా మారింది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే అంటూ మేకర్స్ తెలిపారు. ఇక కొండపోలం వంటి భారీ డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది. ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం,ప్రకటించింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861